సమావేశము - VII
వాల్యూము - II
నెం. 7

వెల : రూ. 38-00
27 మార్చి, 2017
సోమవారము,
(శక సం. 1939,
చైత్రం -6)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

పేజి నెం.

1. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు ... 1

2. వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ ... 1

3. ప్రభుత్వ బిల్లులు : ... 1

1. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం. 1) బిల్లు, 2017
(ఎల్. ఎ. బిల్లు నెం. 4/2017)

2. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం. 2) బిల్లు, 2017
(ఎల్. ఎ. బిల్లు నెం. 5/2017)
(ప్రతిపాదించి, చర్చించి మరియు ఆమోదించబడినవి)

4. మొదటి శాసనసభ ఏడవ సమావేశపు గణాంక వివరముల పట్టిక ... 44

*****

# తెలంగాణ శాసన సభ కార్యాకలాపాలు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ  ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్<br>శ్రీ పి. బాబు మోహన్<br>శ్రీమతి కొండ సురేఖ<br>డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ  ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్.  ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము - పదమూడవ రోజు)

## సోమవారం, మార్చి 27, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***MR.SPEAKER:*** Please resume your seats.

All the Papers are laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు**

1. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***General and Social Sector*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Public Sector Undertakings*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***State Finances*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Revenue Sector*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Economic Sector*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

6. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Local Bodies*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

7. A copy in each of the Report of the Comptroller and Auditor General of India on ***Finance Accounts*** (Volume-I) and (Volume-II) for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

8. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Appropriation Accounts*** for the year ended March, 2016, as required under Article 151 (2) of the Constitution of India.

**వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ**

***MR. SPEAKER:*** The Report of the Committees is deemed to have been presented.

**PRESENTATION OF REPORT OF THE COMMITTEE ON WELFARE OF BACKWARD CLASSES**:

***SRI CHINTA PRABHAKAR:*** Sir, I beg to present:

"The First Report of the Committee for the year 2016-17."

***MR. SPEAKER:*** Report presented.

**ప్రభుత్వ బిల్లులు**

**1. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.1) బిల్లు, 2017**
**(ఎల్.ఎ.బిల్లు నెం.4/2017)**

**2. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు, 2017**
**(ఎల్.ఎ.బిల్లు నెం.5/2017)**

**(ప్రతిపాదించి, చర్చించి మరియు ఆమోదించబడినవి)**

***SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):*** Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2017."

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2017."

***MR. SPEAKER:*** Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2017."

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bills were introduced.

***SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):*** Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 be taken into consideration."

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 be taken into consideration."

***MR. SPEAKER:*** Motion moved.

Now, Discussion on the Bills.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి (హుజూర్‌నగర్):-** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు,2017 మీద మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతన తెలంగాణ రాష్ట్రంలో వరుసగా నాలుగవ బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ఆర్థిక మంత్రివర్యులు ఈటల రాజేందర్ గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. Appropriation Bill has a special sanctity as a Constitutional validity as per Article 204 of the Indian Constitution. ఫస్ట్ ఏప్రిల్ తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు ఏం ఖర్చు చేయడానికైనా శాసనసభలో అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి. This gives Appropriation Bill a special place. The entire Budget exercise culminates with passage of Appropriation Bill, 2017. Most of what I am going to say today is basically summing up of what our Party had said in response to the Budget 2017-18.

ఈ బడ్జెట్‌కి సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లు విషయంలో కొన్ని ఆందోళనకరమైన విషయాలను మీద్వారా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకరాదల్చాను. అకౌంట్ల విషయంలో గత మూడు బడ్జెట్‌లు చూసినా ప్రస్తుత బడ్జెట్ చూసిన లేదంటే ఏ ఫైనాన్షియల్ ఇయర్ బడ్జెట్‌ను అనలైజ్ చేసినా ప్రతి సంవత్సరం రెవెన్యూ రిసీట్లు గానీ జిఎస్‌డిపి గ్రోత్‌ను ప్రభుత్వం కొంత బూస్ట్‌చేసి చూపెడుతున్నట్లుగా మా పార్టీ అభిప్రాయపడుతున్నది. ఈ విషయంలో నా ముందు మాట్లాడిన చాలామంది పెద్దలు కూడా వారి అనుమానాలను వ్యక్తం చేశారు. We feel that the Government is boosting the Budget Figures. ఒక అంకెల గారడీ. There is some window dressing of Figures in order to achieve some motives. ఈ అంకెల గారడీ రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదని మా అభిప్రాయం.

ఈ విషయంలో రెండు, మూడు విషయాలను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. కాగ్ అన్ని రాష్ట్రాల నెల మరియు వార్షిక రెవెన్యూ మరియు ఖర్చుకు సంబంధించిన లెక్కలను ఒక వెబ్‌సైట్ ద్వారా మెయింటెయిన్ చేయడం జరుగుతుంది. కాగ్ వెబ్‌సైట్ మేరకు 2015-16 అకౌంట్ల విషయంలో మార్చి మాసం పూర్తయిన తరువాత కూడా తెలంగాణ రాష్ట్రానికి ఉన్న రెవెన్యూ డెఫిసిట్ రూ.4,304 కోట్లుగా ఉన్నది. ఆ తరువాత ఆశ్చర్యకరంగా ఆర్థిక శాఖామంత్రిగారి ప్రసంగంలో రెవెన్యూ సర్‌ప్లస్ రూ.238 కోట్లుగా చూపించారు. బడ్జెట్ సందర్భంగా జరిగిన చర్చలో నేను ఆర్థికశాఖ మంత్రిగారిని ఈ విషయాన్ని అడిగాను. కానీ సంతృప్తికరమైన సమాధానం రాలేదని నేను భావిస్తున్నాను. ఈరోజే కాగ్ రిపోర్ట్ సభకు సమర్పించారు. నేను దానిని వివరంగా చూడలేదు గానీ - how the Revenue Deficit of over Rs.4,000.00 crores has turned into a Revenue Surplus of Rs.238.00 crores? It gives rise to several suspicions. అదే విధంగా ఈ రెవెన్యూ సర్‌ప్లస్ కేవలం పాయింట్ 5 పర్సెంట్ అదనంగా బారో చేసుకోవడానికి ఏమైనా ఫిగర్స్ విండో డ్రెస్సింగ్ జరిగాయా? అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీనిచ్చి రెవెన్యూ డెఫిసిట్ అయితే కష్టమౌతుందేమోనని రెవెన్యూ సర్‌ప్లస్ చూపించారని కొంతమంది ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్‌కి అనుమానమున్నది.

అదే విధంగా కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి మా సీరియస్ కన్సర్న్ ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ రాష్ట్రం ఏర్పడేనాటికి అంటే తేది. 02.06.2014న ఈ రాష్ట్రం అప్పు రూ.69 వేల కోట్లు. ఈ ప్రభుత్వమిచ్చిన డాక్యుమెంట్ల మేరకు మార్చి, 2013 టోటల్ బడ్జెట్ రూ.69 వేల కోట్ల నుంచి కేవలం నాలుగు సంవత్సరాలలో రూ.1,40,523 కోట్లకు చేరడమంటే ఇది రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు మంచిది కాదని నేను భావిస్తున్నాను. అంటే గత 56 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం అవుట్‌స్టాండింగ్ పబ్లిక్ డెబ్ట్ రూ.69వేల కోట్లు అయితే నేటి రాష్ట్ర ప్రభుత్వం కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే మరో రూ.70వేల కోట్లు అప్పు చేయడం రాష్ట్రప్రజలకు శ్రేయస్కరం కాదని నేను భావిస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ కార్పోరేషన్‌లకు గ్యారంటీ ఇచ్చి ఆ కార్పోరేషన్‌లు బయటి ఆర్థిక సంస్థల నుంచి రాష్ట్రం ఏర్పడినప్పుడు బారో చేసుకున్న అవుట్‌స్టాండింగ్ గ్యారంటీస్ రూ.16,787 కోట్లు. కేవలం మూడు సంవత్సరాలలో అంటే జనవరి, 1, 2017 నాటికే ఈ అవుట్‌స్టాండింగ్ గ్యారంటీస్ రూ.31 వేల కోట్లకు చేరింది. అంటే కేవలం మూడు సంవత్సరాలలో అవుట్‌స్టాండింగ్ గ్యారంటీస్ రూ.16వేల కోట్ల నుంచి రూ.31వేల కోట్లకు చేరడం ఇది దేనికి సంకేతమని ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను.

**10.10 ఉ.** ప్రభుత్వం పలు మార్లు జవాబు చెప్పిన సందర్భంలో కార్పోరేషన్స్‌కు రెవెన్యూ కలెక్షన్ ఏ మాత్రం లేదని, హామి ఇచ్చి కార్పోరేషన్స్‌కు తెచ్చిన అప్పులను కూడా రాష్ట్రప్రభుత్వమే ఏదో ఒక సమయంలో తీర్చాల్సి ఉన్నదని చెప్పినందున ఆ రూ.70,000 కోట్లకి మరో రూ.15,000 కోట్లను కలపవలసి ఉంది. దీంతో బాటుగా ఉదయ్ స్కీము ద్వారా భారత ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, డిస్కంలపై ఉన్న రూ.9000 కోట్లను, State Government has taken over.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, గౌరవనీయులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వ గ్యారంటీ ద్వారా కార్పోరేషన్లు అప్పులు తెస్తున్నాయని చెబుతున్న విషయంలో గతంలోనివి మరియు కొత్తగా ఇరిగేషన్ కోసం ఇచ్చిన గ్యారంటీలన్నింటిని కలుపుకుంటే నలభైవేల కోట్ల పైచిలుకు ఉన్నాయి. I am only trying to correct the figure.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, ఆ సభ్యుడు గత మొత్తం సంవత్సరాల్లో పని చేసిన అన్ని ప్రభుత్వాలు కలిపి రూ. 16,000 నుంచి రూ. 18,000 కోట్లే ఔట్ స్టాండింగ్‌గా ఉండగా, గత రెండు సంవత్సరాల్లోనే గ్యారంటీల ద్వారా తీసుకున్న ఆ మొత్తం దాదాపుగా రూ. 31, 000 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వానిది, ఇతర కార్పొరేషన్లకు ఇచ్చింది కలిపి ఈ ప్రభుత్వం వచ్చే నాటికి రూ. 16,000 కోట్ల నుంచి రూ. 18,000 కోట్లే ఔట్‌స్టాండింగ్ ఉండగా, ఈరెండు సంవత్సరాల్లోనే ఆ మొత్తం దాదాపు రూ. 32,000 కోట్ల అప్పు అయితే, ఇంత వేగంగా అప్పులు పెరుగుతూ పోతే ఎలా అనేదే వారి ప్రశ్న.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, అపోజిషన్ పార్టీలు అందుబాటులో ఉండే అఫీషియల్ బడ్జెట్ పుస్తకాల్లోని సమాచారాన్ని వారు తీసుకుంటారు, అందులో జనవరి మాసం వరకు సంబంధించినవే ఉంటాయి, ఆ తరువాతవి ఫిగర్స్ ఫైనల్ కావు కాబట్టి అందులో మొత్తం సమాచారం ఉండదు. I don't want to take his time. The only thing want I want to mention is అప్పులు తెచ్చే విధానంలో డైమెన్షన్ ఛేంజ్ ఉన్నదనే విషయాన్ని మీరు అర్థం చేసుకోలేదు, కానీ, మేము దానిని బాగా అర్థం చేసుకున్నాము. అప్పులు తీసుకోవడమే ఉండదని, రీపేమెంట్ కూడా ఉంటుందని మొన్ననే స్పష్టంగా చెప్పాను. ఇప్పుడు ప్రతిపాదించిన బడ్జెట్‌లో కూడా రూ.20,000 కోట్లను రీపేమెంట్ చేస్తున్నాము. మీరు 60 సంవత్సరాల కాల వ్యవధిలో చేసిన అప్పు రూ.15,000 కోట్లకు మించిన రీపేమెంట్‌ను ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలో చెల్లిస్తున్నాము. That is the Economy Capacity, Economy Buoyancy, Economy Wisdom of Government of Telanagana, ఉద్యమ సమయంలో మీరు, మేము ఏవిధంగా ఆర్థికంగా బాగుంటామని అనుకున్నామో ఆ ప్రకారంగా భగవంతుని దయ వల్ల మనం బాగున్నాము. ఎకనామిక్ బాయెన్సి బాగుంది. Ours is a growing State, వర్స్ట్ టు వర్స్ట్ అనాలసిస్ చేసినా, at any cost 15 plus percent growth ఉంటుందని, గత మూడు సంవత్సరాల ట్రెండ్స్ చూసినట్లైతే ఇబ్బంది లేదని మీకు చెప్పిన ఎకనామిస్ట్‌లే నాకూ చెప్పారు. నాగార్జున సాగర్ కట్టినప్పుడు దాని ఒరిజినల్ ఎస్టిమేట్స్ రూ. 92 కోట్లు, అదే నాగార్జునసాగర్‌ని ఇప్పుడు కట్టాలంటే రూ. 92000 కోట్లు ఖర్చౌతుంది. ఆరోజు ఉన్న డబ్బు విలువకు మీరు చేసిన అప్పు, ఈ రోజు మేము చేసే అప్పుకు ఈరోజు ఉన్న మనీవాల్యుకి చాలా తేడా ఉంటుందని గుర్తిస్తే మంచిదనేది నా సలహా.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఔట్‌స్టాండింగ్స్ రూ.31,000 కోట్లు కాదు రూ.43,000 కోట్లని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రూ.70,000 కోట్ల నగదు అప్పులకు మరో రూ.25,000 కోట్లు కలిపితే ఇప్పటివరకు సుమారు రూ.95,000 కోట్ల అప్పులు అవడమనేది రాష్ట్రానికి మంచిది కాదని భావిస్తున్నాను. అదే విధంగా, ఈ మధ్య కాలంలో దానికి మరల ఉదయ్ స్కీము క్రింద డిస్కమ్‌ల అప్పు రూ.9000 కోట్లని కూడా రాష్ట్రప్రభుత్వం చేపట్టింది. కావున, వీటన్నింటిని కలుపుకొని మార్చి 2018, అనగా ఏ అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడుతున్నామో ఆ బడ్జెట్ చివరి వరకు క్యాష్ మరియు కంటింజెంట్ లయబిలిటీస్ అన్నీ కలిపి రూ.లక్షకోట్లు దాటే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. అప్పు చేస్తే బెటర్ అనే అభిప్రాయం ముఖ్యమంత్రిగారికి ఉండవచ్చు, ఈ స్థాయిలో ఇంత ర్యాపిడ్‌గా అప్పులు చేసుకుంటూపోతే రాష్ట్రానికి మంచిది కాదనేది మా అభిప్రాయమని మనవి చేస్తున్నాను. అదే

విధంగా, ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమిషన్ ముందు మన డిస్కంలు వాళ్ల ఎస్టిమేట్స్‌ని ఈ మధ్య కాలంలో ఫైల్ చేశాయి, DISCOMS in their filing to ERC 2017-18 submitted that they will have at least 10 Billion Units of Excess Supply of Energy than the Demand. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రత్యేకపరిస్థితుల్లో, ముఖ్యంగా సౌత్ ఇండియాలో అన్ని రాష్ట్రాలు పవర్ సర్‌ప్లస్‌ని కలిగి ఉన్న ఈ సందర్భంలో డిస్కం వాళ్లు మా దగ్గర 10 బిలియన్ యూనిట్ల ఎక్సెక్ ఉందని ఫైల్ చేశారు. 10 Billion Units Excess Supply of Energy than the Demand, ఒకవేళ డిస్కంలు ఎలక్ట్రిసిటిని అమ్మలేకపోతే, వాళ్ల బ్యాక్ డౌన్ కావాల్సి వస్తే ఈ అడిషనల్ కాస్ట్ కూడా రాష్ట్రప్రభుత్వంపై పడుతుందని మనవి చేస్తున్నాను. పవర్ నేను గురించి సబ్‌సెక్వెంట్‌గా మాట్లాడటం జరుగుతుంది.

అదే విధంగా జిఎస్‌డిపి ఎస్టిమేట్స్. ఈ బడ్జెట్ మొదలైనప్పుడు మొదటి రోజే ఈ విషయమై నేను మాట్లాడాల్సి ఉన్నప్పటికి మాట్లాడలేకపోయాను. రాష్ట్రప్రభుత్వం జిఎస్‌డిపి గ్రోత్ రేట్‌ని బూస్ట్ చేసి ఎక్కువ చూపిస్తుందని మా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాము. జిఎస్‌డిపి గ్రోత్ రేటుని మేము ఫైనల్ చేయమని, కేంద్ర ప్రభుత్వం ఫైనలైజ్ చేస్తుందని హరీష్ రావుగారు సమాధానం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ కేవలం ఈరాష్ట్ర ప్రభుత్వం పంపే అంకెల మీదనే ఫైనల్ చేస్తుందని మనవి చేస్తున్నాను. అంకెల్లో ఇంత హైక్ చేసి గ్రోత్ పెరిగిందనడం జస్టిఫై కాదని మనవి చేస్తున్నాను. ఏప్రిల్‌నుంచి డిసెంబర్ 2016వరకు, అనగా ఈ ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రరెవెన్యూ గ్రోత్ ఏప్రిల్– డిసెంబర్ 2015తో పోలిస్తే 11 శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వ రెవెన్యూ గ్రోత్‌రేటుని జిడిపితో పోల్చి చూస్తే ఇన్ డైరెక్ట్ ట్యాక్స్ గ్రోత్ రేటు 24 శాతం వచ్చినా, వాళ్లు జిడిపి గ్రోత్ రేటుని ఈ ఆర్థికసంవత్సరంలో 7.1గానే చూపించారు. ఏప్రిల్‌నుంచి డిసెంబర్ వరకు మనకు 11 శాతం రెవెన్యూ గ్రోత్ ఉండగా, 10.1 శాతం జిడిపి గ్రోత్‌రేటును ఏవిధంగా చూపుతున్నారనేది అనుమానాలకు దారి తీస్తుంది. అదేవిధంగా జిఎస్‌డిపి గ్రోత్ రేటు అధికంగా చూపించి రెవెన్యూ డెఫిసిట్ ఫిగర్స్‌ని సప్రెస్ చేసి, we feel the Government is trying to increase their Borrowing Limit.

**10.20 ఉ.** ఈ బడ్జెట్ డాక్యుమెంట్స్‌లో 2017–18 సంవత్సరం రెవెన్యూ రిసీట్లను రూ.1,13,000కోట్లుగా చూపించారు. ఆర్థికమంత్రి గారు ప్రవేశ పెట్టిన 2016–17 సంవత్సర డాక్యుమెంట్లలో రూ.87వేల కోట్లుగా రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూపించారు. అంటే 2016–17 సంవత్సరం నుండి 2017–18 సంవత్సరానికి దగ్గర దగ్గర 30శాతం ఎక్కువగా చూపించారు. ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు రెవెన్యూ రేటును పోయిన సంవత్సరంతో పోలిస్తే 11శాతం మాత్రమే పెరిగితే ఏ విధంగా మీరు 2016–17 మరియు 2017–18 సంవత్సరాలకు 30శాతం పెరిగిందని చెప్తున్నారు? మీరు వేసిన అంచనాల్లో 17 నుండి 20 కోట్ల రూపాయల రెవెన్యూ అంచనాలు వేస్తున్నారని మనవి చేస్తున్నాను. సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు డిసెంబర్‌లో విడతల వారీగా చేస్తున్న ఋణ మాఫీ వల్ల బ్యాంకులు పెద్ద ఎత్తున వడ్డీని వేసుకుని మీరు ఇచ్చే ఇన్‌స్టాల్‌మెంట్స్ ఎక్కువ శాతం వడ్డీకి అడ్జస్ట్ చేస్తూ చాలా కొద్ది మొత్తం మాత్రమే రైతులకు చేరుతుంది. ఋణ మాఫీ వల్ల బ్యాంకులు ఛార్జ్ చేస్తున్న వడ్డీని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని ముఖ్యమంత్రి గారు ఇదే సభలో డిసెంబర్ 22వ తేదీన చెప్పారు. ముఖ్యమంత్రి గారు శాసన సభలో హామీ ఇచ్చి మూడు నెలలు దాటినా ఇప్పటి వరకూ వడ్డీల భారం రైతుల మీద పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని ఎటువంటి జీ.ఓ. గానీ, బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వడం గానీ, ఏదైనా మొత్తం ఇవ్వడం గానీ జరగలేదని మనవి చేస్తున్నాను. అదే డిసెంబర్ చర్చలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో ఏప్రిల్ 2016 సంవత్సరంలో నష్టపోయిన రైతులకు రూ.750కోట్లు వస్తే దానిని పూర్తిగా రైతులకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే వినియోగించుకుంది. అది సరైనది కాదని మేము పాయింట్‌ఔట్ చేస్తే, నష్టపోయిన రైతుల గురించి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీని ఒకట్రెండు రోజుల్లో విడుదల చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ, నిన్న మొన్నటి వరకు ఉన్న 30శాతానికి ఇప్పుడు మరో 30శాతం సబ్సిడీని కలిపి ఇచ్చారు. కానీ, పంట నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి గారు శాసన సభలో హామీ ఇచ్చిన విధంగా ఈరోజు వరకూ పూర్తి కాలేదన్న విషయం తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

జూన్ 2, 2014 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. 2013–14 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 107లక్షల టన్నులు ఉంటే, 2014–15 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి సుమారు 30శాతం పడిపోయి 72లక్షల టన్నులకు చేరింది. ఆ తరువాత సంవత్సరం 2015–16లో మరో 25శాతం పడిపోయి 51లక్షల టన్నులకు చేరుకుంది. ఈ సంవత్సర అడ్వాన్స్ ఎస్టిమేట్స్ గత సంవత్సరంతో పోలిస్తే, ఆహార ధాన్యాల ఉత్పత్తి కొంత పెరిగిందని ఆర్థిక మంత్రి గారు తెలియజేశారు. కానీ, ఒక్కటే మనం గుర్తు

పెట్టుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సంవత్సరంలో 107 లక్షల టన్నులు ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఎన్‌హాన్స్‌డ్ గ్రోత్ తరువాత 25శాతానికి తక్కువ ఉందన్న విషయం నేను మనవి చేస్తున్నాను. ఎమ్.ఎస్.పి. అండ్ ప్రొక్యూర్‌మెంట్ గురించి 2014 సంవత్సర ఎన్నికల్లో ఈ దేశంలో రైతుల పరిస్థితి బాగాలేదని, వ్యవసాయ ఉత్పత్తులకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ లేదని, ప్రొక్యూర్‌మెంట్ సరిగా జరగడం లేదని, ఎమ్.ఎస్. స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చేస్తాము. ఆ రిపోర్టు ప్రకారం ప్రతి పంటకు ఎంతైతే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ ఉంటుందో దానికి 50శాతం ఆడ్ చేస్తామని నరేంద్ర మోదీ గారు 2014 సంవత్సర ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు నేటి కేంద్ర ప్రభుత్వం నాటి ఎన్నికల హామీని పూర్తిగా విస్మరించింది. ఈ మధ్య కాలంలో మద్దతు ధర విషయంలో మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు ఫిబ్రవరి 17వ తేదీన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రస్తుత మద్దతు ధర రైతుకు గిట్టుబాటు కావడం లేదు, మద్దతు ధర పెరగాలని సిఫారసు చేశారు. వారు చేసిన సిఫారసులను కొన్నింటిని నేను చదివి వినిపిస్తాను.

| | కేంద్రం ఇస్తున్న మినిమమ్ ప్రైస్ అంకెలు | మద్దతు ధరపై తెలంగాణ రాష్ట్రం సిఫారసు చేసిన |
|---|---|---|
| | రూ | రూ. |
| సాధారణ రకం వరి | 1,470/- | 3,079/- |
| ఎ-గ్రేడ్ వరి | 1,510/- | 3,941/- |
| జొన్న | 1,625/- | 3,400/- |
| మొక్కజొన్న | 1,365/- | 2,745/- |
| కంది | 5,050/- | 9,758/- |

ఇదే విధంగా అన్ని పంటలకు రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే, రైతులకు గిట్టుబాటు కావాలంటే ఈ స్థాయిలో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎమ్.ఎస్.పి.తో సహా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఎమ్.ఎస్.పి.కి అదనంగా ఎందుకు బోనస్ ఇవ్వడం లేదు అని అడుగుతున్నాను. కేంద్రం ఇస్తున్న ఎమ్.ఎస్.పి.తో పాటు దేశంలో చాలా రాష్ట్రాలు కూడా బోనస్ ఇస్తున్నాయి. నేను రెండు మూడు రోజుల క్రితం కర్ణాటక అగ్రికల్చర్ మినిస్టర్‌తో మాట్లాడాను. కర్ణాటకలో కేంద్రం ఇస్తున్న ఎమ్.ఎస్.పి.తో సహా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంటలన్నింటికీ బోనస్ ఇస్తున్నామని వాళ్లు చెప్పారు. ఒక క్వింటాల్ వరికి రూ.100/- చొప్పున, కందులకు కేంద్ర ప్రభుత్వం 5,050 రూపాయల ఎమ్.ఎస్.పి. ఇస్తే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కి మరో 450 రూపాయలు రాష్ట్రప్రభుత్వ బోనస్‌గా ఇస్తున్న విషయం తమరికి మనవి చేస్తున్నాను.

**10.30 ఉ.** ఈ రోజు కర్నాటకలో రైతులకు కందులకు క్వింటాల్‌కి లభిస్తున్న ధర రూ.5500, కర్ణాటకలో ఈ వ్యవసాయపు సీజన్‌లో Karnataka procurement is nearly 20.00 lakh quintals so far and it still increases by the end of Season. మన రాష్ట్రంలో ఎఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్, హాకా ఏ విధంగా కందులను ప్రొక్యూర్‌మెంట్ చేస్తున్నాయనే విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి గారు గమనిస్తుండవచ్చు.

అదే విధంగా జొన్నలకి కేంద్రం ప్రకటించిన ఎమ్.ఎస్.పికి అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కి రూ.400 బోనస్ ఇస్తున్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. కర్ణాటక ప్రభుత్వం మన ప్రక్క రాష్ట్రం అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు, ఎంతో కొంత రాష్ట్రప్రభుత్వం నుంచి బోనస్ ఇస్తున్నప్పుడు, ఈ రోజు తెలంగాణలోని రైతాంగం పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నప్పుడు, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర సరిగా లభించని సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బోనస్‌ని ఎందుకు ప్రకటించడం లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మిర్చి ధర పెద్దఎత్తున, పడిపోయినందున చాలా చోట్ల రైతులు సంక్షోభంలోకి నెట్టబడ్డారు. ఈ రోజు తెలంగాణలో మిర్చి, పసుపు, సోయ, మొక్కజొన్న, వరి, కందులు, జొన్నలకు మద్దతు ధర కానీ, ప్రొక్యూర్‌మెంట్ కానీ సీరియస్ సమస్య అయింది. రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

గౌరవ ఆర్థిక మంత్రి వర్యులకు ఈ విషయం గుర్తుంటుంది. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి, ధరల స్థిరీకరణ కోసమై రూ.400 కోట్లు కేటాయించినప్పటికీ, వాటిని పెద్దగా ఖర్చు పెట్టలేదు. ఆ తరువాత సంవత్సరం దానిని తగ్గించుకున్నారు. ఈ బడ్జెట్‌లో 2017-2018 బడ్జెట్‌లో తెలంగాణలోని రైతుల పరిస్థితి దయనీయంగా ఉండి, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర రాక, వ్యవసాయోత్పత్తుల ప్రొక్యూర్‌మెంట్ సరిగా లేదు, కనుక మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఎందుకు ఈ బడ్జెట్‌లో పొందుపరచలేదో అర్థం

కాని విషయం. బడ్జెట్‌ని రిఅప్రాప్రియేట్ చేసి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ క్రింద రూ.1000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ తరఫు నుంచి డిమాండ్ చేస్తున్నాము.

కర్ణాటక, ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా వరికి రూ.200, జొన్నకి రూ.200, మొక్కజొన్నలకి రూ.200 కందులకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా క్వింటాకి రూ.450 బోనస్‌ని అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాము. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లితే ఎటువంటి స్పందన లేదు. సెప్టెంబర్, 2016లో అధిక వర్షాల వల్ల సుమారు పదిలక్షల ఎకరాల పంట నష్టం జరిగితే, అప్పుడు ఈ విషయాన్ని ఆర్థిక శాఖ మంత్రి మరియు ఇతరులు కేంద్రానికి రికమెండ్ చేయడానికి ఢిల్లీకి కూడా వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం బృందాన్ని కూడా పంపించింది. కానీ, రాష్ట్రంలో నష్ట పోయిన రైతులకు, పంట నష్టాన్ని కనీసం ఎన్యుమరేట్ కూడా చేయని విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా ఫసల్ బీమాయోజన పథకాన్ని ప్రకటించినప్పటికీ, ఖరీఫ్ పంటలో లోన్లు తీసుకున్న రైతులు, ఆరు లక్షల మందే ప్రీమియం కట్టి ఈ పథకంలో చేరారు. లోన్ తీసుకోని రైతులు కేవలం 55000 మంది ఈ పథకంలో చేరారు. ఆ ఖరీఫ్‌లో తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోయినప్పటికీ, ఒక్క రైతుకి కూడా క్లెయిమ్‌ను, ఇంతవరకు బీమా యోజన క్రింద యాక్సెప్ట్ కాని విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

డ్రిప్ ఇరిగేషన్ విషయంలో ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు పెద్ద ఎత్తున ఎస్సీలకు 100 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటన చేశారు. వాస్తవాలను పరిశీలించినట్లైతే, ఈ రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్‌కి రూ.300 బడ్జెట్‌ని పెట్టినా కూడా 15-20 శాతం కూడా ఖర్చు కాలేదనే విషయం స్పష్టమౌతున్నది. మీరు ఎంత సబ్సిడి పెడితే, ఎంత మంది రైతులకి చేరుతుందనే విషయాన్ని అడుగుతున్నాను.

ఈ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా చేస్తామని, ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు చాలా సందర్భాల్లో చెప్పడం జరిగింది. భారతదేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే, తెలంగాణ రాష్ట్రం మొత్తం 65 శాతం విత్తనాల ప్రొడక్షన్ ఇక్కడే చేసింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పలుమార్లు సీడ్ బౌల్ విషయాన్ని ప్రకటించినప్పటికీ, ప్రాక్టికల్‌గా మాత్రం ఏమి ప్రొగ్రెస్ లేదని మనవి చేస్తున్నాను. విత్తనాల విషయంలో రైతులను సీడ్ కంపెనీల నుంచి ప్రొటెక్ట్ చేయకుంటే, అది డెవలప్ చేయడం కష్టం, గద్వాల్లో చాలా మంది రైతులు సీడ్ కంపెనీల వల్ల మోసపోయారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వం చివరి దశలో ఉన్నప్పుడు, విత్తన రైతులను ప్రొటెక్ట్ చేయడానికి, ఒక డ్రాఫ్ట్‌ని తయారు చేసినప్పటికీ, ఆ తరువాత గవర్నర్ పరిపాలన వల్ల అది ఆగిపోయింది. మా సూచన ఏమంటే, రాష్ట్రాన్ని మీరు సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా చేయదల్చుకుంటే, ఈ విత్తన చట్టాన్ని తొందరగా చట్టంగా చేసినట్లైతే, ఈ విత్తనాలు పండించే రైతులకు మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Agriculture Allied Activities విషయంలో మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణలోని పౌల్ట్రీ విషయాల గురించి చెప్పారు. తెలంగాణలో పౌల్ట్రీలో రూ. 20 వేల కోట్ల టర్నోవర్ ఉండి భారతదేశంలోనే నెం.1గా ఉంది. సుమారు 5 లక్షల మందికి, పౌల్ట్రీ రంగంలో ఉపాధి దొరుకుతుంది. ఈ మధ్య కాలంలో మొక్కజొన్న, సోయ ధర పెరగడం వల్ల ఫీడ్ కాస్ట్ పెరిగి, గుడ్డు ఉత్పత్తి ధర రూ.2 నుంచి రూ.3.75పైకి పెరిగింది. అదే విధంగా చికెన్, మీట్ ధర రూ.35 నుంచి రూ.75కి పెరిగింది. ఇది పౌల్ట్రిఫార్మర్స్ కన్జ్యూమర్స్‌కి పాస్ ఆన్ చేయలేకపోయారు. ఈ రోజు గౌరవ ఆర్థిక మంత్రిగారికి తెలుసు, తెలంగాణ రాష్ట్రంలో పౌల్ట్రీ సెక్టార్ తీవ్ర సంక్షోభంలో ఉంది. అదే కాకుండా ఇతర రాష్ట్రాలు, ఈ పౌల్ట్రీ రంగాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రమాదం ఉంది. వేరే రాష్ట్రాల్లో పౌల్ట్రి రంగానికి.....

(బెల్)

అధ్యక్షా, మీరు నాకు గంట సమయం ఇస్తానని చెప్పారు.

**మిస్టర్ స్పీకర్** :- ఇతర సభ్యులు మాట్లాడకుండా ఉంటే సరే. నో ప్రాబ్లమ్,

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- వేరే రాష్ట్రాల్లో పౌల్ట్రీ సెక్టార్‌కి పెద్ద ఎత్తున రాయితీలు, ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లో పది సంవత్సరాల వరకు ఇంట్రెస్ట్ సబ్సిడి, ఒరిస్సాలో 25 శాతం క్యాపిటల్ సబ్సిడీ, ఒరిస్సా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్‌లో అగ్రికల్చర్ స్టేటస్ పౌల్ట్రి, బీహార్‌లో పౌల్ట్రీ ఫార్మర్స్‌కి ఉచితంగా ల్యాండ్ ఇస్తున్నారు. మన ప్రక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పౌల్ట్రీ ఫార్మర్స్‌కి 7 శాతం కంటే ఎక్కువ ఇంట్రెస్ట్‌ని పే చేయాల్సి వస్తే, ఆ పూర్తి ఇంట్రెస్ట్‌ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ముందుకు వచ్చి పౌల్ట్రి సెక్టార్‌ని ఆదుకోకపోతే, ఈ రంగం కొలాప్స్ అయ్యే పరిస్థితి ఉంది. పౌల్ట్రీ ఫార్మర్స్ తరఫు నుంచి మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

**10.40 ఉ.**

ఇంట్రెస్ట్ 7శాతం కంటే అధికంగా పౌల్ట్రీ సెక్టారులో, పౌల్ట్రీ ఫార్మర్స్ కట్టాల్సి వచ్చినప్పుడు అది రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. ప్రస్తుతం ఈ ప్రాక్టీస్ ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లో

జరుగుతుంది. మీరు మొదటి సంవత్సరంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొని కొంత సబ్సిడి మీద పౌల్ట్రీ రంగానికి ఏర్పాటు చేశారు. కానీ, ఆ ప్రాక్టీసులు మీరు ఇప్పుడు మానివేశారు. ఒరిస్సాలో, ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్నట్లుగా మీరు పౌల్ట్రీ ఫార్మింగ్‌కు ప్రమోట్ చేయడానికి క్యాపిటల్ సబ్సిడి ఇవ్వాలి. కొన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా - Agriculture status should be given to Poultry. ఈ రోజు తెలంగాణలో పౌల్ట్రీ ఫార్మర్స్, పౌల్ట్రీ రంగం, పౌల్ట్రీ సెక్టారు సివియర్ క్రైసెస్‌లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకుంటే కొలాప్స్ అయ్యే పరిస్థితికి వస్తుంది. రాష్ట్రప్రభుత్వం వాళ్ల చేసే దానికి అదనంగా కేంద్ర ప్రభుత్వంతో ఇంట్రవీన్‌సై, లోన్ రీపేమెంట్ మీద రెండేళ్ల మారటోరియం ఇప్పించాలని అదే విధంగా రెండేళ్ల వరకు ఇంట్రస్ట్ ఇప్పించాలని కోరడమైంది.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారిని కలవడం జరిగింది. కలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్రం పౌల్ట్రీ రంగంలో దేశానికే ఆదర్శంగా ఉంది. నెంబర్ వన్ స్థానంలో ఉంది. పౌల్ట్రీని డెవలప్ చేసింది కూడా తెలంగాణ బిడ్డ బి.వి.రావుగారు. ఈ స్థానాన్ని పదిలపరచడం కోసం ఈ స్థానాన్ని కాపాడడం కోసం మీరు పౌల్ట్రీకి కొన్ని రాయితీలు ఇవ్వాలని కోరారు. వారు కోరిన ప్రకారం కరెంట్ పర్ యూనిట్ రూ2ల సబ్సిడి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అందించింది. అప్పటి నుంచే పౌల్ట్రీ ఫార్మర్స్ కంజూమ్ చేసేటువంటి కరెంట్‌కి ఒక యూనిట్‌కు రెండు రూపాయల చొప్పున సబ్సిడిని అందించాము. రెండవది వారు మొక్క జొన్నకు ఫీల్డ్ కాస్ట్ బాగా పెరిగింది 1750, 1800 రూపాయలకు మొక్కజొన్నలు ధర పలుకుతున్నప్పుడు, మార్క్‌ఫెడ్ ద్వారా మా దగ్గర ఉన్న స్టాక్‌ను 1350రూపాయలకు ఇచ్చి పౌల్ట్రీ రంగాన్ని ఆదుకున్నాము.

వారు అప్పుడు కోరిందేమంటే, కరెంట్ చాలా తీవ్రమైన సంక్షోభంలో ఉంది జనరేటర్లు వాడుతున్నాము, కాబట్టి 24గంటల కరెంట్ కావాలని కోరినప్పుడు, ఆటోమెటిక్‌గా ఆరు నెలల కాలంలో పౌల్ట్రీ ఫార్మర్స్ ఎవరూ కూడా జనరేటర్లు లేకుండా కరెంట్ వాడుతున్న మాట వాస్తవం. ఈ రోజు 20 వేల కోట్ల రూపాయల టర్నోవర్ ఉండి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా 5లక్షల మందికి ఉపాధి కల్పించేటటువంటి ఈ రంగం GSDPకి కూడా గొప్ప కాంట్రిబ్యూషన్ ఉన్నటువంటిది ఈ రంగం కాబట్టే మొన్న జిఎస్‌టి బిల్లు రాబోతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ కౌన్సిల్‌లో ఇప్పటి వరకు ఏదైతే ట్యాక్స్ లేకుండా ఉందో, జీరో ట్యాక్స్ గా ఉందో దాన్ని అలాగే కొనసాగించాలని, అదే విధంగా అగ్రికల్చర్ స్టేటస్ కూడా గుర్తించాలని, మేము అక్కడ ప్రపోజల్ పెట్టాము. పౌల్ట్రీ రంగం గురించి మాట్లాడుతున్నప్పుడు, మీరే అక్కడ నుంచి మాట్లాడుతూ విమర్శ చేశారు. నాకు తెలిసి జీవన్‌రెడ్డిగారు అనుకుంటా, పౌల్ట్రీ రైతుల మీద ఉన్న ప్రేమ మీకు రైంతాంగం మీద లేదనే విమర్శ అక్కడ నుంచి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రంగాన్ని ఆదుకోవడంలో ఎప్పుడు కూడా ముందంజలో ఉంది అనడానికి ఈ విషయాలు చెబుతున్నాను.

శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి:- గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారికి తెలియని విషయం కాదు. వారే పౌల్ట్రీ ఫామ్ ఓనర్. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఆ రోజు రూ.5లు ఎలక్ట్రిసిటీ ఛార్జ్ ఉన్నప్పుడు రూ. 1.25 పైసా సబ్సిడి ఇచ్చి 3.75 పైసలు ఛార్జ్ చేసేవారు. ఇప్పుడు మీరు ఆరు రూపాయలు అంటే రెండు రూపాయలు సబ్సిడి పోతే, నాలుగు రూపాయలు ఛార్జ్ వేస్తున్నారు. అందులో పెద్దతేడా ఏమి లేదు. పౌల్ట్రీ రంగం తెలంగాణ ఏర్పడినప్పుడే ఈ భారతదేశంలో ప్రముఖ స్థానంలో ఉంది. పౌల్ట్రీ రంగాన్ని మీరు వెంటనే ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా డైరీ విషయంలో, ఈ రోజు విజయ డైరీ ఫార్మర్స్‌కి తెలంగాణ ప్రభుత్వం లీటర్‌కు నాలుగు రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తోంది. గత శాసనసభ బడ్జెట్‌లో కూడా ఈ విషయంపై మనం చర్చించాము. నాలుగు రూపాయలు సబ్సిడి కేవలం విజయడైరికి ఇస్తున్నారు కాబట్టి, అది తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని రైతులకు ఇస్తే బాగుంటుందని అడుగుతున్నారు.

ఈ రోజు వివిధ కారణాల వల్ల గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో మిల్క్ ప్రొడక్షన్ 20శాతం తగ్గింది. ఇప్పుడు we are not self-sufficient in milk production. హైదరాబాద్ లాంటి నగరానికి ప్రతి రోజూ 25 లక్షల లీటర్లు మిల్క్ సప్లై అవసరం ఉంటే, విజయ డైరి కేవలం మూడున్నర లక్షలు సప్లై చేయగలుగుతోంది. నల్గొండ, రంగారెడ్డి కోఆపరేటీవ్ 75 వేల లీటర్లు, హెరిటేజ్ రెండు లక్షలు, అమూల్‌పాలు గుజరాత్‌నుంచి ప్రతి రోజు లక్షలీటర్లు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌నుంచి 80 వేల లీటర్లు, ఈ విధంగా ప్రక్క రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర హైదరాబాద్ నగరానికి పాలను సప్లై చేస్తున్న విషయం మీకు తెలియజేస్తున్నాను. మీరు ఈ బడ్జెట్‌లో పెద్దఎత్తున గొర్రెలకు 75 శాతం సబ్సిడితో పథకం ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు ఆహ్వానిస్తోంది. అదే విధంగా ఈ రోజు తెలంగాణలో మిల్క్ ప్రొడక్షన్ పడిపోయింది కాబట్టి రైతులను ఆదుకోవాలి. “పశుక్రాంతి పథకం” ద్వారా ఈ పాడిపశువులను

50శాతం సబ్సిడి మీద సప్లై చేశారు. ఈ పాడిపశువులను తెలంగాణ మిల్క్‌లో సెల్ఫ్ సఫీషియంట్ కావడానికి 75 శాతం, 50 శాతం సబ్సిడి ఇచ్చి ఎంకరేజ్ చేయాలని మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత బాధాకరమైన విషయం. ఒక దిక్కు ఏమో, ప్రభుత్వం బంగారు తెలంగాణ, మనం దేశంలో నెం1, రెవెన్యూ గ్రోత్‌లో నెం 1,అన్ని విధాలుగా గొప్పలు చెప్పుకుంటుంటే, గత వారం కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ క్రైమ్ రీసర్చ్ బ్యూరో వాళ్లు రిలీజ్ చేసిన ఫిగర్స్ ప్రకారం భారతదేశంలో ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థ రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని చెప్పింది. మహిళా రైతుల ఆత్మహత్యల విషయంలో మొదటి స్థానంలో ఉంది. ఇది అత్యంత బాధాకరమైన విషయం. ఈ ఫార్మస్ సూసైడ్స్ నివారించడంలో ప్రభుత్వ విఫలమైన మాట వాస్తవం. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2700 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. శాసనసభలో చర్చ తర్వాత జి.ఓ. 421 పాస్ అయిన తర్వాత, ఆ జి.వో. ప్రకారం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.6 లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలి. అది కూడా ఇవ్వడం లేదు. రైతు ఆత్మహత్యల విషయంలో నేను గత సంవత్సరం మొత్తం లిస్ట్ పంపించాను. కానీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. నిజంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఒక వార్ ఫూటింగ్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే, ఇది మన రాష్ట్రానికి చెడ్డపేరు వచ్చే విధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషన్ ఫీజు రిఇంబర్స్‌మెంట్ గురించి చెబుతాను. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉచిత నిర్బంధ విద్య సిబిఎస్‌సి సిలబస్‌తో వాళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతామన్నారు. KG to PG Compulsory and Free Education with CBSE Syllabus – English Medium. కానీ ఇప్పటి వరకు సుమారు 300 నుంచి 400 గురుకుల పాఠశాలు ప్రారంభించవచ్చు. మొత్తం తెలంగాణలో ఉన్న స్కూల్ గోయింగ్ విద్యార్థుల సంఖ్య సుమారు 50లక్షల మంది. ఇప్పుడు మీరు తెరచిన గురుకుల పాఠశాలల్లో పూర్తి స్ట్రెంథ్‌లో ఉన్నప్పుడు కూడా లక్ష విద్యార్థుల కంటే ఎక్కువగా ఉండరు.

**10.50 ఉ.** తెలంగాణ రాష్ట్రంలో కే.జి. టు పి.జి. ఇంప్లిమెంటేషన్ విషయంలో నిజంగా మీరు ఇచ్చిన ఎన్నికల హామీని సీరియస్‌గా ఇంప్లిమెంట్ చేయదలుచుకుంటే ఈ 50 లక్షల మంది ప్రైవేట్ స్కూళ్లకు కానీ గవర్నమెంట్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు కానీ, ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నట్లుగా ఉచిత నిర్బంధ విద్యను ఏ విధంగా అమలు చేయబోతున్నారు? అదే విధంగా ఈ గురుకుల పాఠశాలల్లో 12వ తరగతి వరకు మాత్రమే ఉండగా, డిగ్రీ మరియు పీ.జి. విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన కూడా రాలేదు. మొన్న శాసనసభలో ఈ గురుకుల పాఠశాలల మీద డిస్కషన్ జరిగినప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి కూడా డిస్కషన్ అయింది. అధ్యక్షా మీ ద్వారా ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమిటంటే ఈ కె.జీ. టు పీ.జీ. విషయంలో 50 లక్షల మంది ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలకు వెళుతున్న విద్యార్థులకు ఏ విధంగా దీన్ని వర్తింప చేస్తారు? అదే విధంగా 14 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ కానీ డిగ్రీ కానీ, పి.జి. కానీ ప్రొఫెషనల్ కాలేజీలకు కానీ వెళుతున్నారు. వారికి ఏ విధంగా మీరు ఈ కే.జి. టు పి.జి.ని అమలు చేస్తారు? 3 సంవత్సరాలు గడిచిపోయింది. కాబట్టి కనీసం ఇప్పుడైనా మీరు క్లారిటీ ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు డిసెంబర్ నెలలో ఒక ప్రకటన చేశారు. 2015-16కు సంబంధించిన పూర్తి బకాయిలను మార్చి 31 లోపల విడుదల చేస్తామని చెప్పినా ఈ రోజు వరకు ఆ బకాయిలు విడుదల కాలేదు. ఫీజు రిఇంబర్స్‌మెంట్ స్కీమ్‌లో ప్రభుత్వం కాలేజీలకు ఇవ్వాల్సిన మొత్తం రూ.388 కోట్ల బకాయిలు ఈ రోజు వరకు అలాగే ఉన్నాయి. 2016-17 సంవత్సరానికి సంబంధించి కూడా ఒక్క రూపాయి విడుదల కాలేదు.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి ఒక సంవత్సరం బాకీ అలాగే ఉందని, ఏ అకాడమిక్ ఇయర్ డబ్బులు ఆ అకాడమిక్ ఇయర్‌లో కాకుండా తదుపరి అకాడమిక్ ఇయర్ బిగినింగ్‌లో చెల్లిస్తారని గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. 2015-16 అకాడమిక్ ఇయర్ బకాయిలన్నింటిని కూడా చెల్లించాము. అందులో ఇంకా వందో రెండు వందల కోట్లో పోతున్నాయి తప్ప ఎక్కడ కూడా బాకీ లేదు. ఇంటర్మీడియట్ డిగ్రీ విషయంలో మేము చెల్లించిన బకాయిలు కాకుండా, ఇంకా బ్యాలెన్స్ మిగిలి ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రకటించినట్లుగా కేవలం ఈ 2016-17 అకాడమిక్ ఇయర్ తప్ప గతంలోని అకాడమిక్ ఇయర్‌లలో ఎక్కడా పెండింగ్ లేదు. మార్చి 31 లోపున ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా చెల్లిస్తామని చెప్పాము, దానికి కట్టుబడి చెల్లించాము.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:–** గౌరవ ఆర్థిక మంత్రి గారు ఈ విషయంలో మరొక్కసారి చెక్ చేసుకోవాలి. మాకున్న సమాచారం మేరకు ఫీజు రిఇంబర్స్‌మెంట్ రాని కాలేజీ వాళ్లే మాట్లాడారు. మొన్న శనివారం వరకు అయితే విడుదల కాలేదు.

Rs. 388.00 crores due for 2015-16 has to be cleared by the State Government. శనివారం వరకు అయితే విడుదల కాలేదని నేను మనవి చేస్తున్నాను. ఆ కాలేజీల డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఫీజు రీఇంబర్స్‌మెంట్ రాకున్నా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, మేము కాలేజ్ యాజమాన్యంతో మాట్లాడి ఆ విద్యార్థికి సర్టిఫికేట్ ఇచ్చే విధంగా గవర్నమెంట్ ఆదేశాలు ఇస్తుందని చెప్పి శాసనసభలో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. వాస్తవంగా క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదు. ఉదాహరణకు ఇప్పుడు అకాడమిక్ ఇయర్ మార్చి అయిపోతోంది. ఎగ్జామ్స్ అయిపోయి పిల్లలకు సర్టిఫికేట్లు వచ్చే సమయంలో యాజమాన్యాలు పిల్లలను ఇబ్బంది పెడుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమయంలో ఈ సంవత్సరం ఫీజు వచ్చే సంవత్సరం ఇచ్చే వారని తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రి గారు మరొక్క సారి చెక్ చేసుకోండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరం తప్పితే, ప్రతి సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో 50 శాతం ఫీజు రీఇంబర్స్‌మెంట్ కాలేజీలకు ఇచ్చే వాళ్లు. మిగిలిన బ్యాలెన్స్ 50 శాతం తదుపరి అకాడమిక్ ఇయర్ స్టార్టింగ్‌లో ఇచ్చే వారు. ఈ రోజు ఈ రాష్ట్రంలో చాలా మంది నిరుపేద విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికేట్ ఇవ్వని విషయం వాళ్లు రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనలేని విషయం కూడా నేను మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దళితులకు సంబంధించిన ఇష్యూ. ఈ మధ్య ఆర్థిక మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు శాసనసభలో ఈ 3 ఎకరాల స్కీమ్ విషయంలో జవాబు చెబుతూ, ఆశ్చర్యకరంగా ఆర్థిక మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో from 1970 to 2014 total land purchased and distributed was only RS.1242.00 crore. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడగదలుచుకున్నాను. ప్రతి దళిత కుటుంబానికి వ్యవసాయం చేసుకోవడానికి 3 ఎకరాల భూమి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో మీరు హామీ ఇచ్చారు. గతంలో ఏమి జరిగిందో మీ ప్రభుత్వ లెక్కలే నేను మనవి చేస్తున్నాను. ఏ స్థాయిలో భూమి లేని దళితులకు, నిరు పేదలకు భూ పంపిణీ జరిగిందంటే మీరు చెప్పిన ఫిగర్స్‌నే నేను కరెక్ట్ చేస్తున్నాను. 1989 నుంచి 2014 వరకు అప్పుడున్న ప్రభుత్వాలు 17 లక్షల 48 వేల ఎకరాలు దళితులకు, గిరిజనులకు, నిరుపేదలకు, భూమి లేని వారికి మొత్తం 5 లక్షల 75 కుటుంబాలకు 5.75 లక్షల ల్యాండ్ లెస్ పూర్‌కు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. దాంట్లో 2 లక్షల పై చిలుకు దళిత కుటుంబాలు ఉన్నాయి. అప్పుడు డిస్ట్రిబ్యూషన్ లక్షల్లో జరిగితే, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని సూటిగా ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. మీరు మీ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని, రెండు ఎకరాలు ఉంటే ఇంకో ఎకరం కొనిస్తాము. ఒకవేళ ఎకరం ఉంటే ఇంకో రెండు ఎకరాలు కొనిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు భూమి దొరకలేదని చెబితే అది ఏ విధంగా న్యాయమని నేను మనవి చేస్తున్నాను.

దళితులకు భూ సేకరణ విషయంలో, భూములు కొనే విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా లేదని తెలంగాణలోని యావత్ దళిత సమాజం నిరసన తెలియజేస్తున్నారు. అదేవిధంగా మొన్న గౌరవ సభ్యులు సంపత్ గారు తెలియజేసినట్లుగా, 2016-17 సంవత్సరానికి మార్చి 31తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో ఈ ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్ క్రింద, లోన్ కం సబ్సిడీ స్కీమ్స్ క్రింద, తెలంగాణ రాష్ట్రంలోని ఒక్క దళితుడికి సహాయం చేయకపోవడం చాలా దురదృష్టకరం బాధాకరమని మనవి చేస్తున్నాను. దళిత ఎంట్రప్రెన్యూర్స్‌కు శాసనసభలో బయట పెద్ద పెద్ద ప్రకటనలు వస్తున్నాయి. కానీ వాస్తవంగా ఒక్క రూపాయి కూడా దళిత ఎంట్రప్రెన్యూర్స్‌కు చేరలేదని చెప్పి ఈ ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. గిరిజనుల విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు, ఆనాడు టి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడిగా టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వస్తే మొట్టమొదటి జి.ఓ. లో 12 శాతం రిజర్వేషన్లను గిరిజనులకు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పలు మార్లు చెప్పి, ఇప్పటికే 3 సంవత్సరాలు దాటిపోయింది. ఆ 12 శాతం రిజర్వేషన్‌లో వాల్మీకి బోయలను, కాయిత లంబాడలను కూడా ఆడ్ చేస్తామని చెప్పారు. ఈ రోజు వీళ్లను గిరిజనులుగా గుర్తించింది లేదు. 12 శాతం రిజర్వేషన్ ఇచ్చింది లేదు.

**11.00 ఉ.**

12 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదు. భారత రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల ప్రకారం దళితులకు గిరిజనులకు ఉద్యోగాలలో, విద్యావకాశాలలో రిజర్వేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కాని సెన్సెస్ ప్రకారం తెలంగాణలో గిరిజనుల జనాభా 9.34 శాతం మంది ఉంటే కనీసం వారి పాపులేషన్ ప్రకారం మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించకపోవడం చాలా దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ పెద్దలు గతంలో లంబాడా తండాలలో ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయితీలుగా చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. దాని గురించి ప్రస్తావన లేదు. మైదాన ప్రాంతాలలో ఉండే గిరిజనులకు ఐటిడిఏ శాంక్షన్ చేస్తామన్నారు. ఆ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఏ.పి., రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో గిరిజనులకు ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విషయంలో కూడా

ప్రోగ్రెస్ లేదు. ముఖ్యమంత్రిగారు గిరిజనులకు కూడా ప్రతి గిరిజన కుంటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఒక్క గిరిజన కుటుంబానికి కూడా మూడెకరాల భూమి ఇవ్వని పరిస్థితి తెలంగాణలో నెలకొంది. గిరిజనుల రిజర్వేషన్ విషయంలో చెల్లప్ప కమిటీ వేశారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు ఎక్స్‌టెండ్ చేశారు. మొన్న రీసెంట్‌గా 2018వరకు పొడిగించారు. ఎందుకు డిలే చేస్తున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలి. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ రావాలో అది కూడా రాకుండా పోయింది. మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనులకు రిజర్వేషన్ పెంచినప్పుడు ఏ కమీషన్ వేయలేదు, ఏ కమిటీ వేయలేదు. G.O. Ms. No. 167 issued on 15th July, 1986 increased S.T reservation from 4% to 6% as per 1981 Census figures. సెన్సెస్ ఫిగర్స్ ప్రకారం ఎక్సర్‌సైజ్ ఏమీ లేకుండా గిరిజనులకు రిజర్వేషన్ పెంచిన ప్రిసిడెంట్ ఉంది. ప్రభుత్వం తప్పనిసరిగా గిరిజనులకు వారి పాపులేషన్ పర్సెంటేజ్ ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006 ప్రకారం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు 3,30,000 ఎకరాలకు వ్యక్తిగత హక్కులు కల్పించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ ఉల్లంఘన జరుగుతుంది. గతంలో ఇచ్చిన భూములు వెనుకకు తీసుకోవడానికి ఖమ్మం జిల్లాలో ప్రయత్నం చేస్తున్నారని తెలియ చేస్తున్నాను.

పరిశ్రమలు, ఐటి సెక్టార్‌కు సంబంధిత మంత్రిగారు సభలో లేరు. దాని గురించి రెండు, మూడు విషయాలు చెబుతాను. ఈ సభ ద్వారా I want to place on record ఎప్పుడు మాట్లాడినా మేమే నెంబర్– 1 అని అంటున్నారు. వారు మాట్లాడిన Department of industrial policy and promotionకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్‌ను అట్రాక్ట్‌చేసే విషయంలో భారత దేశం ఆరవ స్థానంలో ఉంది. 2016 లెక్కలు చూస్తే కర్నాటక రాష్ట్రం మొదటి స్థానంలో రూ. 1,54000 కోట్లు, గుజరాత్ రాష్ట్రం రూ. 56000 కోట్లు, మహారాష్ట్రం రాష్ట్రం రూ. 32000 కోట్లు , ఆంధ్రప్రదేశ్ రూ.34000 కోట్లు, ఒరిస్సా రాష్ట్రం రూ. 22000 కోట్లు, తెలంగాణ రాష్ట్రం రూ. 22000 కోట్లు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే దానిని పదే పదే ప్రచారం చేసుకుంటున్నారు. నేను ఈ సభలో ఆన్ రికార్డ్ చెప్పదలచుకున్నాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఒక ప్రొసీజర్ మాత్రమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎవరో మెంబర్ మార్క్స్ ఇస్తే ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ వచ్చినట్లు కాదు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది ఒక ప్రొసెస్ మాత్రమే. కానీ భారత దేశంలో ఈరోజు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండిస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆరవ స్థానంలో ఉంది. ఐటి విషయంలో కూడా పదే పదే ఆ మంత్రిగారు తెలంగాణ భారతదేశంలోనే నెంబర్ – 1 అని అంటారు. ఐటి ఎక్స్‌పోర్ట్స్‌లో భారతదేశంలో కర్నాటక రాష్ట్రం నెంబర్–1 స్థానంలో ఉంది. కర్నాటక రాష్ట్రంలో ఎక్స్‌పోర్ట్స్ రూ.2.2లక్షల కోట్లు , మహారాష్ట్రలో రూ.1.3 లక్షల కోట్లు, తమిళనాడులో రూ.95 కోట్లు బిజినెస్ జరుగుతోంది. భారతదేశంలో ఐటిలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉందని మనవి చేస్తున్నాను.

ఈ శాసనసభలో కొన్ని ముఖ్యమైన విషయాలు చెబుతాను. ప్రజాస్వామ్యం కాపాడే విషయాలు చెప్పదలచుకున్నాను. ధర్నాచౌక్‌లో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు నిరసన తెలిపే అవకాశం ఉండేది. కాని ఏ కారణం లేకుండా అక్కడ నివసిస్తున్న వారు ఏ కంప్లైంట్ చేయకపోయిన, ఆ ఏరియాకు చెందిన గౌరవ సభ్యులు డా.లక్ష్మణ్‌గారు ముషీరాబాద్ నియోజక వర్గంలో ఎవరు అబ్జక్ట్ చేయకపోయినా, కేవలం ప్రజస్వామ్యాన్ని అణచి వేయాలని ఈ ప్రభుత్వం ధర్నాచౌక్‌ను షిఫ్ట్ చేయడం కరెక్ట్‌కాదని మనవి చేస్తున్నాను.

అదే విధంగా జర్నలిస్ట్‌లు, అడ్వకేట్స్, ప్రభుత్వోద్యోగుల విషయంలో ఒక విషయం విజ్ఞప్తి చేస్తాను. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంక్రిమెంట్, ఫిట్‌మెంట్ ఇస్తామని ప్రకటించారు. గవర్నమెంట్ ఉద్యోగులు మొత్తుకుంటున్నారు. వారికి పిఆర్‌సి ఏరియర్స్ ఇంకెంతకాలం లేటవుతుందని అంటున్నారు. పిఆర్‌సి ఏరియర్స్ సుమారు రూ.3000కోట్లు అని కిషన్‌రెడ్డిగారు అంటున్నారు. నాకు కరెక్ట్ ఫిగర్ తెలియదు. కాని మీరు ఇచ్చిన ఇంక్రిమెంట్ రెండు సంవత్సరాల నుండి ఏరియర్స్ ఇవ్వాలని కోరుతున్నాను. నిన్న , ఈరోజు పేపర్‌లో వస్తున్న విషయం ఏమిటంటే మహదేవ్‌పూర్ వద్ద వైల్డ్ లైఫ్ హంటింగ్ విషయంలో మంత్రుల కొడుకులున్నారని, ఆ విషయం మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఒక అధికార పార్టీకి చెందిన జెడ్‌పిటిసి అక్బర్ ఖాన్ ఉన్నారని, ప్రభుత్వం కావాలని ఆ కేసు విషయంలో అసలున్న వాళ్ల పేర్లను తప్పించి, ఇంకొకరి పేర్లను పెట్టాలని మీడియాలో ప్రచారం జరుగుతోంది. మీ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. వైల్డ్ లైఫ్ హంటింగ్ సీరియస్ కేసు. ఆ కేసు దేనిని అట్రాక్ట్ చేస్తుందో మనకు తెలుసు. హోమ్ మంత్రిగారు సభలో ఉన్నారు. తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. ఎవరినీ

ఉపేక్షించవద్దని మనవి చేస్తున్నాను. ఈ అప్రొప్రియేషన్ బిల్‌లో చర్చ సందర్భంగా రీఅప్రొప్రియేట్ చేయవలసిందిగా కొన్ని డిమాండ్స్‌ను మీ ముందు పెడుతున్నాను.

11.10 ఉ. రైతులను ఆదుకోవడానికి, వారికి MSPకి అదనంగా బోనస్ ఇవ్వడానికి, మిర్చి లాంటి పంటలను ప్రొక్యూర్ చెయ్యడానికి, వెయ్యి కోట్ల రూపాయలతో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను రీఅప్రొప్రియేట్ చేసి, ఈ రోజు ప్రకటించాలని కోరుతున్నాను. అదే విధంగా, వచ్చే అకడమిక్ ఇయర్‌కి సంబంధించి మీరు రూ. 1900 కోట్లు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కోసం బడ్జెట్‌లో కేటాయించారు. దానికి రూ. 2500/ కోట్లు ఖర్చు అవుతుంది. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి రూ. 1900/ కోట్ల నుండి రూ. 2500/ కోట్లకు పెంచి, ఆ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఫస్ట్ క్వార్టర్‌లోనే పూర్తి ఇన్‌స్టాల్‌మెంట్స్‌ను రిలీజ్ చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా పౌల్ట్రీ రంగాన్ని ఆదుకోడానికి బడ్జెట్‌లో రూ. 100/ కోట్లు కేటాయించాలని కూడా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా వాటర్ గ్రిడ్, ఇరిగేషన్ టెండర్స్ ప్రక్రియ నాన్ ట్రాన్స్‌పరెంట్‌గా జరిగింది, కరప్షన్ కూడా జరిగింది అందువల్ల హౌస్ కమిటీ వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా నేను ముందు చెప్పినట్లుగా, ప్రభుత్వ ఎంప్లాయిస్ విషయంలో, వాళ్లకివ్వవలసిన పీ.ఆర్.సి ఎరియర్స్‌కి సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు చెయ్యలేదు. గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కిచ్చే ఎరియర్స్ విషయంలో తప్పనిసరిగా ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించాలని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) :-** అధ్యక్షా, అప్రొప్రియేషన్ బిల్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గారు నాల్గవ సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అప్రొప్రియేషన్ బిల్ అన్నప్పుడు, బడ్జెట్‌లో పొందుపరిచినటువంటి అంచనాలు, ఖర్చులు, వంటివన్నీ సభ ఆమోదం పొందాలి. ఏప్రిల్, 1 నుండి తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ప్రభుత్వం ద్వారా కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి లక్షా నలభై తొమ్మిది వేల ఆరు వందల నలభై ఆరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ఈ బిల్ సభ ఆమోదం పొందడానికి చర్చ జరుగుతోంది. గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్ ప్రవేశపెట్టిన విధానం, బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, జరిగిన ఖర్చులు, ఇవన్నీ పరిశీలిస్తుంటే, కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్తదనాన్ని బడ్జెట్‌లో తీసుకొస్తున్నారని ఆశిస్తే, దానికి భిన్నంగా మూస పద్ధతిలో బడ్జెట్ ప్రవేశపెట్టడం, అప్రొప్రియేషన్ బిల్లు ఆమోదం పొందడం జరుగుతోంది. ఏ మాత్రం కేటాయింపులకు, ఖర్చులకు, పొంతన లేకుండా, పూర్తి వ్యత్యాసంతో కొనసాగుతున్న విధానాన్ని మనం చూస్తున్నాము. ఈ అప్రొప్రియేషన్ బిల్‌ని, వారి బడ్జెట్‌ని చూసిన తరువాత మోస్ట్‌ఇన్ అప్రొప్రియేట్‌గా ఉందనే భావన నాకు కలుగుతోంది. 2014-15 బడ్జెట్‌లో, పది మాసాల కోసం, లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వారు చెప్పినటువంటి గణాంక వివరాలు చూస్తే, అరవై రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయ్యింది. మరుసటి సంవత్సరం 2015-16 లో, లక్షా పదిహేను వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెడితే ఎనభై అయిదు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయినట్లుగా సమాచారం ఉంది. గత సంవత్సరం అంటే 2016-17 లో లక్షా ముప్పై రెండు వేల కోట్ల రూపాయలతో భారీ బడ్జెట్‌ను ప్రవేశపెడితే, ఇప్పుడున్నటువంటి సమాచారం మేరకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. 2017-18 సంవత్సరానికి దాదాపు లక్షా నలభై తొమ్మిది వేల రుపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఫిగర్స్ చూస్తుంటే, most ambitious and unrealistic గా ఉన్నాయి. ఈరకమైన వ్యత్యాసాలతో మనం అప్రొప్రియేషన్ బిల్‌ను ఆమోదించుకున్నట్లయితే, మీరు ప్లాన్ చేసిన ప్రాజెక్ట్స్ నిర్మాణం, పలు సంక్షేమ కార్యక్రమాలు ఏ రకంగా అమలు జరుగుతాయి? ఇవన్నీ తారుమారు అయ్యే అవకాశం లేదా? ఇవన్నీ అర్థాంతరంగా ఆగిపోయే పరిస్థితి లేదా అని అడుగుతున్నాను. గత రెండు సంవత్సరాల బడ్జెట్‌ను మనం పరిశీలించినప్పుడు చూశాము. సంక్షేమం విషయంలో ఏ మేరకు కేటాయింపు చేసి, ఏ మేరకు ఖర్చు చేశారో మనం చూశాము. ఈ రకంగా మూడు సంవత్సరాలలో కేటాయింపులకు, ఖర్చులకు పొంతన లేకుండా ఉండడం వల్ల, ఊహాజనితమైన బడ్జెట్‌ల వల్ల అనుకున్న కార్యక్రమాలు తలకిందులై, దీర్ఘకాలంగా మన రాష్ట్రానికి నష్టం వాటిల్లే ప్రమాదాలు కనబడుతున్నాయి. ఒక సారి నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన కేటాయింపులు, సవరణ చేసిన గణాంకాలు చూసినట్లయితే, అంచనాలు బారెడు, కేటాయింపులు జానెడు అన్నట్లుగా ఉంది. 2016-17 లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 7860.39/-కోట్లు కేటాయిస్తే దానిని సవరించి రూ. 2850/- కోట్లు చేయడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 6280/- కోట్లు కేటాయిస్తే, దానిని రూ. 2280/ - కోట్లకు సవరించారు. దేవాదుల ప్రాజెక్టుకు రూ. 697 కోట్లు కేటాయిస్తే, దానిని రూ. 590/- కోట్లకు సవరించారు. కాంతనపల్లి

ప్రాజెక్టుకు సంబంధించి రూ. 200/ కోట్లు కేటాయిస్తే, దాన్ని రూ. 150/ కోట్లకు సవరించారు. ఈ రకంగా బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి చివరికి ఎక్స్‌పెండీచర్‌కి వచ్చేసరికి ఇంతా తేడా ఉందనే నేను most un-realistic గా ఈ ఫిగర్స్ ఉన్నాయనే భావనను వ్యక్తం చేస్తున్నాను. 2015-16 లో రాష్ట్ర తలసరి ఆదాయం లక్షా నలభై వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలుగా పేర్కొన్న మీరు, తలసరి అప్పు గురించి ప్రస్తావించలేకపోయారు. ఇవన్నీ చూస్తుంటే, ఏటా వాటా నికర తలసరి ఆదాయం లక్షా రూపాయలు మాత్రమే. 2016-17 లో రాష్ట్ర సొంత ఆదాయాన్ని రూ. 72, 412.23/ కోట్లుగా అంచనా వేశారు. కాని సవరించిన అంచనాల ప్రకారం ఆదాయాన్ని ఎంత సమకూర్చుకున్నారంటే, రూ. 58,636 కోట్లు అధ్యక్షా. దాదాపు రూ. 14,000/ కోట్లు డిఫరెన్స్ ఉంది. అంటే almost 20% difference ఈ రాష్ట్ర ఆదాయానికి ఉందంటే ఎంత వ్యత్యాసముందో ఒకసారి చూడాలని కోరుతున్నాను. 2016-17 లో బడ్జెట్ అంచనాల ప్రకారం, కేంద్రం నుండి వచ్చే నిధులు రూ. 28,433.78 / కోట్లని మీరు ప్రస్తావించి, 2017-18 లో రూ. 43,862.67 / కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. అంటే దాదాపు యాభై శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వస్తుందని మీరు ప్రతిపాదించారు. కాని, మళ్లీ అదే బడ్జెట్‌లో మీరు, కేంద్రం నుండి వచ్చే నిధులలో నామమాత్రపు పెరుగుదల మాత్రమే కనబడుతుందని ఆశ్చర్యంగా ప్రకటించారు. అంటే యాభై అయిదు శాతం అడిషనల్ రెవెన్యూ వస్తుందని చెప్పిన మీరే నామమాత్రపు బడ్జెట్ కేంద్రం నుండి వస్తుందని కూడా చెప్పడం జరిగింది. అంతేకాకుండా, మీరు, వచ్చే ఆదాయంలో మీరు చూపించినటువంటి ఆదాయ మార్గాలలో, భూముల అమ్మకం ద్వారా ప్రతి సంవత్సరం పది నుండి పదకొండు వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని చూపుతున్నారు. గతంలో రాలేదు, అంతకు ముందు రాలేదు, భవిష్యత్‌లో కూడా అంత డబ్బు వస్తుందని ఆలోచన, అవకాశం లేదని నేను భావిస్తున్నాను. ఈ విధంగా ఒక ఊహాజనకమైన అంకెలతో ఆదాయాన్ని సమకూర్చే విధానాన్ని బడ్జెట్‌లో పొందుపర్చారు.

**11.20 ఉ.**

వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నందున రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ కూడా రైతులకు భరోసా కల్పించే వ్యవసాయ ప్రణాళికను ఈ ప్రభుత్వం తీసుకురావడం లేదు. ఈ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని కూడా వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు 4వ విడత రుణమాఫీ ప్రకటించినప్పటికీ నాకు తెలిసి రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు కూడా అదనంగా రుణమాఫీ అయిన దాఖలాలు లేవు. రైతు మీద ఇంకా అప్పు కొనసాగుతున్నదంటే ఈ రుణమాఫీ పథకం ఎంత ప్రహసనంగా మారిందనేది ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించిన రుణమాఫీ బకాయిలు చాలావరకు బ్యాంకులు వడ్డీలకు సరిపెట్టుకోవడం జరిగినందున రైతులకు కొత్త అప్పులు పుట్టకుండా రాష్ట్రంలోని రైతులను ఆత్మహత్యల నుంచి నివారించలేకపోయింది. ఆత్మహత్యలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి దానికోసం చర్చించుకోవాల్సిందిపోయి ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం చెల్లిస్తామనే పద్ధతిలో ఆలోచించింది తప్పితే కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద పూర్తిస్థాయిలో రైతులను ఆదుకోలేకపోవడం, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లే రైతులకు భారీఎత్తున పరిహారం చెల్లించే పథకాన్ని కేంద్రప్రభుత్వం ప్రవేశపెడితే దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చింది.

దేశ జిడిపిలో వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు కాబట్టివాటికి ప్రాధాన్యత ఇవ్వవద్దని ఓ నియమం అమలులో ఉండేది. ఏమైనా పట్టణాలలో ఉండే పారిశ్రామికవేత్తలకు రాయితీలు కల్పించడానికి, పెద్ద పెద్ద వ్యాపార వేత్తలకు మేలు చేయడానికి మాత్రమే ఎక్కువ ఆసక్తి కనపరచేవారు. దీని వల్ల సమాజంలో పేదలు మరింత పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారే పరిస్థితికి మనమే బాట వేశాము. కాని ఈనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పనలో సరికొత్త పంథాను ఎంచుకోవడం జరిగింది. ఇది దేశానికే ఆదర్శం కాబోతున్నది. ఇది సాంప్రదాయ బడ్జెట్ కాదు, ఆషామాషీ బడ్జెట్ కాదు. ఇది రొటీన్ బడ్జెట్ కాదు. ఇది ఎక్కువ శాతం ఆధారపడిన వ్యవసాయ రంగానికి ఊతమిచ్చిన బడ్జెట్. ఎక్కువ మంది జీవిస్తున్న గ్రామాలను పట్టించుకున్న బడ్జెట్ ఇది. సమాజంలో ఎక్కువ శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బడ్జెట్. పేదల ఆకలి తీర్చిన బడ్జెట్ ఇది. సామాజిక అంతరాలను తొలగించడానికి ప్రయత్నం చేసిన బడ్జెట్. బడ్జెట్ అత్యంత సమతుల్యంగా ఉంది. ఈ రాష్ట్ర పరిస్థితులకు అతికినట్లు ఉంది. అటు పేదల సంక్షేమాన్ని పట్టించుకున్నది. వారి చదువుకు, వారి ఉపాధికి బాధ్యత వహించింది. నిరుపేదలకు మేము అండగా ఉన్నామని ప్రభుత్వం మాటల్లో కాదు, చేతలలో చెప్పింది. వ్యవసాయాన్ని లాభసాటి చేయడానికి ఈ బడ్జెట్‌లో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. శరవేగంగా పెరుగుతున్న పట్టణీకరణ దానికి ఎదురయ్యే సవాళ్లను ఈ బడ్జెట్ పరిష్కరిస్తుంది. పారిశ్రామిక రంగానికి చేయూతనిచ్చింది. మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్ సముచిత ప్రాధాన్యం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్లాన్, నాన్ ప్లాన్ బడ్జెట్ ఉండవద్దని చెప్పిన మొదటి ఏడాదే, తెలంగాణ రాష్ట్రం నిర్వహణ పద్దు, ప్రగతి పద్దు అనే పేర్లతో సరికొత్త బడ్జెట్ నమూనాను ప్రవేశపెట్టింది. ఇది యావత్ దేశానికి దారిచూపింది.

మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలు ఎక్కువ ఉన్న రాష్ట్రం ఇది. ఈ వర్గాల కోసమే బడ్జెట్‌లో రూ.35వేల కోట్లు కేటాయించారంటే ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నదో అర్థమవుతున్నది. దేశంలో మరెక్కడా లేని విధంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా గతంలో ఏ పాలకులూ ఆలోచించని విధంగా సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల పైన ఎస్‌సి, ఎస్‌టిల కోసం ఈ బడ్జెట్ సరికొత్త బంగారు బాటపరిచింది. ఎస్‌సి, ఎస్‌టిల కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రియేట్ చేయడమే కాకుండా వాటి సద్వినియోగానికి ఒక చట్టం కూడా తేవడం . ఈ సంవత్సరం ఖర్చు కాకుంటే వచ్చే సంవత్సరానికి వాటిని బదిలీ చేయడం చారిత్రాత్మకం . ఇది ఖచ్చితంగా ఎస్‌సి, ఎస్‌టి వర్గాల జీవితాల్లో వెలుగు తెచ్చే గొప్ప ప్రయత్నం .

సమాజంలో బిసిలు యాభై శాతం మంది ఉన్నారు. వారిని గతంలో ఎవరూ పట్టించుకోలేదు. అసలు బడ్జెట్‌లో వారి ఊసే ఉండేది కాదు. బిసిల అభివృద్ధికి పెద్దయెత్తున నిధులు కేటాయించారు. గొర్రెల కాపరులు, మత్స్యకారులు, రజకులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, నాయి బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులు మొదలైన వారందరికీ ప్రత్యేక స్కీమ్‌లు తెచ్చారు. ఎప్పుడూ, ఎవరూ వారిని గురించి పట్టించుకోకపోవడంతో దిక్కుతోచని స్థితిలో జీవిస్తున్న అత్యంత వెనుకబడిన వర్గాల కోసం ఎమ్‌బిసి కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. వారికి రు.1000 కోట్ల నిధులు కేటాయించడం అన్నది ఒక రికార్డ్.

ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తూనే ఉన్నది. ఈ బడ్జెట్‌లో కూడా అది కొనసాగింది. మహిళల నిజమైన అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం అందుకు తగినట్లుగానే నిధులు కేటాయించింది. ఆసుపత్రిలో ప్రసూతి చేయించుకునే మహిళలకు రూ.12వేల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం, గర్భస్థ మరణాల రేటును రాష్ట్రంలో గణనీయంగా తగ్గించడానికి వీలు కల్పిస్తున్నది.

కల్యాణలక్ష్మి కార్యక్రమం ప్రజల నీరాజనాలు అందుకుంటుంది. ఆ పథకానికి ఇచ్చే సాయాన్ని పెంచడం నిజంగా గొప్పవని. ప్రజలంతా దీన్ని హర్షిస్తున్నారు. పేదింటి ఆడపిల్ల పెండ్లికి ప్రభుత్వం భరోసా ఇవ్వడం దేశంలో కాని, ప్రపంచంలో కాని మరెక్కడా లేదు. ఆడపిల్ల అంటే లక్ష్మి అనే మాటలను తెలంగాణ ప్రభుత్వం నిజం చేస్తున్నది.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలు ఆర్థికంగా , సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ప్రయత్నం చేస్తున్నట్లు ఈ బడ్జెట్‌లో కనిపించింది. రెసిడెన్షియల్‌స్కూల్స్ ప్రారంభించడానికి అనుగుణంగా బడ్జెట్‌కేటాయింపులు చేసింది. 60 శాతం ఆధారపడ్డ వ్యవసాయానికి బడ్జెట్‌లో 25 శాతం నిధులు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. వ్యవసాయ శాఖ బడ్జెటే కాకుండా నీటిపారుదల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవిన్యూ శాఖ, ఉద్యానవన శాఖ మొదలైన శాఖల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలు అమలవుతున్నాయి. పెద్దఎత్తున సాగుతున్న మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నిర్మాణం తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఉపయోగపడుతుంది. నగరాలు, పట్టణాలు శరవేగంగా పెరుగుతున్నాయి. ప్రజలు ఉపాధికోసం, ఉద్యోగం కోసం, విద్య కోసం, మెరుగైన జీవితం కోసం పట్నం బాట పడుతున్నారు. దీనివల్ల పట్టణాలు విస్తరిస్తున్నాయి. పట్టణ జనాభా తెలంగాణలో పెరిగిపోతున్నది. సవాళ్లు కూడా పెరిగిపోతున్నాయి. గత ప్రభుత్వాలు పట్టణాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వలేదు. కాని తెలంగాణ ప్రభుత్వం కేవలం పట్టణాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రు.5వేల కోట్లు వెచ్చిస్తున్నది. హైదరాబాద్, వరంగల్‌లాంటి పెద్ద నగరాలకే కాకుండా చిన్న పట్టణాలకు సైతం నిధులు కేటాయించింది. ప్రభుత్వం రంగ సంస్థలు గతంలో ఇబ్బంది పడుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. నేడు ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి చర్యలు తీసుకుంటోంది. వారికి ఆర్థికంగా చేయూతనిస్తోంది. ఇది అందరినీ పట్టించుకున్న, అందిరినీ మెప్పించిన బడ్జెట్. తెలంగాణలో ప్రతి పౌరుడు ఇది తమ కోసం తయారుచేసిన బడ్జెట్ అని ఫీల్ అవుతున్నారు. ఇది తమ తలరాత మారుస్తుందని నమ్ముతున్నారు.

నా నియోజకవర్గంలో యాదవ కులాల వారు బీరప్ప పండుగ చేసుకుంటుంటే నేను వెళ్లాను. వాళ్ల ముఖాలలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇన్ని సంవత్సరాలలో మా యాదవులను, బిసిలను ఏ ప్రభుత్వమూ పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల బడ్జెట్ పెట్టారని ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పమని అన్నారు. ఇది ప్రజారంజకమైన బడ్జెట్. గతంలో కాంగ్రెస్ నాయకులు ప్రతి సమావేశంలో లేచి, గత పాలకులు ఏమి చేయలేదా? అని అడుగుతున్నారు. వాళ్లు చాలా అద్భుతంగా చేశారు. ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో చేయని అద్భుతమైన పనులు చేశారు. భూమిని, నీళ్లను, ఆకాశాన్ని వదలలేదు. భారత దేశ చరిత్రలో గతంలో గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లాభాయ్ పటేల్ గుర్తు వచ్చేవారు. కాంగ్రెస్ పుణ్యమా అని త్రిజి స్పెక్ట్రమ్ – రాజా, విజయ్‌మాల్యాలాంటివారు గుర్తువస్తున్నారు. వీరు చాలా అద్భుతాలు చేశారు. కల్యాణ లక్ష్మికి సంబంధించి మా నియోజక వర్గంలో 350 మందికి చెక్కులు పంచిపెట్టడం జరిగింది. ఆ కుటుంబాల ముఖాలలో ఎంతో ఆనందం కనిపించింది. రాష్ట్ర ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరడం జరిగింది. పేద ప్రజలకోసం కూర్చిన బడ్జెట్ ఇది. కల్యాణ లక్ష్మి ద్వారా ఎన్నో పేదింటి అమ్మాయిల జీవితాలలో వెలుగును చూస్తున్నాయి. ఇలాంటి బడ్జెట్ గురించి చెప్పుకుంటే పోతే వింటే రామాయణమంత, చెబితే భాగవతమంత అనే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ చరిత్ర 29 రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉండబోతోంది. ఈ బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**12.30 మ.** **శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):** – అధ్యక్ష, ద్రవ్య వినిమయ బిల్లు పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, ఆర్థిక మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మనకు ఇది నాలుగవ బడ్జెట్. 2017–18 బడ్జెట్, గత బడ్జెట్ ఖర్చులకు భిన్నంగా ఉంటుందని ఊహించలేము. మా పార్టీ, కాంగ్రెస్, బీజేపి, తెలుగు దేశం పార్టీలకు అతీతంగా ఉండాలని, ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటుంది. ఆర్థిక మంత్రి గారు లక్షా నలభై తొమ్మిది వేల ఆరు వందల నలభై ఆరు కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశాలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో నూటికి 93 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, ఎంబీసి, మైనారిటీలు, వికలాంగులున్నారు. జనాభాలో సగ భాగం మహిళలున్నారు. వీరంతా

సామాజికంగా, ఆర్థికంగా వివక్షకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ అసమానతలు పోయే విధంగా బడ్జెట్‌లో ఆయా వర్గాల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో వాటా కేటాయించి, వాటికి చట్టబద్ధత కల్పించి ఖర్చు చేయాలని మా పార్టీ గత కొంత కాలంగా కోరుతూ వస్తున్నది. ప్రధానంగా మా పార్టీ అయిదు నెలల్లో అనేక అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. వాటన్నింటిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మాదిరిగా బీసి సబ్‌ప్లాన్‌ని తీసుకురావాలని కోరుతున్నాము. సంక్షేమ హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనాలను అమలుపరచాలి అదే విధంగా ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతున్నాము. ఈ సంవత్సరం రాష్ట్రంలో 150 మండలాల్లో కరువు సంభవించి, సుమారు 14 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. అన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఉపాధి పనులు ప్రారంభించి, వలసలను నివారించాలని, ఉపాధి బకాయిలు యివ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరాం. వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను. రైతులకు సంబంధించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వారికి నష్ట పరిహారం, ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని అదే విధంగా రుణ విముక్తి కమీషన్, పావలా వడ్డీ మాఫీ విషయాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. గద్వాల విత్తన రైతుల పరిహారంపై కమిటీ ఇచ్చిన రిపోర్ట్ అమలు చేయాలని కోరాం. పప్పు, ఇతర తృణ ధాన్యాలకి మద్దతు ధర కల్పించాలని కోరాము. ఆ విషయమై ప్రభుత్వం స్పష్టతనివ్వలేదు. వారికి మద్దతు ధర కల్పించి, ఆదుకోవాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరం చుట్టూ పారిశ్రామిక రంగంలో సుమారు 5 లక్షలు కార్మికులున్నారు. వీరిలో 80 శాతం కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులే ఉన్నారు. కనీస వేతనం, 8 గంటల పనివిధానం, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, భద్రత వంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదు, వాటిని వెంటనే అమలు చెయ్యాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వ కాలంలోనే సుమారు 100 భారీ పరిశ్రమలు, కాగజ్‌నగర్ సిర్పూర్ పేపర్‌మిల్లు, వరంగల్ కమలాపురం మిల్లు, నిజంషుగర్స్ మిల్లులు మూతపడ్డాయి. అవి మూతపడడం వల్ల పది వేల మంది ఉపాధి కోల్పోయారు. అలాగే 2500 చిన్న పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. వీటిని తెరిపించి, కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో షెడ్యూల్డ్ పరిశ్రమల్లో అయిదు సంవత్సరాలకొకసారి వేతన సవరణ చేయవలసి ఉన్నప్పటికీ పది సంవత్సరాలు అవుతున్నా దాన్ని సవరించకపోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. కార్మిక నాయకుడు నర్సింహారెడ్డి గారు కార్మిక శాఖా మంత్రిగా ఉన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను. విద్యుత్ రంగంలో స్టోర్, హమాలి లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులతో పాటు 25 వేల మంది, సింగరేణిలో 25 వేల మంది, ఆర్టీసీలో 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులుగా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. వీరి సర్వీసులను రెగ్యులరైజ్ చెయ్యాలి. తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడి రంగంలో కార్మికులు ఉపాధి పొందుతున్నారు. జీఓ నెం. 41, కాంట్రాక్టర్ల ఒత్తిడి వల్ల అమలు కావడం లేదు. దాన్ని వెంటనే అమలు చెయ్యాలని కోరుతున్నాను. హైదరాబాద్ మహానగరంలో 20 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులున్నారు. భవన నిర్మాణ కార్మికులకు తప్ప హమాలీ, ఆటో తదితర కార్మికులకు సంక్షేమ బోర్డులు లేవు. వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసి అందరికీ సభ్యత్వ నమోదు కల్పించి, కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలో 2.50 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారు. వారిని పర్మినెంట్ చెయ్యాలని కోరుతున్నాను. అదే విధంగా జీఓ నెం. 14 జారీ చేశారు. ఆశా వర్కలకు అదనపు వేతనం ఇవ్వకుండా అన్ని పనులు చేయించుకుంటున్నారు. గర్భిణీస్త్రీలకు వారు ఎంతో సేవ చేస్తున్నారు. కాబట్టి వారి వేతనాలు పెంపుదల గురించి ఆలోచించాలి. 108,104, ఐకేపి, మధ్యాహ్న భోజనం స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచాలి. హౌసింగ్ బోర్డు నుండి తొలగించిన 1159 మంది ఉద్యోగులకు ఇంతవరకూ ఉద్యోగాలు సర్దుబాటు చేయలేదు. ఏదైనా ప్రభుత్వ రంగంలో వారికి ఉద్యోగాలు కల్పించాలి. అదే విధంగా భూ నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను అదనపు ఆర్థిక భారం లేకుండా నిర్దిష్ట కాలంలో పూర్తి చెయ్యాలి. దుమ్ముగూడెం మండలం ప్రగడపల్లి ఎత్తుపోతల పథకాన్ని టీఎస్‌పి ఫండ్స్ ద్వారా పూర్తి చేయాలని కోరుతున్నాను. భద్రాచలం పట్టణంలో డెబ్బై వేల జనాభా ఉంది. మిషన్ భగీరథ ద్వారా నీటిని ఇస్తామని కేటీఆర్ గారు చెప్పారు. ఆ విషయమై వెంటనే చర్య తీసుకోవాలి. మా ప్రాంతంలోనే ఆరేడు కాలనీలలో ఇళ్లపైనుండీ వెళ్తున్న కరెంట్ వైర్లు వెళ్తున్నాయి. ఈ విషయమై విద్యుత్ శాఖామంత్రి గారు చర్య తీసుకోవాలి. అదే విధంగా గిరిజనులు, దళితులకు సంబంధించి మూడెకరాల భూమి విషయంలో, అటవీ హక్కుల చట్టం విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పాతపోడుదారులకు హక్కుపత్రాలిచ్చి రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**12.40 ప.** శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా, ద్రవ్య వినియోగ బిల్లుపై చర్చించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రధానంగా గౌరవ సభ్యులు గణాంకాలతో సహా లెక్కలు చెప్పారు. నేను వాటి జోలికి పోకుండా ప్రధానంగా ద్రవ్య వినియోగ బిల్లు మీద అంటే ఆదాయ, వ్యయాలు రెండూ సమతుల్యత పాటించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టాలి అలాగే ప్రభుత్వం కొత్త స్కీములను ప్రవేశపెట్టాలని అనుకున్నప్పుడు ఆదాయాన్ని సమకూర్చే ప్రధాన భాగాలైన వాణిజ్య పన్నులు, ఆబ్కారీ ట్యాక్సెస్, రిజిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్టు, కేంద్ర ప్రభుత్వమిచ్చే గ్రాంట్లు, అప్పుల ద్వారా వచ్చే వివరాలకు సంబంధించి నేను మాట్లాడదల్చుకున్నాను. భూముల అమ్మకాల ప్రతిపాదనను ఈ సంవత్సరం ప్రభుత్వం విరమించుకున్నట్లుగా కనిపిస్తున్నది. దాదాపు 40 శాఖలకు సంబంధించిన అంశాల మీద ఖర్చులను పెట్టుకున్నాము.

ఆదాయ వనరులను సేకరించడంలో కొన్ని లూప్‌హోల్స్ ఉన్నాయి. కమర్షియల్ ట్యాక్స్ చెల్లింపులకు సంబంధించి ఎక్కువ మంది వ్యాపారులు పన్నును ఎగవేసే పద్ధతిని అవలంభిస్తున్నారు. పన్నుల ఎగవేతను అరికట్టడానికి ఎక్స్‌పర్ట్స్‌ను నియమించి చిన్న వ్యాపారస్థుల నుంచి పెద్ద పెద్ద కంపెనీల వరకు చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ప్రభుత్వంలోని కొందరు అధికారులు కూడా వాళ్లకి సహకరించేవారుంటారు. వ్యాట్ అనేది ఎవరూ ఉపేక్షించే అంశం కాదు. కాబట్టి దాని ద్వారా లభించే ఆదాయంలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. వాటిని నివారించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. మద్యపానాన్ని ప్రోత్సహించొద్దని అనుకుంటున్నాం అది ఓ.కె కానీ వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎలాంటి లూప్‌హోల్స్ లేకుండా ప్రభుత్వ ఖజానాకు అందేలా చూడాలి. ప్రస్తుతం రూ.40వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని మనం అనుకుంటున్నాము. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధానమైన ఆదాయ వనరు. కాబట్టి ఆ లూప్‌హోల్స్‌ను అరికట్టి మరింత కట్టుదిట్టంగా పన్నులు వసూలు చేయడానికి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేసి వసూలు చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఎక్సైజ్ ఆదాయానికి సంబంధించి ప్రభుత్వం మద్యపాన అమ్మకాలను ఎక్కువ ప్రోత్సహించడం సరైంది కాదు. ఎందుకంటే పేదవాళ్లు తాగడానికి ఈ మధ్య బెల్టు షాపులు ఎక్కువ అందుబాటులో ఉంటున్నాయి. ఆ శాఖలోనే మద్యపాన నిషేధం ఉన్నది. కల్లును ప్రోత్సహించండి కానీ వైన్స్‌ను ప్రోత్సహించొద్దు. మద్యం తాగొద్దని ప్రజలకు ప్రచారం చేసే దిశగా మద్యపాన నిషేధ శాఖ మరిన్ని చర్యలు తీసుకోవాలి.

అదే విధంగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ట్రాన్స్‌పోర్టులలో కూడా పన్నులు వసూలు చేయడంలో లూప్‌హోల్స్‌ను అరికట్టి, గతంలో ఉన్న బకాయిలను గానీ ప్రస్తుతానికి సంబంధించి గానీ అవసరమనుకుంటే ఎక్కువ బకాయిలున్న వారికి డిస్కౌంట్‌నిచ్చి బకాయిలు పెండింగు పెట్టకుండా వసూలు చేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మనది కొత్త రాష్ట్రం కాబట్టి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎక్కువ గ్రాంట్లు, వివిధ రకాల పథకాల అమలు కోసం సాధ్యమైనంతవరకు బడ్జెట్‌ను రాబట్టడానికి ఎక్స్‌పర్ట్స్ ఆఫీసర్లను నియమించి ఏయే మార్గాల ద్వారా ఎక్కువ గ్రాంట్లు వస్తాయి, ఏయే మార్గాల ద్వారా ఎక్కువ సబ్సిడీ వస్తాయనేది చూసి ఎక్కువ ఆదాయ, వనరులను సేకరించాల్సిన అవసరమున్నది. ఎక్కువ ఆదాయం, వనరులున్నప్పుడే ప్రభుత్వం అనుకున్నటువంటి సంకల్పం పటిష్టంగా అమలు జరగడానికి అవకాశముంటుంది.

ప్రభుత్వం తన బడ్జెట్ వినియోగంలో ఎక్కువ ఫోకసింగ్ వ్యవసాయం మరియు సాగునీటి మీద పెట్టారు అది మంచిదే కానీ ఇండస్ట్రీస్ సెక్టార్ మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది. ఎందుకంటే మన రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఖనిజ వనరుల ద్వారా భూగర్భ సంపద, జల సంపద వచ్చే ఇండస్ట్రీస్‌ని పెట్టాలి. రెండవది ఈ పరిశ్రమలను నెలకొల్పేటప్పుడు జనరల్‌గా మన దగ్గర సెంట్రలైజ్డ్ సిస్టం అయిపోయింది. ప్రైవేట్ పెట్టుబడిదారుడు ఎవరో టాటా, బిర్లా, రిలయన్స్ అంబానీలాంటి వారు వ్యవసాయం యొక్క అభివృద్ధి ద్వారా ఎక్కువ మంది లబ్ది పొందుతారు. కానీ ఈ ఇండస్ట్రీస్ ద్వారా సెంట్రలైజ్డ్ డెవలప్‌మెంటే ఉంటుంది. ఒక్కొక్కరి దగ్గర లక్షల కోట్ల ఆదాయం కేంద్రీకృతమై ఉంటుంది. ఈ పాలసీని అరికట్టడానికి ప్రభుత్వం ఇప్పటికే ఎస్.సి, ఎస్.టి పాలసీని పెట్టింది.

అదే విధంగా ఎక్కువ మంది ప్రజలు ఇండస్ట్రీస్ వైపు మొగ్గు చూపడానికి డీ సెంట్రలైజేషన్ కావాలంటే బి.సి పాలసీని కూడా డిక్లేర్‌చేసి ప్రైవేట్ రంగంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉండాలి, ప్రభుత్వం యొక్క సబ్సిడీలు ఇచ్చి డీ సెంట్రలైజ్డ్ సిస్టాన్ని ప్రోత్సహించినట్లైతే ఎక్కువ మంది పరిశ్రమలు స్థాపించడం జరుగుతుంది. తద్వారా సంపద ఎక్కువ మంది చేతుల్లో ఉండి సామాజిక న్యాయం జరగడానికి అవకాశముంటుంది. కాబట్టి ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ గానీ లేదంటే చిన్న తరహా, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి. ఎందుకంటే చాలా కులవృత్తుల వారు కూడా ఈ మధ్య కాటన్ పరిశ్రమ, స్టీల్ పరిశ్రమ, చేనేత పరిశ్రమ వంటి ఇండస్ట్రీస్ సైడ్ వెళ్లిపోయారు. కాబట్టి కులవృత్తుల వారిని డైవర్ట్

చేయడం వలన రాష్ట్రసంపద గానీ దేశ సంపద గానీ జాతీయ సంపద గానీ డీ సెంట్రలైజ్డ్ సిస్టం ఉండటం వల్ల సంపదను అందరు అనుభవించడానికి, జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికి రీచ్ కావడానికి అవకాశముంటుంది. కాబట్టి ఇండస్ట్రియల్ పాలసీలో బి.సి పాలసీని అనుసంధానంచేసి ఎక్కువ మందికి సులభతరమైన పద్ధతులో ప్రోత్సాహకాలు అమలుచేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

వ్యవసాయ విధానానికి సంబంధించి మన రాష్ట్రం ఆగ్రోబేస్డ్ స్టేట్ కాబట్టి ప్రధానంగా ముఖ్యమంత్రిగారు గొర్రెల పెంపకానికి చాలా ఉదారంగా రూ.4వేల కోట్లు ఇచ్చారు. నన్ను చాలామంది పబ్లిక్ అడుగుతున్నదేమిటంటే గతంలో పశుక్రాంతి పథకం ద్వారా ఆవులు, బర్రెలు ఇచ్చారు. కాబట్టి గొర్రెలతోబాటు ఆ స్కీమును కూడా అమలుచేసి కొంతమందికి ఇస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఇది కొంచెం భారం కావచ్చు కానీ ఒకసారి ఆలోచించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే పాలు, పాలకు సంబంధించిన ఇతర ప్రొడక్టులను కూడా మనం ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పాలు మనకు సరిపోవడం లేదు. కాబట్టి మన రాష్ట్రంలో పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఆవులు, బర్రెలు ఇచ్చే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సంక్షేమ రంగానికి సంబంధించి బి.సిలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడమే కాకుండా MBCలకు ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి రూ.1000 కోట్లు మూలధనాన్ని ఏర్పాటుచేశారు. కానీ బి.సి కార్పోరేషన్‌కి బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఎటువంటి కేటాయింపులు చేయలేదు. కాబట్టి గతంలో కేటాయించిన మాదిరిగా ఏ పద్ధతిలోనైనా కొన్ని నిధులు కేటాయిస్తే MBCల కేటగిరీకి చెందని కులాలకు కూడా బి.సి కార్పోరేషన్ ద్వారా ఆర్థిక తోడ్పాటును అందించడానికి అవకాశముంటుంది. దాదాపు పది ఫెడరేషన్‌లకు అంటే నాయీ బ్రాహ్మణ, రజక ఫెడరేషన్‌లకు కేటాయించినట్లుగా గీత ఫెడరేషన్‌కి, వడ్డెర కార్పోరేషన్‌కి, విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్‌కి, వాల్మీకి, మేదర, ఉప్పర, భట్రాజు, కుమ్మర, షాలివాహన కార్పోరేషన్‌లకు కూడా బడ్జెట్ కేటాయిస్తే బాగుంటుంది. లేదంటే MBCలకు కేటాయించిన దాంట్లోనుంచైనా కొన్ని నిధులను వీరికి కేటాయించి వాళ్ల అస్థిత్వాన్ని కాపాడాలి. వారేం భావిస్తున్నారంటే అనేక పోరాటాలుచేసి ఫెడరేషన్‌లు సాధించుకుని సొసైటీలు ఏర్పాటుచేయడంతోబాటు మెంబర్‌షిప్ చేశాం కాబట్టి వారికి కూడా రుణాలు కావాలని వారు ఆలోచన చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం పాజిటివ్‌గా వారి సెంటిమెంటును, ఆలోచనను గౌరవించి ఈ ఫెడరేషన్‌లకు కూడా బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా ఈ డిపార్ట్‌మెంటులో గతంలో ఇచ్చిన బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ గానీ రెసిడెన్షియల్ పాఠశాలల కన్‌స్ట్రక్షన్స్ గానీ కేటాయించిన నిధులను ఖర్చు పెట్టలేదు. ఈసారి అసలుకే కేటాయించలేదు కాబట్టి దానిమీద కూడా ప్రభుత్వం పునరాలోచించాలి. ఎందుకంటే ఇది మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశం కాబట్టి ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, మా సభ్యుడికి అయిదు నిమిషాలు మాట్లాడే అవకాశమివ్వండి.

**మిస్టర్ స్పీకర్:–** జానారెడ్డి గారూ, చాలా సమయం ఇచ్చాము. ఏమైనా ఉంటే క్లారిఫికేషన్‌లలో అడగండి. Now, reply by the Chief Minister.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, నిన్న నేను కూడా విన్నాను. తమరు చాలా స్పష్టంగా అడిగారు. ఒక పార్టీకి ఒక గంట సమయం మాత్రమే చర్చించేందుకు అవకాశమున్నదంటే ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు ఒప్పుకున్నారు. కానీ వారికే మీరు గంటంబావు సమయమిచ్చారు. బడ్జెట్‌కి సంబంధించి అన్ని పద్దుల గురించి చక్కగా చర్చించుకొని డిమాండ్లన్నింటిని పాస్ చేసుకొని అప్రాప్రియేషన్‌కి వచ్చాము. అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో తెలంగాణ రాష్ట్రాన్ని పోల్చి చాలామంది విశ్లేషకులు తమ అధ్యక్షతన జరుగుతున్న సభా కార్యకలాపాల మీద మన రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న చర్చల విధానాన్ని హర్షించినందుకు మనందరి పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభను చాలా గౌరవంగా, హుందాగా నడుపుతున్న తమకు కూడా మా సభ్యులందరి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొత్త రాష్ట్రం, కొత్త శాసనసభ కాబట్టి మంచిపేరు రావాలని అనుకున్నాం, భగవంతుని దయవల్ల ఆ దిశలోనే మన ప్రయాణం సాగుతున్నది.

**12.50 మ.** బిజెపి నాయకులు లక్ష్మణ్ గారు, ఎమ్ఐఎమ్ పార్టీ నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ గారు, టిఆర్ఎస్ పార్టీ నుంచి మర్రి జనార్ధన్ రెడ్డి గారు, టిడిపి నుంచి ఆర్.కృష్ణయ్య గారు, సిపిఐ (యం) పార్టీ నుంచి సున్నం రాజయ్య గారు చర్చలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు ఇవ్వడం జరిగింది. మొదటగా నిన్న, మొన్న వచ్చిన కొన్ని డిమాండ్స్‌ను మరియు కొన్ని మంచి మాటలు చెప్పుకొని

రిప్లై ప్రారంభిస్తాను. స్కాలర్‌షిప్స్ పెంచాలని ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మాకు డిమాండ్స్ వస్తున్నాయి, అదే విధంగా కృష్ణయ్య గారూ మెస్ ఛార్జీలను పెంచాలని సభలోనూ కోరడం జరిగింది. ఇందులో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులే ఉన్నారు.

ఉపముఖ్యమంత్రి గౌరవనీయులు కడియం శ్రీహరి గారి నాయకత్వంలోని సబ్ కమిటి రికమెండ్ చేసిన దానికి అనుగుణంగా స్కూల్స్, హాస్టల్స్, రెసిడెన్షియల్స్, జూనియర్ మరియు డిగ్రి కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీస్ మొత్తం కలిపి 18 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన మెస్ ఛార్జీలు పెంచుతున్నాము. మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు మెస్ ఛార్జీలు ప్రస్తుతం రూ.750లు ఉండగా, వాటిని రూ. 950 గా, ఎనిమిది నుంచి పదవ తరగతి వరకు ప్రస్తుతం రూ. 850 ఉండగా దానిని రూ. 1100 గా, ఇంటర్మీడియట్‌కు నుంచి డిగ్రి వరకు ప్రస్తుతం రూ. 1050లు ఉండగా దానిని రూ. 1400గా పెంచడం జరుగుతోంది. కాలేజీ అటాచ్డ్ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్స్, డేస్కాలర్స్ విషయంలో నాలుగు కాటగిరీల్లో పదమూడు లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు రూ. 962 నుంచి రూ. 1500, పీజి విద్యార్థులకు రూ. 682 నుంచి రూ. 1500, డిగ్రి విద్యార్థులకు రూ. 580 నుంచి రూ. 1000,ఇంటర్మీడియట్ రూ. 520 నుంచి రూ. 750, స్టూడెంట్‌మేనేజ్డ్‌హాస్టల్స్‌కు, డేస్కాలర్స్‌కి ప్రొఫెషనల్ కోర్సులకు రూ. 462 నుంచి రూ. 680, పీజి కోర్సులకు రూ. 442 నుంచి రూ. 650, డిగ్రి విద్యార్థులకు రూ. 325 నుంచి రూ. 500, ఇంటర్ విద్యార్థులకు రూ. 325 నుంచి రూ. 500గా మెస్ ఛార్జీలు పెంచడం జరుగుతుంది. ఈ విధంగా మొత్తం18 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల సభ్యులు బల్లలు చరచడం జరిగింది)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పేరిట, వివిధ రకాలుగా పేర్లగా పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను ఒక్కొటిగా పరిష్కరిస్తూ వస్తున్నాము. వీటిపై విమర్శలు మరియు మంచి, చెడు అన్నింటిని చూశాము. లక్ష్మణ్ గారు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు, ఇది కూడా తీపి కబురు కాబట్టి చెబుతున్నాను. హోం గార్డులను డెఫినెట్‌గా రెగ్యులర్ ఎంప్లాయిస్‌గా చేయబోతున్నాము. డిజిపి గారి అధ్యక్షతన కమిటి వర్కౌట్ చేస్తోంది, చాలా తక్కువ వ్యవధిలోనే వాళ్ల సమస్య పరిష్కారం కాబోతోంది. ఆశ వర్కర్లు, సెకండ్ ఏఎన్ఎమ్‌లు గురించి లక్ష్మణ్ గారు చెప్పిన విషయంలో ఇవి కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి క్రిందనే వీళ్లు పని చేస్తున్నారు.

గతంలో మోడల్ స్కూల్స్‌ని యూపిఏ ప్రభుత్వం తీసుకురాగా ఎన్డీఏ ప్రభుత్వం వాటిని రద్దు చేస్తే వాటిని మనం భరిస్తున్నాము. కేంద్రంలో ప్రభుత్వం మారినప్పుడల్లా ఒక స్కీము రావడం దానిని తీసుకోకపోతే కేంద్రం తెచ్చినప్పటికీ రాష్ట్రాలు తీసుకోవడం లేదనే ఒక విమర్శ. చాలా బాధ్యతగా పోవాలని, స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతోందని, మెచ్యూరిటి రావాలని, రాష్ట్రాలను కాదని అడ్డగోలుగా పథకాలను తీసుకురావద్దని, ఒక వేళ పథకాలను తీసుకువస్తే వాటిని తప్పకుండా కొనసాగించేలా చట్టం తీసుకురావాలని, నీతి ఆయోగ్ లో ప్రధాన మంత్రి గారికి తెలియజేయడం జరిగింది. ఏదేమైనా, ఆశా వర్కర్లు తక్కువ భృతితో పని చేస్తున్నందున త్వరలోనే వారికి కూడా కొంత భృతిని పెంచే ప్రయత్నం చేస్తాము, తక్కువ భృతితో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్‌లను కూడా కొంత భృతిని పెంచడం జరగుతుంది. గౌరవ సభ్యులు కృష్ణయ్య గారు మరియు లక్ష్మణ్ గారు ఎమ్‌బిసి, బిసిల గురించి అడిగిన సమయంలో ఆర్థికశాఖ మంత్రి గారు క్లారిఫై చేయడం జరిగింది.

బిసిల రిజర్వేషన్లు కొద్ది మేరకు పెరగాల్సిన అవసరం ఉంది, ఈ విషయంలో గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారితో ఏకీభవిస్తున్నాను. ఈ విషయంలో సందేహం లేదు. ఇది చాలా లోతైన విషయం, బిసిల్లో అనేకమైన కులాలు ఉన్నాయి. ఇప్పుడు అపాయింట్ అయిన బిసి కమిషన్‌కు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చి తెలంగాణ కొత్త రాష్ట్రంలోని బిసిల జీవనస్థితిగతులు, మంచి, చెడ్డ, చేపట్టాల్సిన అంశాలను లోతుగా ఆరు నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేయాలని కమిషన్ ఛైర్మన్ గారినికోరడం జరిగింది. కావున, ఆవిధంగా చేసిన తరువాత బిసిల రిజర్వేషన్ పెంపు విషయంలో తప్పకుండా పాజిటీవ్ డెసిషన్ తీసుకుందాం, ఆ విధంగా ముందుకు పోదాము.

ఇతర సామాజిక వర్గాలకు రిజర్వేషన్స్ ఇచ్చే విషయంలో పార్టీ పరంగా లక్ష్మణ్ గారికి కొన్ని అభ్యంతరాలు ఉండవచ్చు. మేము మతపరమైన రిజర్వేషన్స్‌ని ప్రతిపాదించడం లేదని ఎందుకు చెబుతున్నానంటే, ఇప్పటికే రాష్ట్రంలో అమలు జరుగుతున్న రిజర్వేషన్స్‌ని కొంచెం పెంచుతామని మా మేనిఫెస్టోలో చెప్పినందున ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మాది లిఖిత పూర్వక మేనిఫెస్టో, ఏదో అగాధంలో గాలి ఉపన్యాసం చెప్పలేదు. కాబట్టి ప్రజలిచ్చిన మ్యాండేట్‌కి గౌరవం ఇచ్చి తప్పకుండా గతంలో ప్రామిస్ చేసిన విధంగా రిజర్వేషన్స్‌ని పెంచబోతాము. ఈ రోజు మీరు హౌజ్‌ని సైనేడై చేస్తారు కానీ హౌజ్‌ని ప్రొరోగ్ చేయవద్దని అనుకున్నాము. ఆ కమిషన్ రిపోర్ట్స్

తయరౌతున్నాయి, రాబోవూ ఐదారు రోజుల్లో మళ్లీ తమరు శాసనసభను ఏర్పాటు చేస్తే ఖచ్చితంగా ఒకరోజు ప్రత్యేకంగా చర్చ జరిపి, ఎలక్షన్ మేనిఫోస్టోలో మేము ఆయావర్గాలకు ప్రామిస్ చేసిన విధంగా, తప్పకుండావాళ్ల రిజర్వేషన్స్‌ని వారం రోజుల్లో పెంచుతామని మనవి చేస్తున్నాను.

గిరిజనులు, మైనారిటీల్లో ఉన్న బిసివాళ్లకి, బిసీ(ఇ) లుగా ఉన్న మన రాష్ట్రంలో ఉన్న వాళ్లకి, ఇంతకు ముందే ఆవిధంగా క్లాసిఫై చేయడం జరిగింది. వారికి దూదేకుల క్రింద 1 శాతం, ఈబిసిల క్రింద 4 శాతం మొత్తంగా 5 శాతం రిజర్వేషన్ ఉన్నదానిని భవిష్యత్‌లో కమిషన్ రిపోర్ట్ ప్రకారం దానిని మరో ఐదారు శాతం పెంచే ప్రయత్నం చేస్తాము. ఆ నివేదికలు తయరౌతున్నాయి. తమరి యెుక్క ఆదేశాలాకనుగుణంగా ప్రత్యేక శాసనసభ సమావేశం పిలిచి, ఈ సెషన్ లోనే రిజర్వేషన్స్‌ని అమలు చేస్తామని చెప్పిన మాటకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ సెషన్‌ను ప్రోరోగ్ చేయకుండా, డెఫినెట్‌గా వారం రోజుల్లో ప్రత్యేకమైన చర్చ జరిపి ఎవరెవరికి ఏమైన అభ్యంతరాలుంటే వాటిని నివృత్తి చేస్తాము. మిగతా వర్గాలకు, బిసి వర్గాలకు, ఎస్సీలకు ఒక్క శాతం రిజర్వేషన్ పెరగాలనే డిమాండ్ ఉంది, కావున మిగతా వర్గాల రిజర్వేషన్లను పెంచే విషయంలోనూ భవిష్యత్ తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

అనేక సందర్భాలో దేశంలో కంపోజిషన్స్ భిన్నంగా ఉన్నాయి. జార్ఖండ్ రాష్ట్రంలో 65 శాతం ట్రైబల్ పాపులేషన్ ఉంది, సుప్రీం కోర్టు నిబంధన 50 శాతంగా ఉంది, ఆ రిబ్బన్ జరుగుతోంది. మన రాష్ట్రానికి వస్తే 90 శాతం వీకర్ సెక్షన్స్ స్టేట్, కావున ఆ 50 శాతం నిబంధన మనకి ఎట్టిపరిస్థితుల్లోనూ సరిపడదు. తమిళనాడు అదే కంపోజిషన్‌లో ఉంటే వారు చేసుకున్నారు, ఆపద్ధతి అక్కడ జరుగుతోంది. తమిళనాడులో ఆవిధంగా జరుగుతున్నందున Because I want to place it on record, గౌరవ సభ్యులందరికి తెలియాలని చెబుతున్నాను. తమిళనాడు రాష్ట్రానికి ఒక రకమైన చట్టం అమలు జరుగుతూ, తెలంగాణకు లేదా మరో రాష్ట్రానికి మరో రకమైన చట్టం అమలు జరగడమనేది ధర్మం కాదు. 69 శాతం రిజర్వేషన్స్ తమిళనాడులో అమలు జరుగుతున్నందున సిమిలర్ లైన్స్‌లో చేస్తామని మేము ఎన్నికల్లో మా మేనిఫెస్టోలోనూ అదే చెప్పాము. తమిళనాడులో అమలౌతున్న పద్ధతిలోనే మాకూ రిజర్వేషన్స్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వాన్ని మరియు సుప్రీం కోర్టువారిని ఇద్దరిని అడగడానికే ఇక్కడ పాస్ చేసుకున్న తరువాత, తీసుకొని పోతామని చెబుతున్న దానికి అనుగుణంగానే చేస్తున్నాము, కానీ భిన్నంగా పోవడం లేదు.

కృష్ణయ్య గారూ, బిసి కార్పొరేషన్‌కి అసలు డబ్బులు ఇవ్వలేదనేది కాదు, అక్కడ ఒక పెసలు బాటు ఉంది, ఆర్థిక శాఖమంత్రి గారు బి.సి. శాసన సభ్యులందరితో మాట్లాడుతారు. అదే విధంగా అసెంబ్లీ శాసన సభ బి.సీ. కమిటి ఆధ్వర్యంలోనూ మీ అందరితోనూ వారు చర్చ చేస్తారు, ఎవరిని నెగ్లెక్ట్ చేయాలనే ఉద్దేశం మాకు లేదు.

మన ఎకనామిక్ బాయెస్సీ చాలా బాగుందని తెలిసిన తరువాత ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఖచ్చితంగా దానిని ముందుకు తీసుకుపోతామని మనవి చేస్తున్నాను. అన్ని ఫెడరేషన్స్‌కి డబ్బులు కేటాయిస్తారు, ప్రతి వృత్తి పని వారికి, అందరికి తప్పకుండా కేటాయించడాన్ని ఈ సంవత్సరమే మీరు చూస్తారు. టూకీగా ఇప్పుడు డబ్బులు పెట్టుకున్నారు. ఎవరికి ఏమి చేయాలనేది, ఆ సామాజిక వర్గం వారినే పిలిచి, సవివరంగా వారితోచర్చలు జరిపి, వారు కోరుకునే పద్ధతిలో చేస్తాము. సెక్రటేరియట్‌లో రూపకల్పన చేయకుండా వారిని పిలిచి గ్రౌండ్‌లో వారేమి కోరుతున్నారు, వాస్తవంగా వారికి ఏ సహాయం చేస్తే వారు లబ్ధి పొందుతారనే ఉద్దేశంతో ఆ వెయ్యి కోట్లను ఎమ్‌బిసి కార్పొరేషన్‌కి కేటాయించుకోవడం జరిగింది, బిసి కార్పొరేషన్‌కి డబ్బులు ఉన్నాయి.

**1.00 మ.** గొర్రెలు బాగానే ఇచ్చారు కానీ, పశు క్రాంతి పథకం క్రింద బర్రెలు కూడా ఇవ్వమని సభ్యులు కృష్ణయ్య గారు అడిగారు. మొత్తం సభ్యులు పెట్టిన డిమాండ్‌ల ప్రకారం మరో లక్ష కోట్ల రూపాయలు కావాలి. మేము ఉన్నప్పుడు చేసిన దాని కంటే డబుల్ అప్పులు అయిపోతున్నాయి, ఇది కరెక్ట్ కాదు, ఇంత స్పీడ్‌గా అప్పులు పెంచితే ఎలా, మీరు అప్పులు ఎక్కువ చేశారని సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అన్నారు. అదీ జరగాలి, ఇదీ జరగాలి అంటే జరిగే పని కాదు. ఇంకొక విషయం కూడా నేను చెప్పదలచుకున్నాను. ఎకనామిక్స్‌లో ట్రెండ్స్, డైమెన్షన్స్, అవగాహన చేసుకునే పద్ధతులు కూడా మారతాయి. ప్రపంచం ఎటు పోతుందో మనం కూడా అటే పోతాము. ఈ అప్పులకు సంబంధించి 30 నుండి 40 ఏళ్ల క్రిందటి వాదన ఇది. అప్పటికీ ఇప్పటికీ పొంతనా లేదు, పోలికా లేదని గతంలో చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. మన ఊహకు కూడా అందని విధంగా పరిస్థితులు మారిపోయాయి. డబ్బు విలువలు మారిపోయాయి, అవసరాలు పెరిగిపోయాయి, జనాభా పెరిగిపోయింది. కాబట్టి, అనేక విషయాలను అనుసరించి మార్పులు జరుగుతూ ఉంటాయి. శాసన సభ రికార్డ్‌లో ఉండాలని నేను మళ్లీ చెప్తున్నాను. ఇప్పుడు ఉన్న వాళ్లు ఎలా అర్థం చేసుకున్నా భవిష్యత్తులో ఉన్న వాళ్లకు పనికి వస్తుందని పరిపూర్ణమైన అవగాహనతో చెప్తున్నాను. సగటు మధ్యతరగతి

కుటుంబం తీసుకునే అప్పు వేరు, ప్రభుత్వాలు తీసుకునే అప్పులు వేరు. ఈరోజు ప్రపంచంలో అత్యంత ధనిక దేశం మరియు అత్యంత ఎక్కువ అప్పులు కలిగిన దేశం కూడా అమెరికానే. వాళ్లు మన కన్నా తెలివి గల వాళ్లు తప్ప తెలివి తక్కువ వాళ్లు కాదు.

ఆర్థిక రంగంలో ప్రపంచాన్ని శాసించే ప్రతి దేశం కూడా అప్పు లభించే స్థితి ఉంటే తెచ్చి ఖర్చు పెట్టకపోతేనే క్రైమ్ అవుతుంది. ఒక కుటుంబంగా లగ్జరీకి పోతే ఇబ్బంది అవుతుంది కానీ, ప్రగతిని, ప్రజల అభివృద్ధిని కోరి ఒక రూపాయి ఖర్చు పెడితే నాలుగు రూపాయలు వచ్చే స్కీములకు పెట్టగలిగీ పెట్టకపోతే అది తప్పు అవుతుంది. ఇంతకు ముందు సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని ఇంటరప్ట్ చేసి నేను చెప్పాను. మళ్లీ కూడా చెప్తున్నాను. అప్పులు తీసుకోవడమే కాకుండా ఆఫ్ లోడ్ కూడా చేస్తాము. అప్పులను తీరుస్తాము కూడా. మనకు ఇప్పుడు ఆ రికార్డు ఉంది. మనం ఎప్పుడూ అప్పులు చెల్లించిన తరువాత మిగిలింది మాత్రమే మనం ఖర్చు పెట్టుకుంటాము. ఈ సంవత్సరమే ఆర్థిక మంత్రి గారు ప్రతిపాదించిన బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల అప్పులు మన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోంది. మీరేదో 70వేల కోట్ల రూపాయల అప్పు చేశారని చెప్తున్నారు. దానికి ఈ 20వేల కోట్ల రూపాయలను తిరిగి చెల్లిస్తున్నాము. ఆ విషయం కూడా చెప్తే బాగుంటుంది. వారికి హుందాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

10 బిలియన్ యూనిట్ల కరెంట్ ఎక్కువ ఉన్నదని, ఇ.ఆర్.సి. దగ్గర విద్యుత్తు సంస్థలు ఫైల్ చేశాయని సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. అప్పుడు మేము పెడితేనే కరెంట్ వచ్చిందని ఒక్కో సందర్భంలో పెద్దలు జానా రెడ్డి గారు అంటారు. కరెంట్ అంతా చెయ్యి ఊపగానే వచ్చినట్టు, దీని వెనుక ఏమీ కృషి లేనట్టూ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ వాళ్లు కూడా కరెంట్ గురించి మాట్లాడితే, ఆ విషయం గురించి బయట ప్రజలు అర్థం చేసుకుంటారు. వారు మాట్లాడింది విన్నారు. మేము మాట్లాడింది కూడా వింటున్నారు. పారిశ్రామిక వేత్తల ధర్నాలు, సబ్ స్టేషన్ల ఫైరింగులు, లాఠీ చార్జ్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు టపాకాయల్లాగా పేలిపోవడం, ఎండిన పొలాల వల్ల రైతుల ఆత్మ హత్యలు ఇవన్నీ పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగినవి. ఇప్పుడు కరెంట్ వస్తే దన్‌మని ఆకాశం నుండి ఊడి పడ్డదని అనుకుంటున్నారు. విద్యుత్తు రంగం ఈ విధంగా ఉండడం కోసం అహో రాత్రాలు పని చేసిన అధికారులను నేను అభినందిస్తున్నాను. మన దగ్గర 54మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఖర్చు చేస్తున్నాము. ఇది ఏ విధంగా ఉంటుందంటే డిమాండ్, షెడ్యూలింగ్, యూజింగ్ అని ఉంటుంది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చే నాటికి ఇక్కడ ఉన్నది అతి భయంకరమైన సన్నివేశం. మేము అప్పుడే కొత్తగా వచ్చాము. ఒక ప్రక్క ఆంధ్ర రాష్ట్రం వాళ్లు విద్యుత్తును ఇవ్వకపోగా, తెలుగు దేశం పార్టీ వాళ్లు అక్కడ కూర్చుని పెద్ద అరుపులు, నినాదాలు చేస్తూ, వాళ్లు చేసిన తప్పుకు మేమేదో క్లైమ్ చేసినట్లు చేశారు. ఆ సీన్లు ఇదే సభలో చూశాము. ఆ సంఘటనలు గమనించి ఏం చేయగలుగుతాము? చేయగలుగుతామా లేదా అని ఆలోచించాము. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సభల్లో నేను తిరుగుతున్నప్పుడు 107 సభలలో to be precarious అని చెప్పాను. కరెంట్ విషయంలో నేను కాదు నా తాత ఉన్నా ఏమీ చేయలేడు. ఆ వ్యవస్థ ధ్వంసమై ఉన్నది.

మేము ప్రభుత్వంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల వరకు మేమేమీ చేయలేము. కరెంట్ విషయంలో మమ్మల్ని నిందించవద్దు అని ప్రజలకు నేను అప్పీలు చేశాను. కరెంట్ మనం ఇవ్వగలిగీ ఇవ్వడంలేదా, ఏమి పరిస్థితి అని విద్యుత్తు అధికారులతో మాట్లాడినప్పుడు వారు చెప్పింది ఏమంటే, తప్పకుండా చేయగలుగుతాము. కానీ ఎక్స్‌ట్రా మైల్ పోవాల్సి ఉంటుందని వారు చెప్పారు. ప్రజలకు మించింది ఇంకొకటి లేదు తప్పకుండా ఎక్స్‌ట్రా మైల్ పోదామని చెప్పాను. ఎక్కువ పవర్ ఎందుకు పెడతాము? మనకు అవసరమయ్యే లెక్క ప్రకారం ఏ విధంగా ఉంటుందంటే నేను రోజు నా ఐపాడ్‌లో గాని, ల్యాప్‌టాప్‌లో గాని ఇంట్లో ఉన్నప్పుడు చూస్తూ ఉంటాను. ఎంత ఫ్లక్చువేషన్ ఉంటుందంటే, మేజర్ ఛాలెంజ్ హైదరాబాదులోని ఎస్.పి.డి.సి.ఎల్ ద్వారా ఉంటుంది. ఇక్కడ రంగారెడ్డి, మెదక్ హైదరాబాద్ సిటీ ఒక్కటే 2000 నుంచి 2500 మెగా వాట్ల వరకూ పోతుంది. హైదరాబాదులో టెంపరేచర్ పెరిగిన కొద్దీ ఇంకా పెరిగిపోతుంది. ఇది లోబీపీ, హైబీపీలాగా ఉంటుంది. సడన్‌గా డౌన్ చేయలేము. ఆ విధంగా చేస్తే గ్రిడ్ కొలాప్స్ అవుతుంది. యాక్చువల్ పవర్ కంటే ఎక్కువ షెడ్యూల్ చేస్తాము. పరిశ్రమకు కాంట్రాక్టులు రావాలి. రైతులకు విశ్వాసం రావాలి. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. ఐ.టి పరిశ్రమ వాళ్లు మన రాష్ట్రం విడిచిపెట్టి పోవద్దు, ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి అయినా సరే డిమాండ్ కంటే తగ్గి షెడ్యూల్ పవర్ యాక్చువల్ కంటే ఎక్కువ షెడ్యూల్ చేస్తాము. ఎన్.టి.పి.సి. గం.5.30నిమిషాల సమయంలో 2000 మెగావాట్లు పోయింది. గం.6.00లకు అగ్రికల్చర్ షెడ్యూల్ మారుతుంది కాబట్టి, ఒక పావుగంట, ఇరవై నిమిషాల్లోనే 1500 మెగావాట్లకు వచ్చింది. అంటే ఇంచుమించు వెయ్యి

మెగావాట్లు డబుల్ అయిపోయింది. సడన్‌గా కరెంట్ డౌన్ అయితే గ్రిడ్ కొలాప్స్ అవుతుంది.

ఆ విధంగా కాకుండా అటువంటి వెసులుబాటు రైతులకు, పారిశ్రామిక వేత్తలకు, పరీక్షల సమయంలో విద్యార్థులకు, ఇతరత్రా కరెంట్‌వాడుకునే ప్రజలకు ఆ భయంకరమైన కాళరాత్రులు రావద్దని ఎక్స్‌ట్రా మైల్‌పోయి పది రూపాయలు ఎక్కువైనా ఖర్చు పెట్టి విజయం సాధించాము. దాని వెనుక చాలా పెద్ద పరిశ్రమ ఉంది. అది మా జమానాలో పెడితే వచ్చింది, మీ జమానాలో పెడితే వచ్చింది అనడం కాదు. ఈ రెండున్నర సంవత్సరాల్లో కరెంట్ ఈ స్థితికి రావడానికి పెట్టిన ఖర్చు రూ.12,136కోట్లు. 33/11 కె.వి.బి. సబ్ స్టేషన్లు 533 యాడ్ చేయడం జరిగింది. 132/33 కె.వి. సబ్ స్టేషన్లు 38 యాడ్ చేయడం జరిగింది. 220 కె.వి. సబ్ స్టేషన్లు 22 కొత్తవి యాడ్ చేయడం జరిగింది. 400 కె.వి. సబ్‌స్టేషన్లు కొత్తవి 2 యాడ్ చేయడం జరిగింది. సబ్‌స్టేషన్లలో ఉండే పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కాంగ్రెస్ కాలంలో చాలా చాలా నిర్లక్ష్యం చేశారు. అందువల్ల చాలా తీవ్రమైన అంధకారంతో ఇబ్బందులను రాష్ట్రం ఎదుర్కొన్నది.

**1.10 ము.** జరిగిన చరిత్ర ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ రాష్ట్రం పది సంవత్సరాల కాలంలో 844 power transformers ను ఏర్పాటు చేస్తే, టిఆర్ఎస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో 1267 power transformersని ఏర్పాటు చేయడం జరిగింది. ఇది అఫిషియల్ రికార్డు. ఈ విషయాలు ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా తీసుకోవచ్చు, బాధ్యతగా చూడవచ్చు. అదేవిధంగా enhancement of the power transformers అంటే, 3 మెగావాట్స్ ఉంటే 5 మెగవాట్లు, 5 మెగావాట్లు ఉంటే 8 మెగావాట్లుగా enhance చేయాల్సిన అవసరం ఉంటాయి. అంటే, disproportionateగా ఉన్న power distribution°, proportionate గా చేయాలంటే ఇవి మార్చాలి, అదే విధంగా డైనమిక్‌గా పని చేయాల్సిన అవసరం ఉంటుంది. మీ కాలంలో ఆ పని చేయలేదనేందుకు ఉదాహరణ ఏమంటే, కాంగ్రెస్ ప్రభుత్వ పది సంవత్సరాల సమయంలో 559 enhance చేస్తే, మీ సమయంలో పావుల వంతు భాగంలో, ప్రస్తుతం రెండున్నర సంవత్సరాల కాలంలో 720 power transformersని enhance చేశాము.

అదేవిధంగా రైతులు వాడే distribution transformersని 1,13,000 సరఫరా చేశాము. Agriculture connections పది సంవత్సరాల కాలంలో 5లక్షల,18వేలు మీరిస్తే, రెండున్నర సంవత్సరాల్లో 2 లక్షల,80 వేల కనెక్షన్లను మేము ఇచ్చాము. దానిని ఫ్రీజ్‌చేయలేదు, అదేవిధంగా కరెంటును ఇస్తున్నామని ఊరుకోకుండా మీరిచ్చిన దానికంటే కనెక్షన్లను డబుల్ ఇస్తూ వెళుతున్నాము. గత సంవత్సరాల కాలంలో మొత్తం 80,000 కిలోమీటర్ల circuit lines ఉండగా, కేవలం రెండున్నర సంవత్సరాల్లో అన్ని రకాల power circuit linesని 32,000 కిలోమీటర్ల లైన్‌ను కలిపాము. ఇవేవి ఉత్తిగా తమాషాగా రాలేదు. మీ ప్రభుత్వ పాలనలో మీరు చేసిన అంధకారాన్ని పోగొట్టి, ఈరోజు అద్భుతమైన పరిశ్రమను చేయడం ద్వారా, కష్టం చేయడం ద్వారా, చిత్తశుద్ధితో పనులను చేసినందున, వీటన్నిటినీ కలిపితే పవర్ ఈ స్థితికి వచ్చింది. మళ్లీ రాష్ట్రానికి ఎట్టి పరిస్థితుల్లో చెడ్డ పేరు రావద్దని, ప్రొగ్రెసీవ్ స్టేట్ అనే పేరు రావాలన్న విధంగా, మంచిగా ముందుకు పోతున్నామనే మాట రావాలని పనులను చేయడం జరిగింది. ప్రజలే అన్ని విషయాలను అంటే, మేము తప్పు చేస్తున్నామా, ఒప్పు చేస్తున్నామా, మంచి చేశామా, ఏమి చేశామనేది వారే నిర్ణయిస్తారు, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

అదేవిధంగా పద్దులపై మాట్లాడినప్పుడు సభ్యులు ఏమి మాట్లాడారో వాటినే మరల మాట్లాడారు. కొత్తగా మంచి సలహాలు చెబుతారని ఆశించినప్పటికీ, కొత్తగా ఏమి చెప్పలేదు. చెప్పిన కథలే మరల చెప్పడం జరుగుతున్నది. బి.జే.పి మరియు కాంగ్రెస్ పార్టీలు ఒక విషయాన్ని కామన్‌గా చెప్పారు. ఒక విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం సమైక్యాంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉన్నప్పుడు, అనేక ఇబ్బందులు పడ్డాము. ఆ రోజే నేను బొంబాయి, దుబాయి, బొగ్గుబాయి బ్రతుకులు అయ్యాయని ఉపన్యాసాల్లో చెప్పాను. ఉపాధి పోయింది, రైతుల ఆత్మహత్యలు పెరిగాయి, కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు, నీళ్లు లేవు, అడవుల నరికివేత వల్ల హరితం దెబ్బ తినడం వల్ల భయంకరమైన కరవును, తట్టుకోలేక తెలంగాణ ప్రజలు కాకావికలమైపోయి సొంత రాష్ట్రం వస్తే బాగుపడుతామని రాష్ట్రం కోసం కొట్లాడారు. భగవంతుడి దయ. చాలా మంది ప్రయత్నం చేసినప్పటికీ రాలేదు, కానీ టి.ఆర్.ఎస్., ప్రయత్నం, తదనంతరం అందరం కలిసికట్టుగా పోరాడినందున తెలంగాణ రాష్ట్రం సిద్ధించి బయట పడ్డాము. బయటపడ్డ రాష్ట్రం ఏమి చేయాలంటే, ప్రాధాన్యాలను గుర్తించాలి. Yes! We have identified the power crisis as our first priority and we could successfully address it. ఖచ్చితంగా పవర్‌ని టాప్ ప్రియారిటీలో తీసుకున్నాము, దానిని అడ్రస్ చేశాము. దాని తరువాత, నెలకొని ఉన్న పేదరికాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నాము. అదే విధంగా సంక్షేమంలో భారతదేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఉన్నామనే వాటికి, గణంకాలు, ఖర్చులు, లెక్కలు అన్నీ ఉన్నాయి.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

60 సంవత్సరాల కాలంలో బీడి కార్మికులనే వారున్నారనీ, వారిని ఆదుకోవాలని, వారికి భృతి కల్పించాలని ఏ ప్రభుత్వం ఆలోచించలేదు. కానీ, మా ప్రభుత్వం ఆలోచన చేసి 3లక్షల,70వేల మందికి భృతి ఇస్తున్నాము. ఈ విషయంలో ఒక చిన్న అనామోలి జరిగింది. బీడి కార్మికులకు భృతి ఇస్తామని చెప్పాము, కానీ, ఇందులో criteria ను ఏమి పెట్టుకున్నామంటే, రూ.200 నుంచి ఐదు రెట్లు దీనిని పెంచాము. కానీ ఒక ఇంట్లో ఒక లబ్ధిదారుడికి భృతి చెల్లిస్తే, మరొకరికి చెల్లించకూడదని గతంలో అనుకున్నాము. కానీ, ఈ విధంగా పెట్టుకున్నందున, బీడి కార్మికులు వాళ్ల ఇంట్లోని ముసలమ్మకు వస్తే, తనకు భృతి రావడం లేదని బాధపడుతున్నారు. ఈ విషయాలపై లెక్కలను చూసి, ప్రావిడెంట్ ఫండ్ కార్డ్ ఉన్న బీడి కార్మికులు, మేము ఇస్తున్న 3.70 లక్షల మంది పోనూ, ఇంకా 81,000 మంది, అంటే వారి ఇంట్లో డూప్లికేషన్ మూలనా, వాళ్ల ఇంట్లో వాళ్ల అత్తకో, మామకో రావడం మూలానా, కార్డు ఉన్న బీడి కార్మికులకు పెన్షన్ రావడం లేదు. కనుక ఆ 81,000 మందిని బీడి కార్మికుల కేటగిరీ క్రింద భావిస్తూ, నెలకు రూ.వెయ్యి చొప్పున పింఛను, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఇస్తామని సంతోషంగా మనవి చేస్తున్నాను.

గతంలో ఒంటరి మహిళల గురించి, పిల్లలకు సన్నబియ్యం అన్నం పెట్టడం గురించి ఎవరూ ఆలోచించలేదు. సంక్షేమం అంటే నేల విడిచి సాము చేయడం కాదు. మేము హాస్టళ్లలో సన్న బియ్యం భోజనం ఎందుకు పెడుతున్నామంటే, భవిష్యత్‌లో తెలంగాణ పిల్లలు బలంగా కావాలంటే, వారు బలవర్ధక ఆహారం తినాలి. ఆ ఉద్దేశంతోనే మెస్ చార్జీలను కూడా పెంచి ఆ రకంగా ముందుకు వెళుతున్నాము. కేరళ ముఖ్యమంత్రి గారు, కొత్త రాష్ట్రమైన మీరు మాకన్నా అధికంగా సంక్షేమ కార్యక్రమాల్ని చేస్తున్నందుకు, స్వయంగా అభినందనలు తెలియజేశారు. చాలా మంది కూడా ఈ రాష్ట్రాన్ని అభినందిస్తున్నారు.

గతంలో పెళ్లి విషయంలో ఎవరు ఆలోచించలేదు. అదేవిధంగా పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్ల ఇంట్లో ఉంటే తల్లిదండ్రుల గుండెలపై కుంపటి, అనే దానిని తెలుగు నవలల్లో, కథల్లో, చదువుతాము, మాట్లాడతాము. అందులో మరీ పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఇ-బీసిల్లోని పేదలకు, ఆడపిల్ల పెండ్లి చేయడమనేది చాలా పెద్ద సమస్య. ఆడపిల్లలు పుట్టగానే చంపేయడాన్ని, అమ్మడాన్ని మనం చూస్తున్నాము. కనుక అటువంటి బాధలు పోవాలని, ఇబ్బందులు ఉండకూడదని, కళ్యాణలక్ష్మి పథకాన్ని తెచ్చాము. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిగా అవగాహనకు వచ్చిన తరువాత దానిని రూ.75,000కు పెంచాము. రాష్ట్రంలో 90 శాతం పేదలు ఉన్నందున, వాళ్ల బాధలు నివృత్తి కావాలని, we are distributing the wealth to the poor. ఈరోజు ఆ సంపదను పంచుతున్నాము.

గతంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం చేశాము. మేము చేసిన పనులు కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల మిత్రులకు కనబడటం లేదు. 17,000 కోట్ల రూపాయల రైతు రుణాలను మేము విజయవంతంగా మాఫీ చేశామనేది వాస్తవం కాదా, పంట రుణాలతోబాటు, మరో రూ.4,000 కోట్లు ఇళ్ల రుణాలను మాఫీ చేశాము. 21,000 కోట్ల రూపాయలు పేద బక్క రైతుల, బడుగుల, ఇళ్ల లోన్లను మాఫీ చేసినందుకు, వారందరూ హర్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారు చిన్న ఉద్యోగుల పుణ్యం కట్టుకున్నారు, మీ కాలమంతా పెంచి పోషించారు. ఎక్కడ చూసినా కాంట్రాక్టు టీచరు, కాంట్రాక్ట్ డాక్టర్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లు మొత్తం బ్రతుకంతా కాంట్రాక్ట్ పద్ధతే చేశారు. ఈ విధానానికి తెలుగుదేశం ప్రభుత్వం సృష్టికర్త. దాన్ని యథాలాపంగా మీరు పెంచిపోషించారు. కనుక వారు అర్ధాకలితో పనిచేయకూడదని, అవకాశం ఉన్నంత మేరకు చిన్న ఉద్యోగస్థులు ఎంత మంది ఉన్నారో వారందరికీ అంగన్‌వాడి, వీఆర్ఎ, ఐకెపి, విఎఒ, ఔట్‌సోర్సింగ్ వాళ్లకి వేతనాలు పెంచాము. కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేసే విధంగా, భగవంతుడు మాకు ఎంత శక్తి ఇచ్చాడో, అంతా ప్రయత్నం చేస్తున్నాము.

అదేవిధంగా కేజీ టు పీజీ విద్య నా డ్రీమ్ ప్రాజెక్ట్. Definitely, it is my scheme because the scheme is conceived by me only. కేజీ టు పీజీ పెట్టమని, పెట్టించిందే నేను, బరువు ఎత్తుకుంటే కానీ మోత తెలియదని నేనే పెట్టించాను. భారతదేశంలో ఎక్కడా లేని విద్యావిధానం ఇక్కడ రావాలని మేము కోరుకుంటున్నాము. ఎక్కడ మొదలు పెట్టి, ఏ దశకు చేరుకోవాలనే విషయం ఎలా ఉందంటే-- కొంతమంది మిత్రులు మాట్లాడితే హాస్యాస్పదంగా ఉంటుంది, సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కే.జి. ఏంటి పి.జి.అనే మాట అన్నారు. వారికి చెబుతున్నదేమంటే, ఒక మొక్క నాటితే, సంవత్సరానికి ఒక్క ఫీటు పెరిగితే మొక్క అవుతుంది. అలా కాకుండా 14 ఫీట్లు పెరిగితే అది రాక్షసి అవుతుంది.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**1.20 మ.** I am explaining the policy of the Government. Kindly bear with me.

(Interruptions from Sri N. Uttam kumar Reddy)

మిస్టర్ స్పీకర్:- తర్వాత క్లారిఫికేషన్‌లో మీరు అడగండి సమాధానం చెబుతారు.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** వారు మాట్లాడుతున్నప్పుడు మేము డిస్టర్బ్ చేయలేదు కదా? మీరెందుకు ఇంత ఉలిక్కి పడుతున్నారు. వినండి. మేము డిస్టర్బ్ చేయలేదు. ఒకటింపావు గంట ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు వరుస బెట్టి మాట్లాడితే, నేను ఒకసారి లేచి ఫిగర్స్ చెప్పాను. ఆర్థికమంత్రిగారు పౌల్ట్రీ రంగం విషయం గురించి చెప్పారు. అంతకు మించి మేము అసలు వాళ్ల స్పీచ్‌ను డిస్టర్బ్ చేయలేదు. లక్ష్మణ్‌గారు మాట్లాడారు. మేము ఏమి డిస్టర్బ్ చేయలేదు. మేము చెబితే మీరు ఎందుకు వినరు. కేజీ టు పీజీ విద్య తప్పకుండా తెస్తాము. అందులో అనుమానం ఎందుకండీ? వంద శాతం తెస్తాము. We have made a good beginning. కాంక్రీటు బిగినింగ్ చేశాము. మేము ప్రభుత్వంలోకి వచ్చే నాటికి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగం సరాసరి 50 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. ఆ ప్రైవేటు స్కూల్స్ తామరతంపరగా పుట్టక రావడానికి, గవర్నమెంట్ స్కూళ్లలోని విద్యార్థులకు సమానంగా, దానికంటే ఎక్కువనే విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలో చదవడానికి ఎవరు బాధ్యులు. ఎవరి పరిపాలన బాధ్యత వహించాలి. మేము 2014లో వచ్చాము. అంతకు ముందు మీరు బాగా వెలుగులు విరిసేటట్లు చేసినట్లు, అక్కడ డైమెన్షన్ ఏమైంది, ప్రైవేటు స్కూళ్లలో ఆల్‌మోస్ట్ ప్రభుత్వ టీచర్ల ఉన్నంత మంది టీచర్లు బ్రతుకుతున్నారు.

గ్రాడ్యుయేట్స్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా, వాళ్ల దగ్గర డబ్బులు లేకపోతే అప్పులు తెచ్చుకొని ప్రైవేటు పాఠశాలలను నడుపుతున్నారు. వాళ్లు కూడా మా దగ్గరకు వచ్చారు. మమ్మల్ని అప్రోచ్ అయ్యారు. సార్ మీరు సడన్‌గా ఈ పాఠశాలలను పెట్టేస్తే ఎలా? అంటే మేము సడన్‌గా పెట్టము బాబు. ఇది సడన్‌గా పెట్టేది కాదు. భవిష్యత్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూ పోతే ఎస్‌సి, బిసి, ఎస్‌టి, మైనారిటీ నిరుపేదలు ఎవరైతే ఉన్నారో, అక్కడ నుంచి ప్రారంభించుకొని పోతుంటే a point will come, where the things will get balanced. ఇది ఒక పెద్దమెస్‌లాగ ఉంది. కాబట్టి సడన్‌గా స్విచ్ ఆన్ చేసి, స్విచ్ ఆఫ్ చేస్తే పోయేది కాదు. గ్రాడ్యువల్‌గా ఒక క్రమపద్ధతిలో బాధ్యతగా బ్యాలెన్స్‌గా తీసుకొని పోవాలి. వాళ్లు కూడా బ్రతకాలి. ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్నాము. అది కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు కరెక్ట్ ఫిగర్ చెప్పలేదు. 2000వేల కోట్లు అంటారు. మూడు వేల కోట్లు పెట్టాము. 19000ఫిగర్ ఒకటే తీసుకొని చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. 3100కోట్లు పెట్టారు. విమర్శ చేయదలచుకుంటే చేయవచ్చు. కానీ, దాన్ని పూర్తి స్థాయి లోతుల్లోకి పోయి పూర్తి అధ్యయనం చేసి బాధ్యతాయుతమైన విమర్శ తమరు చేస్తే స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

In respect of KG-PG, we have made a humble beginning with Minority Schools, Scheduled Caste, Scheduled Tribe and Backward Classes Schools. Definitely, there are different channels. చరిత్రలో లేనన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ మనం పెట్టాము. ఇప్పుడు పీజి సంగతేంటి? ఇప్పుడు పిజి కాలేజీలన్నీ ఎందుకు ఉన్నాయి. Professional course, ఇంజనీరింగ్ కాలేజీలన్ని ఎందుకున్నాయండి? ఇంటర్మీడియట్ తర్వాత, సిబిఎస్సీ అనుకుంటే 12వ తరగతి తర్వాత తప్పకుండా డిఫరెంట్ ఛానల్స్ ఉన్నాయి. ఆల్‌రెడీ నెలకొల్పబడ్డ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. అవి తమరి హయాంలో ఇచ్చినటువంటి పర్మిషన్లే. ఆల్‌రెడీ పిజీ కాలేజీలు చాలా ఉన్నాయి. అవి తమరు ఇచ్చిన పర్మిషన్లే. వాటన్నింటిని బ్యాలెన్స్ చేయవద్దా. యూనివర్శిటీలు ఉన్నాయి. వాటికి టై అప్ చేసుకోవద్దా? అక్కడ పని చేసే ఉద్యోగులను ఎక్కడికి పంపిస్తాము, అక్కడ పని చేసే యూనివర్శిటీలను మూసివేస్తామా? కేజి టు పీజిలో ఒక బిగినింగ్ జరిగి పది సంవత్సరాల కాలం గడిచేటప్పటికి అభివృద్ధి అనేది జరుగుతుంది.

కేజి సంగతేంది. అంగన్‌వాడి స్కూల్స్ సంగతేంటి? గ్రామాల్లో ఉన్న ప్రైమరీ స్కూళ్లసంగతేమిటి? వాటిని కొద్దిగా మెరుగుపరుస్తారు. ప్లే స్కూళ్లల్లో పిల్లలకు, చదువు అలవాటు చేయడానికి ఏబిసిడిలు ఏ విధంగా చెబుతాము. రాబోయే రోజుల్లో అంగన్‌వాడీలను మన గ్రామాల్లో ఉన్న ప్రైమరీ స్కూళ్లకు మారుస్తారు. విద్యార్థి రెసిడెన్షియల్ స్కూల్‌కి రావాలంటే ఏ తరగతి నుంచి రావాలి. వాళ్లు హోం సిక్ కావద్దంటే ఖచ్చితంగా 5వ తరగతి పైబడి 8 సంవత్సరాలు దాటిన వారే రావల్సి ఉంటుంది. చిన్న పిల్లలను తెచ్చి హాస్టళ్లలో పెట్టలేము. వాళ్ల ఆరోగ్య సమస్యలు ఉంటాయి. హోమ్ సిక్ అవుతారు. ఇవన్నీ ఇబ్బందులు ఉంటాయి. దాని కోసం సైకాలజిస్టులను అందరిని పిలిచి మాట్లాడాము. ఊరికే చేయలేదు. కాబట్టి we have made a beginning as far as KG-PG education is concerned. It takes time. దాన్ని ఇంకింత మెరుగు పరుస్తూ అందుబాటులో ఉన్న పిజి వ్యవస్థ ప్రైవేటు కావచ్చు, గవర్నమెంట్ కావచ్చు, అందుబాటులో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ అంగన్‌వాడీ వ్యవస్థ అక్కడ కూడా కొంత రీఫైన్ చేసి మొత్తం టాప్ టు బాటమ్ దాన్ని కన్సెక్ట్ చేసేటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది.

మూడేళ్లలో అంతా అయిపోతుందా, టైమ్ పడుతుంది. 5వ తరగతి మొదలుపెడితే 10 తరగతి పాస్ కావడానికి 5 సంవత్సరాలు

పడుతుంది. గ్రాడ్యువల్‌గా స్టెప్ బై స్టెప్ పోతే తప్ప ఇంకొటి కాదు. మేము పెట్టిన స్కూళ్లలో 24వేల మంది టీచర్లను రిక్రూట్ చేయబోతున్నాము. In the first year, we have made a beginning with recruitment of eight thousand and odd teachers. వచ్చే సంవత్సరం మళ్లీ 8000 మందిని రిక్రూట్‌మెంట్ చేస్తాము. ఆ పై సంవత్సరం మళ్లీ 8000 మందిని రిక్రూట్ చేస్తాము. ఒక పద్ధతిగా గ్రాడ్యువల్‌గా చేసుకుంటూ ముందుకు పోతాము. కృష్ణయ్యగారు మాట్లాడుతూ, బిల్డింగ్‌లు శాంక్షన్ చేయాలని కోరారు. ముందు మేము ఏమి చేస్తున్నాము. హైస్టాండర్డ్‌లో స్కూల్స్‌ను సెటప్ చేసి టీచర్లను రిక్రూట్ చేస్తున్నాము. తదనంతరం బిసి లకు ఎన్ని , మైనారిటీలకు ఎన్ని, సంవత్సరానికి ఎన్ని బిల్డింగులు కట్టాలనేది జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి ఉన్నాము. తప్పకుండా వాటిని కూడా కట్టడం మొదలు పెడుతాము. సిస్టమ్యాటిక్ మ్యానర్‌లో ఆ బిల్డింగులు కట్టుకొని ముందుకు పోతాము.

ఇప్పుడున్నటువంటి కొన్ని దురాచారాల వల్ల ఆడపిల్లలు సిటికి వచ్చి చదువుకుందామంటే వాళ్లకు హాస్టల్ వసతి లేదు. కొంత మంది దుర్మార్గులు రూమ్‌లు ఇవ్వడం లేదు. ఆ సిట్యూయేషన్ మా దృష్టికి వస్తే ఒక్కటే సంవత్సరంలో దాదాపు 30 రెసిడెన్షియల్ కాలేజీలు దళిత అమ్మాయిల కోసం మంజూరు చేశాము. వాళ్లు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ సంవత్సరం వచ్చే ఆర్థిక సంవత్సరం కలిసి ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒక కాలేజీని పెట్టండి ఇబ్బంది లేకుండా ఉంటుందని నేను కడియం శ్రీహరి గారికి చెప్పాను. ఆ దిశగా ముందుకు పోతున్నాము. ఫారెన్ పోయి చదువుకునే విద్యార్థులకు, 20లక్షలు స్కాలర్‌షిప్ ఇస్తారని వాళ్లు కల కూడా కని ఉండరు. తెలుగుదేశం, కాంగ్రెస్ ఏ పార్టీ వాళ్లు వాళ్లను పట్టించుకోలేదు. విద్యార్థుల దగ్గర డబ్బు ఉంటే పోయారు లేకుంటే లేదు. బ్యాంకు అప్పు దొరికితే పోయారు లేకుంటే లేదు. బిసి, ఇబిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ అందరికీ కూడా 20లక్షల రూపాయలు స్కాలర్‌షిప్ ఫారెన్‌కు పోవడానికి ఇస్తున్న మాట వాస్తవం కాదా. ఇది ప్రొగ్రెసివ్ స్టెప్ కాదా. ఏమి జరగలేదు. ఏమి చేయలేదు అంటే ఎలా?

సాదాబైనామాలు మీ ప్రభుత్వం నుంచే మాకు వచ్చాయి. మీరంతా చేసి ఉంటే మేము చేయాల్సిన అవసరం ఉండేది కాదు కదా. 12 లక్షల మంది రైతులకు సాదాబైనామా తీసుకొని ఒక్క రూపాయి కూడా వాళ్ల దగ్గర రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకోకుండా వాళ్లందరికి ఆర్ఓఆర్ చేయమని చెప్పాము. అది ప్రాసెస్‌లో ఉంది. 26, 27 శాతం అయినట్టు నాకు సమాచారం వచ్చింది. కొన్ని జిల్లాలల్లో చాలా ఫాస్ట్‌గా పనులు జరుగుతున్నాయి. అది కూడా పూర్తి చేస్తామని నేను మనవి చేస్తున్నాను. గతంలో పేదలు గుడిసెలు వేసుకుంటే బుల్‌డోజర్లు పోవాలి. క్రేన్లు పోవాలి. గడ్డపారలు పట్టుకొని పోవాలి. ఆ దుర్వ్యవస్థ ప్రజలకు ఉండవద్దని జి.ఓ.58 ద్వారా ఒక లక్ష ఇరవై అయిదు వేల మంది కుటుంబాలకు మేము సర్టిఫికేట్లు ఇయ్యలేదా. అది వాస్తవం కాదా. మేము మాట్లాడేది ప్రజలు వింటున్నారు. వీటన్నింటితోపాటు చాలా కార్యక్రమాలు చేశాము. ఎంత చెప్పినా వాళ్ల పద్ధతి అంతే ఉన్నది. నేను ఎక్కువ టైం కూడా తీసుకోదలచుకోలేదు. రెండు విషయాలు మాత్రం స్పష్టంగా చెబుతున్నాను.

కొన్ని శాశ్వత సమస్యలు తెలంగాణకు దూరం కావాలి. మంచి నీటి రంగంలో మంచి బోల్డ్ స్టెప్ వేశాము. దాన్ని యావత్ దేశం కొనియాడుతోంది. రాష్ట్రాలు కొనియాడుతున్నాయి. తెలంగాణను మోడల్‌గా తీసుకోమని చెప్పి, సాక్ష్యాత్తు ప్రధానమంత్రిగారు ఇతర రాష్ట్రాలు చీఫ్ సెక్రటరీల కాన్ఫరెన్స్‌లో చెప్పారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చెప్పారు. నీతి ఆయోగ్ సంస్థ చెప్పింది. అవసరమైతే జాతీయ స్థాయిలో పెట్టాలని చెప్పి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగారు తోమర్‌గారు చెప్పారు. Every body is appreciating us. కానీ, లక్ష్మణ్‌గారికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మాత్రం అవకతవకలు కనపడుతాయి. వాళ్లకున్న సమస్య ఏమంటే, ప్రభుత్వం చేస్తున్న అన్ని కార్యక్రమాలు సజావుగా పూర్తి అయితే, రాజకీయంగా వారికి దెబ్బపడుతుందని వారి అసలు బాధ. వచ్చిన ప్రభుత్వం పని చేయవద్దా, పనిచేయకూడదా, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టవద్దా, టెండర్లు పిలవద్దా. టెండర్లు ఆన్‌లైన్ ఉంటాయి. పారదర్శకంగా ఉంటాయి. ఎవరు పూర్తి చేస్తే వాళ్లకు టెండర్లు వస్తాయి. దానిలో ఏముంది. మీ ఉద్దేశం ఏమండీ, డిలే కావాలి. కాంగ్రెస్ పార్టీకి నేను చాలా సార్లు చెప్పాను. మళ్లీ కూడా చెబుతున్నాను. I want to place it on record.

కాంగ్రెస్ పార్టీ నాయకులే ఇరిగేషన్ ప్రాజెక్టులు అడ్డుకోవడానికి అనేక రూపాలల్లో పోయి కేసులు వేస్తున్న మాట వాస్తవం. ఇరిగేషన్ మినిస్టర్‌గారు లిస్ట్‌తో సహా చెప్పారు. రెండు సభల్లో చెప్పారు. దయచేసి నా ప్రార్థన ఒక్కటే. తెలంగాణ రాష్ట్రం కొత్తగా తెచ్చుకున్న రాష్ట్రం కరువుతో అల్లాడే రాష్ట్రం, నీళ్లు రావాలి. పాలుమూరు జిల్లాలో గతంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు కొంత మిగిలి ఉంటే పని పూర్తి చేసి, వెయ్యి నుంచి పన్నెండు వందల చెరువులు నింపాము. 5,6నియోజకవర్గాల్లో జనం సంతోషంగా ఉన్నారు. రివర్స్ మైగ్రేషన్

పరిస్థితి వస్తున్నది. ఆ రకమైన ప్రోగ్రెస్ మనం సాధించాలి. అందువలన నా ప్రార్థన ఏమనగా ఇప్పటికైనా మీకు ఇందులో మైలేజ్ దొరుకుతుందేమో అనుకుంటే ఏమి దొరకదు. మీకు మైలేజీ రాదు. అది రివర్స్ అవుతుంది. ప్రజలకు ఈ రోజు అన్ని విషయాలు తెలుస్తున్నాయి. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత ఏది దాచిపెట్టే పరిస్థితి లేదు. మంచి సహృదయంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు, సాగునీటి ప్రాజెక్టులకు దయచేసి ఆటంకాలు సృష్టించవద్దు. మీరు ప్రగతి నిరోధకులు కావద్దని చెప్పి నేను మిమ్మల్ని కోరుతున్నాను.

**1.30 మ.** వృత్తి పని వారి మీద ఈ సంవత్సరం ఒక బిగినింగ్ ఇచ్చాము. తప్పకుండా వచ్చే సంవత్సరం పెంచుకుంటాము. దళితులకు సంబంధించినటువంటి బిల్లు గురించి నాకు ఢిల్లీ నుంచి కూడా ఫోన్లు వచ్చాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఆ బిల్లును, సబ్‌ప్లాన్ చట్టాన్ని తెచ్చింది. నేను వాళ్లను అభినందిస్తున్నాను. They made a beginning. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం బడ్జెటరీ విధానంలో కొన్ని మార్పులు తెచ్చినందున, దాన్ని మార్చవలసిన అవసరం ఏర్పడింది. ఆ దరిమిల బిల్లును మార్చి గతంలో కంటే ఎక్కువగా మేము మెరుగులుదిద్దాము. గతంలో లేని అడిషన్స్‌ను కొన్ని పెట్టాము. ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ చట్టం ఇండియాలో ఎక్కడ కూడా లేదు. నాకు ఢిల్లీ నుంచి కొంత మంది దళిత మేధావులు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. స్థానికంగా ఉన్న వాళ్లు కూడా అభినందనలు తెలిపారు. బాగా అప్రిషియేట్ చేస్తున్నారు. అది సరిపోవడం లేదు. I am still unhappy. దళితులు ఉన్న స్థితికి 15 శాతమే అని పెట్టి చేతులు దులుపుకుంటే కూడా పని జరగదు. ఆశించిన ప్రగతి రాదు. ఈ సంవత్సరం రుణ మాఫీ భారం మనకు తీరిపోతున్నది. వచ్చే సంవత్సరం నాలుగువేల కోట్ల రూపాయల కుషన్ మనకు ఉంటుంది. కాబట్టి apart from the percentage of funds which were allocated, వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో రూ. 1,000 కోట్ల నుంచి రూ. 1,500 కోట్లు ప్రత్యేకంగా దళితుల కోసం పెట్టి తప్పకుండా మంచి కార్యక్రమాలు కూడా తీసుకుంటాము. శాసనసభ దళితుల మరియు గిరిజనుల కమిటి ఉంది. వాటికి ఇప్పుడు పెట్టినటువంటి ఎస్.సి. బిల్ ప్రకారం every end of the quarter ఫైనాన్స్ సెక్రటరీగారు లెక్క ఇవ్వాలనే నిబంధన పెట్టాము. చాలా కఠినంగా రూల్స్ ఇష్యూ చేయబోతున్నాము. శాసనసభకు కూడా మనం దాదాపుగా సంవత్సరంలో మూడు సార్లు బడ్జెట్ సెషన్, మాన్‌సూన్ సెషన్, వింటర్ సెషన్ అని సమావేశాలు జరుపుతుంటాము. ప్రతి సెషన్‌లో కూడా ఈ కరెంట్ ఇయర్‌లో పెట్టినటువంటి డబ్బు, ఎంత ఖర్చు పెట్టబోతున్నామో అణా పైసలతో సహా సభ ముందు లెక్కలు పెడుతామని చెప్పి తమరి ద్వారా సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

చేనేత కార్మికుల విషయానికి వస్తే, గత 60 సంవత్సరాల నుంచి చితికిపోయి చాలా మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో వారి కోసం రూ. 1,200 కోట్లు పెట్టాము. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా చేనేత కార్మికులకు అవసరమైనటువంటి నూలు, రసాయనాలను 50శాతం సబ్సిడీతో వాళ్లకు అందించబోతున్నాము. ఏ ప్రభుత్వమూ ఇంత వరకూ ఇవ్వలేదు. కలలో కూడా ఊహించనిది. వాళ్లు నేసే వస్త్రాలను వందశాతం ప్రభుత్వమే కొనబోతున్నది. కాబట్టి దాని ద్వారా వాళ్లకు ఉపాధి ఉంటుంది. నెలకు కనీసం రూ.15వేలు వచ్చే విధంగా ప్రభుత్వం ప్లాన్ చేసింది. చేనేత కార్మికులకు నా మనవి ఏమిటంటే, దయచేసి మీరు ఆత్మహత్యలు చేసుకోకండి, ప్రభుత్వం తప్పకుండా మీకు అండంగా ఉంటుందని చెబుతున్నాను.

పవర్‌లూమ్ కార్మికులకు జీతాలు రావడం లేదు. సర్కస్‌లో లాగ నిలబడి సుమారు 8 నుంచి 12 గంటలు పని చేస్తే రూ.5 వేల నుంచి 6 వేలు కూడా రావడం లేదు. అటువంటి వాళ్లకు నెలకు కనీసం రూ.15వేలు జీతం ఇచ్చే విధంగా ఆ పవర్‌లూమ్ యజమానులతో ఒప్పందం చేయడం జరిగింది. పవర్‌లూమ్స్‌ను మోడ్రనైజ్ చేసి వాళ్ల ప్రొడక్షన్‌ను పెంచి వాళ్లు కూడా ఎక్కువ జీతాలు ఇచ్చే విధంగా కార్యక్రమం తీసుకోవడం జరుగుతుంది.

సభ్యులు అప్పుల గురించి చెప్పారు. మున్సిపాలిటీల పరిస్థితి బాగోలేదు. మేము వాటి ప్రగతి కోరి మొదటిసారి జి.హెచ్.ఎం.సి.కి బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించింది. మన పట్టణాలు కూడా అభివృద్ధి చెందాలి. పట్టణాలు కూడా ఫేస్ లిఫ్ట్ కావాలి. కాబట్టి వాటి కోసం కూడా రూ. 5,000 కోట్లు అవుట్ ఆఫ్ బడ్జెట్ తీసుకున్నాము. అందులో మున్సిపాలిటీల కోసం కూడా మంచి స్కీమ్‌ను ఆ శాఖ తయారు చేస్తున్నది. త్వరలోనే మేయర్లు, ఛైర్మన్లు, కమీషనర్లతో సమావేశం ఏర్పాటు చేసి వాళ్ల ప్రాథమిక అవసరాలను తెలుసుకొని ఆ విధంగా వెయ్యి నుంచి పదిహేను వందల కోట్ల రూపాయలను వివిధ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వం ఖర్చు పెట్టబోతున్నది.

చాలా చక్కగా ఎప్పుడు ఏ రాష్ట్రంలో జరగని పద్ధతిలో ధైర్యం చేసి, మంచి పరిపాలన సంస్కరణలతో వన్ గో లోనే, ఒకటే గోలో 21 కొత్త జిల్లాలను విజయవంతంగా ఏర్పాటు చేశాము. అవన్నీ

బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం అన్ని కలెక్టరేట్లకు అన్ని జిల్లా పోలీసు ఆఫీసులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాము. ఈ సంవత్సరమే అన్ని కలెక్టరేట్లు అన్ని డి.పి.ఓ.లను కూడా నిర్మాణం చేయబోతున్నాము. ఏది ఏమైనా ఎవరు ఎన్ని విమర్శలు చేసినా సరే, తప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఆశించిన పద్ధతుల్లో చక్కగా ముందుకు తీసుకు వెళ్లే కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వంద శాతం ప్రజల ఆశలు, నెరవేర్చే విధంగా ముందుకు పోతాము. ఇన్‌పుట్ సబ్సిడీని కేంద్రం ఇస్తే మేమే వాడుకున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అన్న మాటను కూడా సవరించుకోవాలి. అది కరెక్ట్ కాదు. రూ. 704 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి వచ్చాయి. వంద శాతం దాన్ని రైతులకు ఎప్పుడో ఇవ్వడం జరిగింది. లేట్ కూడా కాలేదు. నేను గత సమావేశంలోనే ఇస్తామని చెప్పాము. చెప్పిన వెంటనే ఇచ్చాము.

ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ ఫిగర్ కూడా నేను చెప్పాను. రూ. 3,144 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. మీరు రూ. 1,930 కోట్లు అన్నారు. అది కరెక్ట్ కాదు. ఇంకో మాట కూడా వారు చెప్పారు. వారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తాను. పంటల మీద కొంత బోనస్ ఏమైనా ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తోందా? అటువంటి పద్ధతి కర్ణాటకలో ఉందని వారు చెప్పారు. తప్పకుండా దాన్ని మేము పరిశీలిస్తాము. మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు మేము డబ్బులు పెట్టలేదన్నారు. బడ్జెట్‌లో ఇప్పటికే ఉన్నది. మొదటి సంవత్సరము రూ. 400 కోట్లు పెట్టాము. కానీ, ఇప్పుడు రూ. 24 కోట్లు పెట్టాము. ఎందుకంటే ఆ స్కీమ్ ఒకసారి బడ్జెట్‌లో ఉంటే దాని మీద ఎంతైనా మనం ఇవ్వడానికి వీలవుతుంది. మీ దృష్టిలో ఉండాలని నేను మనవి చేస్తున్నాను. ఈ సారి ఎవరూ ఊహించని విధంగా కందులు కొనుగోలు చేయడం జరిగింది. చాలా పెద్ద ఎత్తున మ్యాసివ్‌గా కొనుగోలు చేశాము. వ్యాపారులు తగ్గించే ప్రయత్నం చేస్తే మార్కెట్ మినిస్టర్ గారిని వెంటనే నేను పిలిచి చెప్పడం జరిగింది. గవర్నమెంట్ ఇంటర్‌వెన్షన్ ఉందంటే రేట్ స్టెబిలైజ్ అవుతుంది కాబట్టి తీసుకోమని చెబితే వెంటనే సెంటర్లు ఏర్పాటు చేసుకొన్నాము. ఆ కంది రైతులకు తెలుసు. ఇప్పుడు కూడా బడ్జెట్‌లో రూ. 24 కోట్ల స్కీమ్ పెట్టుకున్నాము. సందర్భం ఏర్పడినప్పుడు తప్పకుండా ప్రభుత్వం ఇంటర్‌వీన్ అవుతుంది. ఆ విధంగా ప్రయత్నం చేద్దాము. రైతులకు బోనస్ ఇచ్చే విషయం కర్నాటకలో ఉందని మీరు చెప్పారు, రాబోయే రోజుల్లో దాన్ని తప్పకుండా అధ్యయనం చేస్తాము. నాకున్న నాలెడ్జ్ మేరకు రైతులకు సహాయం చేసే విధానంలో అనేక రాష్ట్రాలలో అనేక పద్ధతులు ఉన్నాయి. మన రాష్ట్రంలో వంద శాతం మనం పవర్ సబ్సిడి ఇస్తున్నాము. అవర్స్ పవర్‌లో లిమిట్ లేదు. మరొకటి లేదు. చాలా వరకు సౌత్ ఇండియాలో సర్‌ప్లస్ ఉంది. ఇక్కడ కాలేదు అని కూడా వారు అన్నారు. Karnataka is still reeling under crisis. లోడ్ షేరింగ్ చేస్తూ ఉంటారు. పవర్ కట్ చేస్తూ ఉంటారు. మనము ఆ స్థితిని అధిగమించాము.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:–** పవర్ విషయంలో నేను అన్న విషయం ఏమిటంటే, all Southern states, as of today, are power surplus. I stand by my statement. కర్నాటకను మీరు చెక్ చేసుకోండి. I don't know what the Officials are briefing you.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:–** వారు మాట్లాడుతున్నప్పుడే వారు ఆ అంశాన్ని రైజ్ చేసినప్పుడే నేను నా ఛాంబర్‌లోకి వెళ్లి అక్కడున్న పవర్ ఆఫీసర్స్‌తో మాట్లాడ్డం జరిగింది. ఆఫీసర్లకు మిస్ గైడెన్స్ చేయాల్సిన అవసరం లేదు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు. One thing is for sure. మీకు కర్నాటకలో even today unscheduled పవర్ కట్స్ ఉన్నాయి. They are reeling under problem. ఆ మధ్య కాలంలో కర్నాటక సి.యం. గారు నాకు ఫోన్ చేశారు. మీరు మెరుగు పడ్డారు కదా, మీకున్న సి.జి.ఎస్. నుంచి 100 మెగా వాట్లు ఇస్తారా అని అడిగారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వాళ్లు కూడా ఇంటరెస్ట్ తీసుకొని, ఏ రాష్ట్రము సఫర్ కావద్దని చెప్పి, కేంద్ర విద్యుత్ మంత్రి In Karnataka though there is Congress Government ఆ మంత్రి గారు కూడా నన్ను రిక్వెస్ట్ చేశారు. మీకు నార్త్ గిడ్ లేదు కాబట్టి మీరు 50 లేదా 100 మెగా వాట్లు ఏమైనా ఇవ్వగలుగుతారా అని ఆ మినిస్టర్ కూడా నన్ను అడిగారు. అప్పుడు నేను జెన్‌కో ఛైర్మన్‌ను అడిగితే, మనము 50 మెగావాట్లు సర్దవచ్చు కానీ అంత కన్నా ఎక్కువ సర్దలేము, very limited అంటే ఈ విషయాన్ని కేంద్ర విద్యుత్ మంత్రి పీయూష్ గోయల్ గారికి చెప్పాము. You can take 50 MWs for a limited period అని చెబితే ఒక వారమో, 3, 4 రోజులో దాన్ని వాడుకుని కూడా హైక్ క్రైస్ ఉన్నప్పుడు Karnataka did not come out of the crisis. I stand corrected. ఈరోజు కూడా అన్‌షెడ్యూల్డ్ పవర్ కట్స్ కొనసాగుతున్నాయి. మనకు అలాంటి పరిస్థితి లేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే వారు బోనస్ ఇస్తున్నారని, మీరు బోనస్ పంటల గురించి అడిగారు. ఇండియాలో మూడే మూడు రాష్ట్రాలు పవర్ సబ్సిడీ ఇస్తున్నాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ. మనమిచ్చే సబ్సిడీ రూ.4,600 కోట్లకు పైబడే సబ్సిడీ ఇస్తున్నాము. ఇది రైతులకు చేసే లాభము. నేను మొన్న హౌస్‌లో

చెప్పాను. ప్రాజెక్టులు సంపూర్ణంగా నిర్మాణం అయి ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయిలో నీళ్లు వచ్చినప్పుడు కరెంటు కూడా పూర్తి స్థాయిలో 24 గంటలు స్టెబిలైజ్డ్‌గా ఉన్నప్పుడు మనం రైతులను కొంత ఛార్జ్ కూడా అడిగే అవకాశం ఉంటుంది. అప్పటివరకు కచ్చితంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయాల్సిందే అని చెప్పాము. ఒక బెనిఫిట్‌ను ఇప్పటికే మనం అన్‌లిమిటెడ్‌గా ఇస్తున్నాము. ఎంత అయినా వాడుకోవచ్చు అనే పద్ధతిలో జరుగుతోంది. అయినప్పటికీ మీరు చేసిన సూచన చాలా మంచిది. I am a farmer. అగ్రికల్చర్‌లో, రైతులకు చాలా ఒడిదుడుకులు ఉంటాయి. ఈ విషయంలో సానుకూలంగా ఆలోచించి, నేను అగ్రికల్చర్ మినిస్టర్‌ను పంపించి, ఇండియాలో ఇతర రాష్ట్రాల్లో ఎవరైనా ఇస్తున్నారా ఆ బేరింగ్ ఎంత వస్తుంది. అనేది అధ్యయనం చేస్తాము. మనకు సానుకూల పరిస్థితి ఉంటే తప్పకుండా ఆ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఆలోచించి ముందుకు వెళతామని మనవి చేస్తున్నాను. డ్రిప్ ఇరిగేషన్‌లో కూడా అంత చేయడం లేదని వారు అన్నారు. అది కరెక్టు కాదండీ. మీరు చేసిన దానికంటే ఎక్కువగా మల్టీఫోల్డ్స్ మెనీ ఫోల్డ్స్ మేము ఈ రోజు చేస్తున్నాము. రూ. 1,026 కోట్లు నాబార్డ్ నుంచి లోన్ కూడా తీసుకొని ఎప్పుడూ లేని విధంగా శాచురేషన్‌లో వెళ్లమని చెప్పాము. ఎన్ని అప్లికేషన్లు ఉంటే అన్నింటికీ ఇవ్వమని కూడా చెప్పడం జరిగింది. ఆల్‌రెడీ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ చాలా బ్రిస్క్‌గా చేస్తున్నారు.

**1.40 మ.** ఆల్‌రెడీ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ చాలా బ్రిస్క్‌గా చేస్తున్నారు. ఇప్పటికే టిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 98 వేల హెక్టార్స్‌లో మైక్రో ఇరిగేషన్‌కు ఇవ్వడం జరిగింది. 1000 crores under Micro Irrigation చేస్తామని మనవి చేస్తున్నాను. ఎవరూ తీసుకోనటువంటి కేర్ మేము తీసుకుంటున్నాము. ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైతులకు మీరు చరిత్రలో ఎప్పుడూ ఇవ్వలేదు. మీరు లిమిట్స్ పెట్టారు, మేము ఆదాయ పరిమితి ఎత్తి వేశాము. ఈ రోజు మేము ఎస్.సి., ఎస్.టి. రైతులకు వంద శాతం సబ్సిడీ మీద డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నాము. మిగతా రైతులకు కూడా చాలా ఎక్కువ సబ్సిడీ ఇస్తున్నాము. ఎకరాల పరిమితి మీ ప్రభుత్వ హయాంలో ఏదైతే ఉందో వాటిని ఎత్తి వేశాము. ఇవన్నీ ప్రజల అనుభవంలో ఉన్నాయి. మేము చెప్పేది ప్రజలు వింటున్నారు. తప్పు చెప్పడానికి నాకు అధికారం లేదు. వాస్తవంగా ఇవన్నీ అమలు జరుగుతున్నాయి. వీటితోపాటు జిడిపి, జిఎస్‌డిపికి సంబంధించి కొన్ని కొన్ని అప్రోచెస్ ఉంటాయి. మన జానారెడ్డిగారు ఎక్కడో మాట్లాడుతూ ఎక్కువ చూపించడం ద్వారా మనం నష్టపోతున్నామా, తక్కువ చూపించడం ద్వారా మనకు లాభం వస్తుందా అని అన్నారు. అటువంటి చర్చకూడా ఉంటుంది. ఇది విజ్‌డమ్ ఆఫ్ ఎకానమి. ఏ పంథా అనుసరించడం ద్వారా రాష్ట్రానికి ఎక్కువ లాభం జరుగుతుందనే విజ్‌డమ్ కావాలి.

ఆర్థిక శాస్త్రవేత్తలు , ఆర్థిక విధానాల రూపకల్పన చేసే పెద్దలు రకరకాల గ్రూప్స్ ఉంటాయి. ప్రశ్న ఏ రకంగా అర్థం చేసుకుంటే సమాధానం అలాగే ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమర్త్యసేన్ గారి విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ రోజు మోడీగారి ప్రభుత్వం దానికి భిన్నమైన అప్రోచ్‌లో ఉంది. నీతి ఆయోగ్ ఛైర్మన్‌గా ఉన్న అరవింద్ పనగారియాగారిది ఒక మోడల్. దీపక్ పరేక్‌గారిది అమెరికన్ ఎకానమిక్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకున్నారు. ఒక్కో ప్రభుత్వం ఒక్కో మోడల్‌ను అడాప్ట్ చేసుకొని , ఆ సిస్టమ్‌లను ఫాలో అవుతున్నారు. అవి వారి వారి ఆలోచనా స్థాయిని బట్టి అవగాహనను బట్టి విజ్‌డమ్ ఆఫ్ ఎకానమీని బట్టి వాళ్లు ఆ విధానాన్ని తీసుకుంటారు. మొత్తం ప్రపంచంలో ఎకానమిక్ ట్రెండ్స్ అన్నీ ఒక రకంగా ఉండవు. ఎకానమిస్ట్ అంటే ఎకానమిస్ట్ లందరూ ఒకే విధంగా ఉండరు. భిన్న రకాలుగా ఉంటారు. ఆర్థిక శాస్త్రవేత్తలు భిన్న దృక్పథాలతో ఉంటారు. ఎవరికి వారే వారు చెప్పిందే వేదమని, రకరకాల వాదనలు ఉంటాయి. ఘర్షణలు కూడా ఉంటాయి. మేము అప్పులు తీసుకోవచ్చు, డైనమిక్‌గా పోవాలనే దానిలో అమెరికన్ మోడల్ అయిన దీపక్ పరేక్ మోడల్‌ను, సంక్షేమానికి సంబంధించిన దానిలో అమర్త్యసేన్ మోడల్‌ను తీసుకున్నాము. చాలా మంది మమ్మల్ని అప్రిషియేట్ చేశారు. నీతి ఆయోగ్ అధ్యక్షులు అరవింద్ పనగారియా వారు వచ్చినప్పుడు ఓవర్ సబ్‌స్క్రైబ్ పోతున్నారా అని అడిగారు. మేము ఏమి చెప్పామంటే మాది పూర్తిగా మీ విధానం కాదు, యాభైశాతం మీ విధానం, యాభైశాతం అమర్త్యసేన్ విధానమని చెబితే ఆయన నవ్వి, జనరల్‌గా చాలా రిజిడిటీ ఉంటుంది, ఎవరైనా ఒకటే విధానం తీసుకుంటారు, కాని మీరు రెండు విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. మాది కొత్త రాష్ట్రం, మా అవసరాలు అలా ఉన్నాయని అంటే, మన విధానాలను ఆయన అభినందించారు.

తెలంగాణ ఆర్థిక వ్యవహారాల లెక్కల గురించి మనకు ఒక కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఉంటారు. అన్ని రాష్ట్రాల లెక్కలు చూసేది కాగ్, మనకు భిన్నంగా ఉండదు. మంచీ, చెడు అనేది తేలుస్తారు. అవి ఖచ్చితంగా శాసనసభలో టేబుల్ మీద పెడతారు. అందులో లెక్కలు మీ అందుబాటులోకి వస్తాయి, మేము దాచి పెట్టేది ఉండదు. మీరు బూస్ట్ చేసి చూపిస్తున్నారని అన్నారు. డెఫినెట్‌గా మేము అలాగే చూపిస్తాము, అది మా పాలసి, ఆశావహంగా ఉండాలి, టిమిడ్‌గా ఉండవద్దు. ఆశావహంగా, డైనమిక్‌గా ఉండాలి. డేర్ టు

డ్రీమ్. తెలంగాణ రాష్ట్రం వస్తుందని ఎవరూ అనుకోలేదు, నేనొక్కడినే గరీబ్‌గాడిని అనుకున్నాను. తెలంగాణ వచ్చింది, There is become a reality. మిషన్ భగీరథ స్కీమ్‌లో నీళ్లు వస్తాయని నేను అనుకున్నాను. నిన్న మా మేడ్చల్ ఎమ్ఎల్ఏగారు తన నియోజక వర్గంలో 90 గ్రామాలకు నీళ్లు వచ్చాయని, ఆలేరు ఎమ్ఎల్ఏగారు 140 గ్రామాలకు నీళ్లు ఇచ్చామని, భువనగిరి ఎమ్ఎల్ఏగారు తన నియోజకవర్గంలో 78 గ్రామాలకు నీళ్లు ఇచ్చామని, జనగామ్ ఎమ్ఎల్ఏగారు నియోజక వర్గంలో 190 గ్రామాలకు నీళ్లు ఇస్తూ ముందుకు పోతున్నామని వారంతా రకరకాలుగా చెబుతున్నారు. మేము టార్గెట్‌ను రీచ్ అవుతున్నాము. అలా వంద శాతం ఇస్తాము, కన్‌ఫ్యూజ్ చేయడానికి చెప్పడం లేదు. వివరాలు తెప్పించుకొని చూడండి. అధ్యక్షా, బి.ఇ.కి ఆర్.ఇ.కి దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో ఉండే వ్యత్యాసం ఏదైతే ఉందో బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి అదే పద్ధతిలో మనం కూడా ఉన్నాము కాని మన దగ్గర వైడ్ గ్యాప్ లేదు. 29 రాష్ట్రాలలో ఎలా ఉందో ఆ వివరాలను తెప్పించుకోండి. నెట్‌లో దొరుకుతాయి ఫిగర్స్ ఎలా ఉన్నాయో చెక్ చూసుకోండి.

మన రాష్ట్రానికే రూ. 4 వేల కోట్లు పై చిలుకు కమర్షియల్ ట్యాక్స్ ఏరియర్స్ ఉన్నాయి. వాటిని రైట్ ఆఫ్ చేయలేము. ప్రతి గవర్నమెంట్ ప్రతి సంవత్సరం వస్తాయని అనుకుంటారు, లెక్కలలో చూపించాలి, ప్రయత్నం చేస్తూ ఉంటాము, మొత్తం వస్తే రావచ్చు, సగం రావచ్చు, 1/4వ వంతు రావచ్చు. ఎంతైనా రావచ్చు చెప్పలేము. న్యాయ వివాదాలలో జిఎస్‌టి వస్తే, మనకు రాకుండా పోతాయని అధికారులు చెబుతున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌గారితో మాట్లాడుదామని చూస్తున్నామని తెలియ చేస్తున్నాను. వారిని కలిసే ఆలోచనతో ఉన్నాను. వారిని రెక్వెస్ట్ చేసి రాష్ట్రాలకు వచ్చే వాటాలో కేంద్రానికి పోతే మనకు ఎలాగని ప్రభుత్వ పక్షాన రెక్వెస్ట్ చేస్తాము. బిఇకి ఆర్ఇకి 15 నుండి 20 శాతం గ్యాప్ ఉంటుంది. మన దగ్గర కూడా అంతే తేడా ఉంటుంది తప్ప ఎక్కువగా ఉండదు. మన ఎకానమీ బాగుంది.

ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సంవత్సరం నెట్ ఎక్స్‌పెండిచర్, వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌కి వచ్చేసరికి రూ. 18 వేల కోట్ల నుండి రూ. 20 వేల కోట్ల నగదు మన రాష్ట్రంలో రాబడి పెరుగుతుంది. అంత ఎక్సలెంట్ బాయెన్స్ ఉంది. అందుకే అంత ధైర్యంతో పథకాలు తీసుకొస్తున్నాము, లేదంటే మధ్యలోనే ఆ పథకాలు ఆగిపోతాయి. పథకాలన్నీ విజయవంతంగా అమలవుతున్నాయి. ఆర్థికంగా తెలంగాణ పరిపుష్టంగా ఉంది, మంచిగా ఉంది. రాష్ట్రముఖ్యమంత్రిగా చెబుతున్నాను ఇంకా ముందుకు పోతుంది, ఇంకా పురోగమిస్తుందని చెబుతున్నాను. ఇఓడిబి మీద అనుమానాలున్నాయి. మనకు ఫస్ట్ ప్రైజ్ కేంద్రప్రభుత్వం ఇచ్చింది. మనం ప్రకటించుకోలేదు. ఎవాల్యుయేషన్స్ అలా ఉన్నాయి. సర్టిఫికేట్ మాకు మేము ఇచ్చుకోలేదు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్టిఫికెట్ అది ఇఓడిబిలో ఫస్ట్ ప్రైజ్ వచ్చింది వాస్తవం, సాఫ్ట్‌వేర్‌లో పురుగమిస్తున్న మాట వాస్తవం. ఖచ్చితంగా పేద వర్గాలకు అవసరమైన సంక్షేమం చేస్తూ, రైతులను ఆదుకుంటూ, పారిశ్రామికంగా ముందుకుపోతూ, ఐటి రంగంలో పురోగమిస్తూ అన్ని రకాలుగా ముందుకు పోతామని మనవి చేస్తూ దయచేసి శషభిషలు లేకుండా ఏకగ్రీవంగా అప్రొప్రియేషన్ బిల్‌ను పాస్‌చేసి ముందుకు సాగుదామని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

(అధికారపక్షం నుండి సభ్యులందరూ చప్పట్లు కొట్టారు.)

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, మా వైపు నుండి మాట్లాడే సమయం అయిపోయిందని అంటున్నారు, కొనసాగిస్తూనే ఉన్నారు. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా వైపు నుండి ఇద్దరు సభ్యులకు అవకాశం ఇవ్వండి. మీరు చెప్పిన దానిలో క్లారిఫికేషన్స్ ఉన్నాయి. సంపత్‌కుమార్‌గారికి మొన్న అవకాశం రాలేదు. కాబట్టి ఇప్పుడు అవకాశం ఇవ్వండి. తరువాత ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి ఇవ్వండి.

**మిస్టర్ స్పీకర్:–** మీ పార్టీ తరపున సంపత్‌కుమార్‌గారికి క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాము.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్): –** అధ్యక్షా, సంక్షేమ శాఖామాత్యులు, ముఖ్యమంత్రిగారు బడ్జెట్ సమావేశాలలో మొదటి నుండి ఇప్పటి వరకు చాలా విషయాలను ఎస్‌సి, ఎస్‌టి , బిసి, మైనారిటీల విషయంలో ముందుకు వచ్చి మాట్లాడి కేటాయింపులు చేసిన మాట వాస్తవము. ఆ వర్గాల శాసనసభ్యుడిగా బాధ్యతతో వారిని అభినందిస్తున్నాను.

**1.50 మ.** నేను గౌరవ స్పీకర్ గారిని, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి గారికి కోరుకుంటున్నాను. మొన్న ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ ఫండ్ యాక్ట్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో నాకున్నటువంటి .....

మిస్టర్ స్పీకర్ : స్పీచ్ కాదు సంపత్‌కుమార్ గారు. నేను మీకు క్లారిఫికేషన్స్ అడుగుతారని అవకాశం ఇచ్చాను.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ :–** గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. వారికి తెలియాలని, రెండు, మూడు

విషయాలు చెప్పదలచుకున్నాను. ఆ రోజు జరిగినటువంటి చర్చలో ఇటువైపు నుండి గాని, అటువైపు నుండి గాని రికార్డులలోకి కొన్ని విషయాలు వెళ్లలేదు. జీఓలు మరుగునపడ్డాయి కనుక .. .....

**మిస్టర్ స్పీకర్ :–** సంపత్ గారూ, క్లారిఫికేషన్స్ అడగండి. నో డిబేట్ ఆర్ స్పీచ్ .....

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ :–** క్లారిఫికేషన్స్‌కి సంబంధించే అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు, మా సబ్ కమిటీ ఛైర్మన్ గారైన కడియం శ్రీహరి గారు చెప్పినటువంటి విషయాలకు సంబంధించే, అప్రాప్రియేషన్ బిల్‌లో ఆల్ టు గెదర్ మాట్లాడే అవకాశం ఉంది కనుక రూల్స్‌ని, ప్రొసీజర్‌ని వయోలేట్ చెయ్యకుండానే ఈ శాసనసభ ద్వారా అడగాలని అనుకుంటున్నాను. ఆ రోజు 2013లో చట్టం వచ్చినప్పుడు, ఫిబ్రవరి, 23 వ తేది, జీ.ఓ.ఎం.ఎస్.నెం.8 ద్వారా షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్‌ప్లాన్‌కి సంబంధించి నోడల్ ఏజెన్సీని అపాయింట్ చేస్తూ జీఓ వచ్చింది. దాని గురించి మన రికార్డ్స్‌లోకి వెళ్లలేదు కనుక ఆ జీఓని మీ ద్వారా సంబంధిత శాఖామంత్రి గారికి పంపిస్తున్నాను. నాన్ డివిజబుల్ ఫండ్స్‌కి సంబంధించి జీఓ లేదు, రాలేదు, మాకు తెలియదన్నారు. ఆ జీఓ ఉంది. ఆ జీఓను కూడా మీ ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. దానితోబాటు Constitution of State Council for Development of Scheduled Castes కి సంబంధించి కూడా అవలేదు అనుకున్నాము. అటువైపు నుండి కాని, ఇటువైపు నుండి కాని సభ్యులు మాట్లాడినప్పుడు, ఆ విషయం రికార్డులలోకి పోలేదు కనుక దయచేసి మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ సబ్‌ప్లాన్‌కి సంబంధించి చారిత్రాత్మకమైన జీఓ వచ్చింది కనుక దయచేసి వీటిని కూడా అందులో ఇంక్లూడ్ చెయ్యవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. 2015లో ఈ డిమాండ్స్ పైన మాట్లాడుతున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అప్పుడు సభలో ఉన్నారు. ముఖ్యమంత్రి గారు జీఓను అడాప్ట్ చేసుకున్నామని, గౌరవ డెప్యూటి స్పీకర్ గారు అడాప్ట్ చేసుకోలేదని అన్నారు. అప్పుడు రెండు విధాలా శాసనసభలో మాట్లాడుతున్న సందర్భంలో ఆ రోజు ప్రివలేజ్ నోటీసుని ఇవ్వడం జరిగింది. 2016, మార్చి, 15వ తేది జీఓ నెం. 17 ని ఈ ప్రభుత్వం అడాప్ట్ .........

మిస్టర్ స్పీకర్ : ఇది క్లారిఫికేషన్స్ టైమ్ సంపత్ గారూ.

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ : అధ్యక్షా, బడ్జెట్ గణాంకాల విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మాకు అనుభవం, అవగాహన లేకుండొచ్చు. ఫిగర్స్‌లో డిఫరెన్స్ ఉంటుంది, యస్, ఆప్టిమిస్టిక్‌గా ఉండాలన్నారు, మేము దాన్ని కాదనడంలేదు. ఇప్పుడు పెట్టినటువంటి లక్షా నలభై తొమ్మిది వేల ఆరు వందల నలభై ఆరు కోట్ల రూపాయలలో రూ. 3040 కోట్లు తక్కువ, ఒక వేళ వచ్చినట్లయితే......... మీరన్నట్లు 28 రాష్ట్రాలలో అదే ఉంది అనుకుంటే నో ఇష్యూస్ అధ్యక్షా. కాని, ఆ తక్కువైన 3040 కోట్లు రూపాయలు సంక్షేమ రంగంలోనే మన దగ్గర తక్కువ అవుతున్నాయి. వేరే రాష్ట్రాలలో సంక్షేమ రంగానికి ఎంత డబ్బు కేటాయించాలో అంత కేటాయించి వేరే రంగాలకు తగ్గిస్తున్నారు. ఆ రకంగా మా వర్గాలకు ఈ డెఫిసెట్ ఏదైతే ఉందో, బీఈ కి, ఆర్ఈ కి డిఫరెన్స్ ఏదైతే ఉందో, ఆ డిఫరెన్స్ మా వర్గాల మీద పడి, మా వర్గాలు నష్టపోతున్నాయి. అటువంటివి జరగకుండా నెక్స్ట్ బడ్జెట్‌లో చూడండని మా విజ్ఞప్తి.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు :–** అధ్యక్షా, తమరు వారికి క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇచ్చారు. నిన్న కాకమొన్నే మనం అసెంబ్లీలో బిల్ పాస్ చేశాము. ఇప్పుడే కంఠశోషతో చెప్పాను. తప్పకుండా అమలు చేస్తాము, ఆ డబ్బు సరిపోదు, ఇంకా పెంచుతామని చెప్పాను. ఈ వర్గాలకు ఇబ్బంది ఉందనే కదా మనం బిల్ తెచ్చింది. సేఫ్టీ కవర్ లాగా బిల్ ఉంది. మళ్లీ అదే విషయం చెబుతున్నారు. సంక్షేమంలో కోత పడుతోంది, మా వర్గాలకు అన్యాయం జరుగుతోంది అంటున్నారు. ఇది క్లారిఫికేషన్ అవుతుందా అధ్యక్షా? ఇంకా భోజనం చెయ్యలేదు అధ్యక్షా. బీపి, షుగర్ పేషెంట్స్ చాలా మంది ఉన్నారు ఇక్కడ.

**ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి :–** అధ్యక్షా, సభ ఆమోదం కోసం అప్రాప్రియేట్ బిల్‌ను ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి గారు, సభా నాయకుడిగా ఉండి, అసహన ధోరణితో మాట్లాడడం సరైనది కాదని మనవిచేస్తున్నాను.

(ఈ సందర్భంగా ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

అది మా అభిప్రాయం. చూడండి, మా అభిప్రాయం మాకు ఉంటుంది.

**మిస్టర్ స్పీకర్ :–** ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారూ, క్లారిఫికేషన్స్ అడగండి.

**శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:–** గౌరవ ముఖ్యమంత్రి గారు కర్నాటకలో ఉన్నట్లుగా వ్యవసాయ ఉత్పత్తులకు, మద్దతుధర పై బోనస్‌ను తెలంగాణాలో ఇస్తామన్నందుకు దాన్ని మేము స్వాగతిస్తూ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు :–** అధ్యక్షా, అసహనం ఏమిటో, అవాస్తవం ఏమిటో ఇప్పుడు ఇక్కడే తెలుస్తుంది. రెండు, మూడు

నిమిషాల ముందే కదా నేను ఇక్కడ మాట్లాడాను. నేను ఏం చెప్పానంటే, ఆ విషయాన్ని అధ్యయనం చేసి, వివిధ రకాల రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ రకాలుగా రైతులకు సహాయం చేస్తాయి. మనం రూ. 4600/ కోట్లు విద్యుత్ సబ్సిడీ ఇస్తున్నాము. అంతకు అబౌ ఉందా లేక తక్కువ ఉందా చూస్తామని చెప్పాను తప్ప మీరు ఒప్పుకున్నారు, సంతోషం అని వారుఅంటున్నారు. అలా అని రేపు ధర్నా చేద్దామనుకుంటున్నారా? ఈ మాత్రం రాజకీయ తెలివితేటలు మాకు కూడా ఉన్నాయి. అసెంబ్లీ రికార్డులనే వక్రీకరిస్తే ఎట్లా అధ్యక్షా?

**శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి :-** సరే, మా విజ్ఞప్తి ఏమిటంటే, కర్నాటకలో వ్యవసాయోత్పత్తుల మీద రాష్ట్రప్రభుత్వం ఏ విధంగా అయితే బోనస్ ఇస్తుందో ఆ విధంగా తెలంగాణలో కూడా ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాను. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విషయానికి సంబంధించి బడ్జెట్ డిస్క్రిప్షన్‌లో 2017-18 కి సంబంధించి రూ. 1993 కోట్లు ఉన్నట్లుగా మాకున్న సమాచారం. 2017-18 లో ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి రూ.3100 కోట్లు ఇస్తున్నారంటే సంతోషం. అదే విధంగా కేజి టు పీజి పథకానికి సంబంధించి మేము అడిగాము. మూడేళ్లు మీ టెన్యూర్ అయిపోయింది. మూడేళ్లలో మీరు గురుకుల పాఠశాలలు తెరిచారు. That is fine. కాని మొత్తం ఇప్పుడు మీరు తెరిచిన గురుకుల పాఠశాలల్లో సుమారు ఎంత మంది చదువుకుంటున్నారు? స్కూల్‌కి వెళ్లే పిల్లలు తెలంగాణలో ఎన్ని లక్షల మంది ఉన్నారు? వారికోసం మీ ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి? ఏ విధంగా కేజి టు పీజి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను, సీబీఎస్సీ సిలబస్‌ను అమలుచేయబోతున్నారని అడిగాము. Whatever you felt appropriate, you have replied, ok. అదే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. అధ్యక్షా, I am well aware about ease of doing business and its ranking. నేను అన్న విషయం ఏమిటంటే, మీరు హౌస్‌లో లేరు. మీకు ఎవరు బ్రీఫింగ్ ఇచ్చారో తెలియదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో you may have got number one rank but that is only a process.

**2.00 మ.**

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ కాదన్నట్లుగా నేను చెప్పానని ముఖ్యమంత్రిగారు అన్నారు. అయితే అదే ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంటు, which is also overseeing 'Ease of Doing Business,' has given వాళ్ల వెబ్‌సైట్‌లోనే 2014-15, 2015-16, 2016-17లో ఈ భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇండస్ట్రియల్ పెట్టుబడుల కోసం ఎవరెవరు MOU సైన్ చేశారనేది ఇచ్చారు. దాంట్లో తెలంగాణ రాష్ట్రం నెంబర్ సిక్స్‌లో ఉన్నదని అంకెలతో చెప్పాను. అది మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ DIPP వెబ్‌సైట్‌లో ఉన్నది. I will send you a Copy.

అదే విధంగా మాకు తెలిసిన సమాచారం ప్రకారం your Budget Allocation for Micro Irrigation was Rs.300.00 crores. కానీ రూ. 300 కోట్లలో చాలా తక్కువ పర్సెంటేజీ ఖర్చు అయిందని మాకు సమాచారమున్నది. ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా 98 వేల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ విస్తరించిందని చెబుతుంటే వ్యవసాయ శాఖామంత్రిగారు కూడా అవునన్నట్లుగా అన్నారు. 98 వేల హెక్టార్ల డ్రిప్ ఇరిగేషన్ తెలంగాణ రాష్ట్రంలో అయిందా అని అడుగుతున్నాను. ఇప్పుడు చేయబోతున్నామంటే అది వేరే సంగతి.

అదే విధంగా Demand and Supply of Power. మొత్తం భారతదేశంలో 2013 వరకు చివరి రెండు సంవత్సరాలలో మన రాష్ట్రంలో సీరియస్ పవర్ క్రైసిస్ ఉండేది. Besides Local Factors, there were National Factors and Global Factors also. One or two years, there were Power problems, nobody can deny this fact. ఒక ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే సింగరేణి కాలరీస్ 1200 మెగావాట్ల ప్లాంటు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలై ఆ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తయింది. ఇది రూ.6వేల కోట్ల ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు గురించి ఆనాడు కేసీఆర్ గారు నర్సింగరావుకు చెప్పానంటే అప్పుడు నర్సింగరావు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియకుండా చేశాడా అని అడుగుతున్నాను. Definitely Narsing Rao as CMD was part of the Congress Government. So, కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలైన 1200 మెగావాట్ల ప్రాజెక్టు Foundation was laid by the then Chief Minister. రెండవది, భూపాలపల్లిలో 600 మెగావాట్ల కోల్‌బేస్డ్ పవర్ ప్లాంటు. ఇది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మొదలైంది. అంటే మొత్తం 1800 మెగావాట్ల పవర్ ప్రాజెక్టులను మా ప్రభుత్వం మొదలు పెట్టగా ఇప్పుడు పూర్తయ్యాయి.

1800 Megawatts of Coal based Power Projects కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలుపెట్టగా ఇప్పుడు కమిషన్ అయ్యాయి. అది తెలంగాణ ప్రభుత్వంలో పవర్ క్రైసిస్‌ను నివారించడానికి చేయడానికి దోహదపడ్డాయి. ముఖ్యమంత్రిగారు చెప్పిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇష్యూ, సర్క్యూట్ లైన్స్ all of them must be true. I don't deny the facts. కానీ ముఖ్యమంత్రిగారు చెప్పిన

పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇష్యూ సర్క్యూట్ లైన్స్ వల availability of Power has increased. ప్రభుత్వమొచ్చిన తరువాత is it possible to start? It is not practically possible after June, 2014. జూన్ తరువాత ప్రాజెక్టు మొదలుపెట్టి ఇప్పుడు కమిషన్ చేయడం అది వీలుకాదని ప్రభుత్వానికి తెలుసు, మాకు తెలుసు.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు మైక్రో ఇరిగేషన్ గురించి మాట్లాడుతూ జరిగింది చెప్పాలి, జరగనిది చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. Rs.300 crores Budget Allocation is a fact. దాని తరువాత ఎకరాల పరిమితి తీసేసి దళితులకు, గిరిజనులకు, బిసిలకు సబ్సిడీని పెంచిన తరువాత బాగా డిమాండ్ వచ్చింది. వ్యవసాయ శాఖామంత్రిగారు నన్ను అడిగారు. బడ్జెట్‌సర్క్యులేట్ అయ్యేటట్లు లేదు, అనవసరంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెబితే అప్పటికప్పుడు డెసిషన్ తీసుకొని చీఫ్ సెక్రటరీ గారికి, ఫైనాన్స్ సెక్రటరీ గారికి చెప్పి నిధులను ఏర్పాటు చేయమని చెబితే వారు నాబార్డ్‌ను సంప్రదించి రూ. 1000 కోట్లు రుణం తీసుకోవడం వలన క్షేత్రస్థాయిలో పనులు కూడా జరిగాయి. ఇప్పటివరకు మైక్రో ఇరిగేషన్‌లో జరిగిన పనులకు ప్రభుత్వం చెల్లించింది రూ. 673 కోట్లు. ఇప్పుడు రూ. 180 కోట్ల బిల్లులు పెండింగులో ఉన్నాయి. పని చేస్తున్నారు. అవి చెల్లిస్తాము. 2014–15లో 30,592 హెక్టార్లు, 2015–16లో 39,853 హెక్టార్లు, 2016–17లో 27,133 హెక్టార్లు వెరసి 97,154 హెక్టార్ల మైక్రో ఇరిగేషన్‌ని పూర్తి చేయడం జరిగింది. I promise Mr. Uttam Kumar Reddy garu. ఈ పూర్తి వివరాలను కూడా మీకు పంపిస్తాను. ఏ గ్రామంలో ఇచ్చాము. ఎప్పుడు ఇచ్చాము అనే వివరాలను అన్ని పంపిస్తాను.

రెండవది ఎలక్ట్రిసిటీలో జరిగిన పనులకు సంబంధించి వారి దగ్గర సమాచారం లేదన్నారు, నేనిప్పుడే ఆ సమాచారాన్ని సభాపతి గారి ద్వారా పంపిస్తాను. For your benefit I am sending this also to Uttam Kumar Reddy Garu. వారు చెప్పిన ఒక మాట May be it is right. I am not aware of that. EOBD కాకుండా ఇన్‌వెస్ట్‌మెంట్లు వచ్చిన స్టేటస్‌లో ఆరవ స్థానం అని నేను చెప్పాను. May be Uttam Kumar Reddy Garu is right కావచ్చు. ఒకవేళ అలా ఉంటే 100% Government will make a sincere effort to improve our position from 6th to 1st. ఇదొక మంచి గుణపాఠం అనుకోవాలి, మనకు ఒక హెచ్చరిక అనుకోవాలి. అక్కడ కూడా నెంబర్ వన్‌కి పోవాలని వారు కాంక్షిస్తున్నారు. హృదయపూర్వకంగా ఆ సలహాను స్వీకరించి వంద శాతం ప్రయత్నం చేస్తాము. మాకు వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. మెచ్యూర్డ్ డెమోక్రసీలో నేనే చాలా సార్లు అప్పీల్ చేశాను. అసహనానికి తావు లేదు ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారూ. నాకేం అసహనం లేదు. I am honestly telling you, if there is a positive and concrete suggestion, we are ready to take it. We are ready to adopt it. మాకు అంత అసహనం ఉండాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మేం సుభిక్షంగా గెలిచి మాకు తోచినంతవరకు భగవంతుడిచ్చిన తెలివితేటలతో సక్రమంగా పనిచేస్తున్నాము. అయిదు సంవత్సరాల కాలానికి గాను సగం టైం అయిపోయింది. ఇంకా సగం టైం ఉన్నది. సుభిక్షంగా పనిచేస్తాము. ఆ తరువాత మంచి, చెడు గురించి ప్రజల తీర్పు ఉంటుంది. అంతే కానీ మాకు అసహనం ఉండాల్సిన అవసరం గానీ అటువంటి పద్ధతి గానీ అవసరం లేదు. దయచేసి ఆ విధంగా ఆలోచించొద్దని కోరుతున్నాను.

**డా. కె.లక్ష్మణ్:–** అధ్యక్షా, ఇటీవల ప్రభుత్వం అదనపు జిల్లాలు ఏర్పాటు చేసిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా 94 పోలీస్ స్టేషన్‌లు అదనంగా క్రియేట్ చేసి SHO లను కూడా నియమించారు. ఇందులో ఉన్న సమస్య ఏమిటంటే ఈ SHO లకు FIR నమోదు చేసుకునే అధికారాలు ఇవ్వలేదనేది మాకున్న ఫిర్యాదు. పక్క స్టేషన్‌లోని SHO కొచ్చి FIR దాఖలు చేస్తున్నందున అనర్థాలకు దారితీస్తున్నది. కేసులు సత్వరంగా పరిష్కారం కావడానికి కూడా ఇబ్బంది అవుతున్నది.

ఎస్.సి, ఎస్.టి స్పెషల్ ప్లాన్‌ను మేం స్వాగతించాము. అందులో కొన్ని లొసుగులు కూడా ఉన్నాయి. జనరల్ స్కీములను కూడా అందులో ఇంక్లూడ్ చేశారు కాబట్టి అందులో మార్పు చేయాలి. ఎస్.సి, ఎస్.టి స్పెషల్ ప్లాన్ మాదిరిగా చట్టబద్ధతో కూడుకున్న బి.సి స్పెషల్ ప్లాన్ కూడా తీసుకొచ్చే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉంటే స్పష్టం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

**2.10 ని.** రాష్ట్రంలో మద్యం మహమ్మారిగా మారింది. మద్యాన్ని నియంత్రించే చర్యల్లో భాగంగా బెల్ట్‌షాపులను అరికడుతూ, మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని తగ్గించుకునే విషయంలో చేస్తున్న చర్యల గురించి స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. సింగరేణి కాలరీస్‌లో వారసత్వ ఉద్యోగాల విషయం కోర్టులో ఉన్నందున వారికి సత్వరం న్యాయం చేయడానికి, ఏమి చర్యలు తీసుకుంటున్నారు, డిస్మిస్డ్ కార్మికులను తీసుకుంటామని మీరు గతంలోనే హామి ఇవ్వడం జరిగింది. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల గురించిన

స్పష్టమైన సమాధానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:** అధ్యక్షా, కొత్త పోలీసు స్టేషన్లు ఎఫెక్టివ్‌గా పనిచేయడం లేదని గౌరవనీయులు లక్ష్మణ్ గారు తెలియజేసిన విషయం వాస్తవమే. గతంలో ఉన్న సిబ్బందితోనే కొత్త పోలీసు స్టేషన్లని సర్దుబాటు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో పదివేల మంది పోలీసులను రిక్రూట్ చేసుకున్న విషయం తమరికి కూడా తెలిసిందే. వాళ్ల ట్రైనింగ్ పూర్తి చేసుకొని జాయిన్ కాబోతున్నారు, ఒక్కసారి వాళ్ల జాయిన్ అయితే సమస్య పరిష్కారం అవుతుంది. ఒకట్రెండు నెలలు వెయిట్ చేయాలి, దాంట్లో గొప్పలు చెప్పుకొనే అవసరం లేదు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మాదిరిగా బిసి సబ్‌ప్లాన్‌ని పకడ్బందిగా తెస్తారా అని గౌరవనీయులు లక్ష్మణ్ గారు డిమాండ్ చేసిన విధంగా ఖచ్చితంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో100 శాతం బిసి సబ్‌ప్లాన్‌ని తీసుకువస్తాము. ఈ సంవత్సరం బడ్జెట్ అయిపోయినందున మేము హెల్ప్ చేయలేము. మన రాష్ట్రమే వీకర్ సెక్షన్స్ రాష్ట్రం కావున ఈ విషయంలో ఎవరికి శషబిషలు, అపోహలు ఉండాల్సిన అవసరం లేదు. వచ్చే ఆర్థికసంవత్సరంలో ఖచ్చితంగా బిసి సబ్‌ప్లాన్‌ని తీసుకువస్తాము, చట్టాన్ని కూడా ఇదే శాసనసభలో పాస్ చేస్తామని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు తెలియజేసిన విధంగా మద్యం ఒక మహమ్మారి, దానిలో భాగంగానే మొదటి అడుగుగా గుడుంబా నిర్మూలనను చేపట్టాము. గతంలో గుడుంబా త్రాగి అనేకమంది చనిపోయేవారు, నేనే దానిని అనేకమార్లు రివ్యూ చేసి నిర్మూలన చర్యలు తీసుకున్నాను, ఆ సమస్య సమసిపోతోంది, మొత్తం మద్య నిషేధం అనేది గతంలో చూశాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా ప్రయోగాలు చేస్తే పాక్షికంగా విజయవంతం అయింది, పాక్షికంగా ఫెయిల్ అయింది, ప్రభుత్వాలు రివ్యూ చేసి మరల రివైజ్ చేయడం మొదలైనవి జరిగాయి. బీహార్‌లో సంపూర్ణ మద్య నిషేధం జరిగిన విషయంలో ఒడిదొడుకులు ఎదుర్కొనే అంశాన్ని ఆ రాష్ట్రముఖ్యమంత్రిగారి నితీష్ కుమర్ గారితో మాట్లాడుతున్నాను. మన రాష్ట్రానికి ఏడెనిమిది రాష్ట్రాల బార్డర్స్ ఉంటాయి, మనం నిషేధించినప్పటికీ ఆగిపోతుందా అంటే అది గందరగోళ పరిస్థితి ఉంటుంది. ఆ దిశగా ఏం చేయగల్గుతామనే విషయమై లక్ష్మణ్ గారు మనం మాట్లాడుదాము. definitely we will call for a meeting, ఏమి చేయగల్గుతాము, ప్రయత్నం చేయగల్గుతామా, అని ఆలోచన చేద్దామని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు తెలియజేసిన, సింగరేణి డిస్మిస్డ్ కార్మికుల విషయంలో ఇప్పటికే ఒక స్టెప్ తీసుకొని వారిని ఉద్యోగాల్లో పెట్టిచ్చాము, ఇంకా ఏమైనా మిగిలిపోయాయేమో నాకు తెలియదు, ఒకవేళ మిగిలి పోతే తప్పకుండా మీ సూచన తీసుకొని వంద శాతం వారికి న్యాయం చేస్తాము. కాంట్రాక్టు ఎంప్లాయిస్ సింగరేణిలో ఉన్నారని కిషన్‌రెడ్డి గారు కూడా అన్నారు. నాకు తెలిసి సింగరేణి సంస్థ డైరక్టుగా ఎంగేజ్ చేసిన కార్మికులు లేరు, ఒకవేళ ఉంటే వారిని తప్పకుండా రెగ్యులరైజ్ చేద్దాము, ఆ విషయంలో మాకు సానుభూతి ఉంది. గతంలో సింగరేణిలో పని చేసే కాంట్రాక్టర్లు చాలా మంది గుంటూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించినవాళ్లు ఉండే వారు. టిప్పర్, డంపర్ డ్రైవర్లను కూడా నెల్లూరు ఆ ప్రాంతాల నుంచి తెచ్చేవాళ్లు, ఈపనులు కూడా మాకు ఇవ్వరా అని ఉద్యమ సమయంలో నేనే మాట్లాడాను. అందువల్ల కాంట్రాక్టర్ల దగ్గర ఉన్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయము, మన పిల్లలకు పని రావాలి. సింగరేణి సంస్థ దగ్గర కాంట్రాక్టు కార్మికులు ఉన్నట్లైతే వంద శాతం వారిని రెగ్యులరైజ్ చేస్తాము.

మన రాష్ట్రంలో ప్రతి విషయం గురించి కోర్టులకి వెళ్లడం జరుగుతోంది, ఈ విషయం మంచిదే, That will stand for legal scrutiny, that will stand for long, its overcoming a problem, వారసత్వ ఉద్యోగాల విషయం కోర్టులో ఉంది, అది సబ్‌జుడీస్ మ్యాటర్ we cannot discuss. మేము ఇనీషియేట్ చేసినందున వారికి ఏవిధంగా లాభం చేకూరుతుందనే విషయాన్ని కోర్టుకి కూడా వివరించే ప్రయత్నం చేస్తున్నామని లక్ష్మణ్‌గారికి తెలియజేస్తున్నాను. వారసత్వ ఉద్యోగాల విషయమై కోర్టులో కేసు వేసిన వ్యక్తి సుప్రీమ్ కోర్టు గతంలో ఇచ్చిన జడ్జిమెంట్‌ని ఉటంకిస్తున్నారు. అది డిఫరెంట్ ఇష్యూ, సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ డిఫరెంట్. వీరు దిన దినగండం నూరేళ్ల ఆయుశ్శు అనే విధంగా వీళ్లు బ్రతుకుతున్నారు. గని దగ్గర సమ్మక్క-సారక్క, పోచమ్మ దేవతను పెట్టుకొని గనిలోకి పోయే సందర్భంలో మంచిగా ఉండాలని, బయటకు వచ్చిన తరువాత మంచిగా వచ్చామని మొక్కుతారు, దినదినగండం లాగా బ్రతుకుతారు. వీళ్ల సర్వీసు అయిపోయేనాటికి వీళ్ల మోకాళ్ల చిప్పలు అరిగిపోయి దేనికి పనికి రాకుండా పోతారు. ప్రత్యేకమైనా మానవీయ కోణంలో వారికి సహాయం జరగాలని కోరుకున్నాము, ఈ విషయాలన్నింటిని న్యాయస్థానానికి చెప్పమని అడ్వకేట్ జనరల్‌గా చెప్పాము, విశ్వ ప్రయత్నం చేసి వారికి లాభం జరిగే ప్రయత్నం చేద్దాము.

سے روکا جا سکتا ہے۔ Electronic cigarette میں ایک solution ڈالا جا رہا ہے۔ اس میں ڈرگس ملا کر کئی اسکولس کے پاس تقسیم کیا جا رہا ہے۔ یہ بہت ہی سنگین اور serious معاملہ ہے۔ میں اس پر توجہ چاہوں گا۔ اور آخر میں کہوں گا کہ اسلامک سنٹر کے لئے جو زمین دی گئی تھی، سی ایم صاحب نے جو allocate کیا تھا، جب وقف بورڈ والے اس زمین کو حاصل کرنے گئے تو متعلقہ پولیس نے وقف بورڈ اور محکمہ اقلیتی بہبود کو boundary wall اٹھانے سے روک دیا ہے۔ تو میں حکومت سے کہنا چاہوں گا کہ آپ اس میں مداخلت کریں اور آپ کی جو نیک نامی اور مسلمانوں کو ترقی دینے کے لئے جو نیک نیتی ہے اس میں بعض فرقہ پرست لوگ جو رکاوٹ بن رہے ہیں، ان کو روکا جائے۔ میں نے یہ چار مسائل جو اٹھائے ہیں، امید کرتا ہوں کہ سی ایم صاحب اس پر جواب دیں گے صاحب۔

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اسلامک سنٹر کے بارے میں آپ جو کہہ رہے تھے کہ وہاں کسی نے دیوار بنانے کے لئے روکا ہے اس میں، میں خود توجہ دوں گا اور ڈی جی پی، سی ایم صاحب کو میں personally دیکھنے کے لئے کہوں گا۔ وہ مسئلہ حل ہو جائے گا۔ جہاں تک میں سمجھتا ہوں، اس میں کوئی problem نہیں ہوگا۔ دوسری چیز آپ نے drugs کے بارے میں بات کی۔ یہ بہت اچھی بات ہے۔ ضرور اس پر غور کریں گے۔ اس چیز کے بارے میں سٹی پولیس کمشنر سے میری بات ہو چکی ہے۔ کچھ ملکوں کے لوگ یہاں مسلسل یہ کام کر رہے ہیں۔ ہم لوگ ان پر نظر رکھے ہوئے ہیں۔ اس میں کچھ international مسئلہ بھی ہو سکتا ہے۔ اس لئے تھوڑے نازک تھوڑے پیچیدہ پن سے اس کام کو نمٹایا جا سکتا ہے۔ اس میں آگے بڑھیں گے ان شاء اللہ۔ اس میں سختی سے کام لے کر میں آپ کو بتاتا ہوں۔ دوسری چیز، موسی ندی اور Charminar Pedestrianization Project کے بارے میں آپ کہہ رہے تھے۔ یہ ہماری بہت ہی شاندار تاریخی عمارت ہے اور حیدرآباد کا symbol ہے۔ ہم لوگ بھی بہت فخر سے کہتے ہیں۔ ملک و بیرون ملک کے لوگ جب بھی ہمارے پاس آتے ہیں تو ان کو mementoes بھی بنا کر دیتے ہیں، چار مینار ہی ہم پیش کرتے ہیں، mementoes کی شکل میں دیتے ہیں۔ آپ نے جس پراجیکٹ کے بارے میں کہا ہے، 100% اس پر توجہ دیں گے۔ Musi River front کے ساتھ ساتھ اس کو بھی ملا کر کام کرنے کے لئے ضرور کوشش کریں گے۔

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! میں سب سے پہلے تو سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے پوری تفصیلات کے ساتھ جواب دیا اور ہم نے جو مسائل اٹھائے تھے، اس پر بھی جواب ملا، لیکن بعض مسائل جو چھوٹ گئے تھے، میں اس پر سی ایم صاحب سے clarification چاہوں گا۔ سب سے پہلے تو میں پھر سے شکریہ ادا کروں گا کہ چار سو برس کے بعد مکہ مسجد کی عمارت کا کچھ کام ہو رہا ہے، کیونکہ وہ بہت مخدوش ہو چکی تھی اور پانی ٹپک رہا تھا۔ اور ریاستی حکومت محکمہ آثار قدیمہ کے ذریعہ مکہ مسجد کا پورا کام کروا رہی ہے جو 18 مہینے تک چلے گا۔ شائد اس پر 10-12 کروڑ روپے خرچ ہوں گے۔ اس کے لئے میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ مجلس نے مطالبہ کیا تھا کہ مکہ مسجد کو داغ دوزی کر کے جہاں پر پانی ٹپک رہا تھا، مرمت کی جائے۔ اور اس کے ساتھ میں اس بات کا بھی خیر مقدم کرتا ہوں کہ موسی ندی کے beautification کے لئے تین سو کروڑ روپے سے زائد allocate کئے گئے ہیں۔ اس کے ساتھ ہی ساتھ میں سی ایم صاحب کی توجہ اس بات پر لانا چاہ رہا ہوں کہ موسی ندی کے اطراف میں عثمانیہ دواخانہ کی خوبصورت عمارت ہے، پھر State Central Library ہے، ہائی کورٹ ہے، سٹی کالج ہے، چومحلہ پیلس ہے، چار مینار ہے، چوک کا Clock Tower ہے، نظامیہ طبی دواخانہ ہے، اور چار مینار کو دیکھنے کے لئے ہفتے میں تقریباً 20-25 ہزار لوگ آتے ہیں۔ چومحلہ پیلس میں بھی 10-12 ہزار لوگ آتے ہیں۔ سال بھر میں تقریباً 90 لاکھ Tourists حیدرآباد کو آ رہے ہیں۔ تو میں سی ایم صاحب سے درخواست کروں گا کہ آپ اس کو ایک heritage یا tourism hub کی شکل میں ترقی دیں اور Charminar Pedestrianization Project کو مکمل کریں۔ یہ بہت ضروری ہے کیونکہ اگر ایک کروڑ tourists آتے ہیں اور ان میں سے ہر ایک اگر سو روپے بھی خرچ کرے گا تو آپ اندازہ لگایئے کہ ایک ہزار کروڑ کا ریونیو ہماری ریاست کو آئے گا۔ تو اس کو مسلسل neglect کیا گیا تھا۔ Charminar Pedestrianization Project جو برسوں سے چل رہا ہے لیکن مکمل نہیں ہوا، میں امید کرتا ہوں کہ سی ایم صاحب اس کو اپنی راست نگرانی میں لے کر کام کروائیں گے۔ اور قطب شاہی ٹومبس کو جو develop کیا جا رہا ہے، اس کے سامنے Defence کی زمین ہے۔ اگر وہ Defence کی زمین ریاستی حکومت acquire کرتی ہے اور اس کے بدلہ ان کو دوسری زمین دیتی ہے تو وہاں پر ایک parking lot بنایا جا سکتا ہے اور اچھا development ہو سکتا ہے۔ اور وہاں پر tram اور train لانے کی ہم حکومت سے درخواست کریں گے کہ چار مینار اور قطب شاہی ٹومبس کے پاس بھی گولکنڈہ فورٹ تک، تو اس سے ترقی ہوگی۔ اور دوسری بات میں یہ کہنا چاہوں گا کہ حیدرآباد میٹرو ریل کے لئے ہم بار بار کہتے رہے۔ آپ جو بھی راستہ سے میٹرو ریل لانا چاہتے ہیں، لایئے، پرانے شہر میں میٹرو ریل ضروری ہے، وہ جب آتا ہے آئے گی، لیکن اس سے پہلے میں آپ سے درخواست کروں گا اس بارے میں ایک میٹنگ لیں۔ اور تیسری بات میں سی ایم صاحب سے کہوں گا کہ ہمارے شہر میں نوجوان نسل کو تباہ کرنے کے لئے ڈرگس بہت زیادہ پھیلائے جا رہے ہیں۔ میں نے اس مسئلہ کو اٹھایا تھا کہ whitener دیا جا رہا ہے، ڈرگس دئے جا رہے ہیں، capsules دئے جا رہے ہیں، گانجہ دیا جا رہا ہے۔ جس طریقہ سے شراب کی دکانیں عبادت گاہوں اور اسکولس کے پاس نہیں آ سکتیں ہیں، آپ غور کریں اور اسکولس کے پاس جتنے بھی پان ڈبے ہیں، وہاں پر ڈرگس کو آپ بند کریں گے تو ہماری نوجوان نسل کو خراب ہونے

2.20 ప

**_MR. SPEAKER:_** The question is:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

**_MR. SPEAKER:_** I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

*SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE)***:** Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 be passed"

**_MR. SPEAKER:_** Motion moved. The question is:

"That the Telangana Appropriation (No.1) Bill, 2017 be passed"

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

**_MR. SPEAKER:_** The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

**_MR. SPEAKER:_** I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

*SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE)***:** Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 be passed"

**_MR. SPEAKER:_** Motion moved. The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2017 be passed"

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

## మొదటి శాసనసభ ఏడవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | |
|---|---|
| No. of days for which the Assembly sat | = 13days |
| No. of hours for which Assembly worked | = 72 Hrs. &33 Mts. |
| No. of Starred Questions answered orally | = 88 |
| No. of SNQs answered orally | = 3 |
| No. of answers to Un-starred Questions Included in the List and circulated to the Members (Printed List) | = 30 |
| No. of answers to Starred Questions Placed on the Table of the House on 25.03.2017 | = 43 |
| No. of answers to Un-starred questions Placed on the Table of the House on 25.03.2017 | = 3 |
| No. of answers to SNQs placed on the Table of the House on 25.03.2017 | = 1 |
| No. of Supplementaries answered | = 192 |
| No. of Speeches made by the Members | = 65 |
| No. of Statutory Resolutions adopted | = 1 |
| No. of Bills Introduced | = 5 |
| No. of Bills passed | = 5 |
| No. of Committee Reports presented | = 2 |

***PARTY POSITION IN THE ASSEMBLY AS ON 27.03.2017***

| | | |
|---|---|---|
| Telangana Rashtra Samithi | = | 82 |
| Indian National Congress | = | 19 |
| AIMIM | = | 07 |
| BJP | = | 05 |
| TDP | = | 03 |
| CPI | = | 01 |
| CPI (M) | = | 01 |
| Independent | = | 01 |
| Nominated | = | 01 |
| *Total* | = | *120* |

ఈరోజు ఏడవ సమావేశం చివరి ఘట్టానికి చేరుకుని, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన సభ ప్రజల ఆశలు, ఆశయాలను ప్రతిబింభిస్తుంది. ప్రభుత్వం ప్రజల సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుంది. బడ్జెట్ ద్వారా ఆ పథకాలు సమగ్ర నివేదికను శాఖల వారీగా కేటాయింపులతో శాసన సభ ముందు ఉంచడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ శాసన సభలో ఇప్పటి వరకూ నాలుగు బడ్జెట్‌లను ప్రవేశ పెట్టడం జరిగింది. ఇతర శాసన సభలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ అన్ని పద్దులనూ కూలంకషంగా చర్చించి ఆమోదించుకోవడం జరిగింది. ఆదే పరంపరం కొనసాగిస్తూ, ఈ ఏడవ సమావేశంలో 2017–18 సంవత్సర బడ్జెట్‌ను సంపూర్ణంగా చర్చించి ఆమోదించుకోవడం జరిగింది అని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వెనుకబడిన తరగతులకు పెద్ద పీట వేస్తూ, ఒక వినూత్నమైన బడ్జెట్‌ను ఆమోదించుకోవడం జరిగింది. చరిత్రాత్మకమైన ఎస్.సి., ఎస్.టి., స్పెషల్ డెవలెప్‌మెంట్ ఫండ్ బిల్ కూడా ఆమోదించుకోవడం జరిగింది. అన్ని ప్రాంతాల, అన్ని వర్గాల, అన్ని రంగాల అభివృద్ధి జరిగినప్పుడే తెలంగాణ సమగ్ర అభివృద్ధి జరుగుతుంది.

సభా నాయకులు శ్రీ కె.చంద్రశేఖర రావు గార్కి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె.జానా రెడ్డి గార్కి, మంత్రులకూ, ఫ్లోర్ లీడర్లకు మరియు సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీ అందరి సహాకారంతోనే ఇది సుసాధ్యమైంది. ఈ సహాకారాన్ని రానున్న రోజుల్లో కూడా కొనసాగించి ప్రజాస్వామ్య వ్యవస్థను తెలంగాణ శాసన సభకు తనదైన ప్రత్యేకతను సంతరించుకొనుటకు సహాకరిస్తారని ఆశిస్తూ, now with the consent of the House, the House is adjourned sine die.

(The House then adjourned at 02.27 PM sine die)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."